ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 94 పేజీలు: 10+4 వెల: 6.50



విదేశాల్లో నిర్మించే సినిమాలపై 100% సుంకం: ట్రంప్ 5

ఉత్తర తెలంగాణలో స్వల్ప భూకంపం 7


## భారత్‌కు రష్యా మద్దతు

### ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడిన పుతిన్



**మాస్కో, మే 5:** భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉభయ దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోడీ, పుతిన్ పునరుద్ఘాటించారు. ఈ నెల 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై రష్యా అధ్యక్షుడికి మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈయేడాది రెండు దేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది.పహల్గాంలోని బైసరన్ లోయలో గత నెల 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' బాధ్యత ప్రకటించుకుంది. దీని భారత్ >>2

## రేపు రాష్ట్రాల్లో 'మాక్ డ్రిల్స్'

### భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక ఆదేశాలు

### యుద్ధ సన్నద్ధతకు సంకేతాలు!



**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో మే 7న మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను కోరింది. ఈ డ్రిల్ సమయంలో తీసుకోవలసిన చర్యలలో వైమానిక దాడుల హెచ్చరిక సైరన్‌లను అమలు చేయడం, శత్రు దాడి జరిగినప్పుడు తమను తాము రక్షించుకోవడానికి పౌర రక్షణ అంశాలపై పౌరులకు శిక్షణ ఇవ్వడం వంటివి ఉన్నాయి. క్రాష్ బ్లాక్‌అవుట్ చర్యలు, కీలకమైన ప్లాంట్లు మరియు సంస్థాపనలను ముందస్తుగా మభ్యపెట్టడం మరియు తరలింపు ప్రణాళికలను నవీకరించడం మరియు వాటి రిహార్సల్ వంటి ఇతర చర్యలు ఉన్నాయి.ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు, ఎక్కువగా పర్యాటకులు మరణించడంతో, భారతదేశం ప్రతిఘటనల కోసం తన ఎంపికలను పరిశీలిస్తున్నందున, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి రక్షణ అధికారులతో సహా ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నారు.ఇందులోభాగంగా హోంశాఖ అన్ని రాష్ట్రాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఈనెల 7వ తేదీ ఈ డ్రిల్ నిర్వహించాలని సూచించింది. 1971 యుద్ధ సమయంలోనే ఇలాంటి మాక్‌డ్రిల్ నిర్వహించింది. వైమానిక దాడుల హెచ్చరిక సైరన్లు, పౌరులు, విద్యార్థులకు స్వీయరక్షణలో శిక్షణ ఇవ్వడం, క్రాష్ బ్లాక్‌ఔట్ కార్యాచరణ, యుద్ధ సన్నద్ధత చర్యల్లో ముందుగానే ఆప్రాంతాలనుంచి పౌరులను ఖాళీచేయించడం వంటి రిహార్సల్స్ నిర్వహించాలని సూచించింది. ఇప్పటికీ పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పుల విరమణను ఉల్లంఘించిందని, సరిహద్దుల్లోని భారత్ చెక్‌పోస్టులపై కాల్పులుజరుపుతున్నదని అధికారులు గుర్తించారు. >>2

రక్షణ శాఖ కార్యదర్శితో ప్రధాని మోడీ భేటీ 3

## ప్రధాన సమాచార కమిషనర్‌గా జి.చంద్రశేఖర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే5:** తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్.జి.చంద్రశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదంతో రాష్ట్ర సర్కార్ ఈ నియామక ఉత్తర్వులను జారీ చేసింది. సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి అడవులు, పర్యావరణ రంగంలో 34 ఏళ్ల అనుభవం ఉన్న అధికారి. ఆదిలాబాద్ జిల్లా బోరెగావ్ గ్రామానికి చెందిన ఆయన 1991లో ఐఎఫ్ఎస్ అధికారిగా ఎంపికయ్యారు. ఉస్మానియాలో బిఎస్సీ ఫారెస్ట్రీ డిగ్రీ, ఢిల్లీలోని జెఎన్‌యులో >>2

## 'మిస్ వరల్డ్'తో విశ్వఖ్యాతి

### పోటీలకు వచ్చేవారికి తెలంగాణ సంప్రదాయబద్ధంగా స్వాగతం

### 10న గచ్చిబౌలి స్టేడియంలో వేడుకలు ఆరంభం

### వర్షంతో ఇబ్బందిలేకుండా భారీ ఏర్పాట్లు

### కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షించిన సిఎం రేవంత్




మిస్‌వరల్డ్ పోటీల నిర్వహణపై హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే5:** మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటిలోటుపాట్లు లేకుండావారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు మూడు వేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులందరూ సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్‌వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, అదనపు డీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ >>2

## ఆర్‌ఆర్‌ఆర్ నార్త్‌ను ఆమోదించండి

### కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే5:** హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం సమావేశమయ్యారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై గడ్కరీతో చర్చించారు. ఇప్పటికే టెండర్లను ఆహ్వానించిన ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి వీలైనంత త్వరగా ఫైనాన్షియల్, కేబినెట్ ఆమోదం తెలుపాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని ఏకకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని సిఎం కోరారు. ఎన్‌హెచ్ 765లోని హైదరాబాద్ శ్రీశైలం సెక్షన్‌కు సంబంధించి మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయాలని సిఎం కోరారు. హైదరాబాద్–అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని సిఎం కోరారు. ఓఆర్ఆర్, >>2



## యజమానిని కరిచి చంపిన పెంపుడు కుక్క!

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మే 5, ప్రభాతవార్త:** వెంగళ్‌రావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ ప్రాంతంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో పవన్‌కుమార్(35) నివాసం ఉంటున్నాడు. పెంపుడుకుక్క (సైబేరియన్ హాస్కీ) కరిచివ్యక్తి మృతి చెందినట్లు ప్రచారం జరగడంతో చుట్టుపక్కల ప్రాంతాల వారు ఆ ఇంటికి పోటెత్తారు. ఆదివారం రాత్రి ఎంతకీ పవన్ కుమార్ ఫోన్ తీయకపోవడంతో అనుమానం వచ్చిన స్నేహితుడు ఇంటికి వచ్చి చూసే సరికి హాల్‌లో పవన్ డెడ్ బాడీ రక్తపు మడుగులో పడివుంది. పక్కనేఉన్న అతని పెంపుడుకుక్క >>2



సోమవారం హైదరాబాద్‌లో అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, పొన్నం, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు

## హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణ

### పదినెలల్లో ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 5 ప్రభాతవార్త:** హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిని విస్తరిస్తామని కేంద్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఆ హైవేను 4 లేన్లుగా మార్చుతామని అన్నారు. సోమవారం తెలంగాణలో పర్యటించిన గడ్కరీ సోమవారం సాయంత్రం రూ.331 కోట్లతో నిర్మించిన అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను జాతీకి అంకితం చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగలో పాల్గొని ప్రసంగించారు. వీటితో పాటు నగరంలోని రూ.331 కోట్లతో అంబర్‌పేట, రూ.173కోట్లతో బీహెచ్‌ఎల్ కూడలిలో నిర్మించిన ఫ్లైఓవర్‌లతో పాటు, రూ.301 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు వరసల రహదారి విస్తరణ, రూ.148కోట్లతో నాగ్‌పూర్–హైదరాబాద్ >>2

## రేపు ఆర్టీసీ సమ్మెకు సిద్ధం!

### హైదరాబాద్‌లో జెఎసి నిరసన ర్యాలీ

### చర్చలకు పిలవాలంటూ ఆగ్రహం

### కవాతు నిర్వహించిన కార్మికులు




హైదరాబాద్‌లో సోమవారం కవాతు నిర్వహిస్తున్న ఆర్టీసీ జెఏసి నాయకులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) సమ్మెకు సిద్ధమవుతోంది. ఈ నెల 7వ తేదీన తలపెట్టిన సమ్మెకు సన్నాహకంగా కార్మికులు సోమవారం భారీ కవాతు నిర్వహించారు. ఆర్టీసీ కళాభవన్ వద్ద ప్రారంభమైన ఈ కవాతు బస్ భవన్ వరకు కొనసాగింది. ఈ నిరసన ప్రదర్శనలో పెద్ద >>2

## సమరం ఎవరిపై?

### అది సరికాదు: సిఎం రేవంత్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ఆర్టీసి కార్మికుల సమ్మె నిర్ణయం, ఈ విషయంలో ఉద్యోగ సంఘాల నేతల సమర ప్రకటనపై సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగ సంఘాల సమరం ఎవరిపైన...? తెలంగాణ సమాజం పైనా... అని సిఎం ప్రశ్నించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో సోమవారం జరిగిన జీరియల్ పోలీసు హీరోస్ అవార్డుల ప్రధానోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని ఉద్యోగ సంఘాలు తమ డిమాండ్ల సాధనకు సర్కారుపై సమరం ప్రకటించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమరం తెలంగాణ ప్రజలపై ప్రకటిస్తున్నారా...? అని ఆయన ఉద్యోగ సంఘాల నేతలను సూటిగా ప్రశ్నించారు. గతంలో లేని విధంగా ఒకటవ >>2



## 5 రోజులు వానలు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే5:** తెలంగాణలో ఐదు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాబోయే మూడురోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు పడినట్లు సమాచారం. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు,జనగాం, సిద్దిపేట, భువనగిరి,రంగారెడ్డి,హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో గంటకు >>2

## అకాల వర్షాలతో అస్తవ్యస్తం

### పిడుగుపాటుకు ఒకరు మృతి

### స్తంభించిన రవాణా

### తడిసిన ధాన్యం, రాలిన బత్తాయి, మామిడి, నిమ్మ



**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అకాల వర్షాలు వదలిపెట్టడం లేదు. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురు గాలులతో అస్తవ్యస్థం అయ్యాయి. వర్షాల కారణంగా వివిధ పంటలు దెబ్బతిన్నాయి. రహదారులు, ధాన్యం కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో పిడుగు పాటుకు ఒక మహిళ మృతి చెందగా, మరో ఐదుగురు గాయాలబారిని పడ్డారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం రాత్రి, సోమవారం కురిసిన అకాలవర్షం అన్నదాతను నిండా ముంచింది. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం, ఆసిఫాబాద్, సిద్దిపేట్, కరీంనగర్, జగిత్యాల తదితర జిల్లాలో ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన వర్షానికి చేతికొచ్చిన పంట నేలవాలింది. నిమ్మ, బత్తాయి, మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి ఉంచిన ధాన్యం తడిసింది. కొన్నిచోట్ల తమ కండ్లముందే ధాన్యం కొట్టుకుపోయింది. ఈదులుగాలులకు ఇండ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి. సిద్దిపేట, రామాయంపేట మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి వర్షపు నీటిలో వడ్లు కొట్టుకుపోయాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంతోపాటు లింగంపేట, బీబీపేట్, తాడ్వాయి, గాంధారి, ధర్పల్లి, సిరికొండ భారీ వర్షం కురిసింది. తుజాల్‌పూర్, యాడారం, బీబీపేట, మాందాపూర్, జనగామ, భవానీపేట, ధర్పల్లి మండలంలో మామిడికాయలు నేలరాలాయి. జిల్లా >>2

## ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషు మీడియం!

### తెలంగాణ విద్యా కమిషన్ ఆకునూరి మురళి

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా మాధ్యమంగా ఇంగ్లీష్‌తోపాటు.. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను సమర్థవంతంగా అందించడంపై తెలంగాణ విద్యా కమిషన్ సోమవారం ఉన్నత స్థాయి సెమినార్‌ను నిర్వహించింది. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అధ్యక్షత వహించగా, కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు స్వాగతం పలుకుతూ బోధనా మాధ్యమంగా ఇంగ్లీష్ అనే అంశాన్ని విశాల దృక్పథంతో, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో స్పోకెన్ ఇంగ్లీష్ చొరవలు అనే అంశంపై ఏర్పాటు చేసిన వర్కింగ్ గ్రూప్‌లో డాక్టర్ విజయ్ కుమార్ తడకమల్ల (బిట్స్ పిలానీ, హైదరాబాద్), డాక్టర్ ఎ గిరిధర్ రావు(అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం, బెంగళూరు), డాక్టర్ సంతోష్ మహాపాత్ర(బిట్స్ >>2



సోమవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి గడ్కరీతో భేటీ అయిన సిఎం రేవంత్, మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల తదితరులు

## కరచి చంపిన పెంపుడు కుక్క!

>> నోటికి రక్తం ఉండటంతో కంగారు పడ్డ అతను మధురానగర్ పీఎస్‌లో తన స్నేహితుడు పవన్‌ని పెంపుడు కుక్క కరచి చంపిందని ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా హత్య చేసిన తర్వాత యజమానిని లేపే ప్రయత్నం చేసిందా లేక కుక్కే కరచి చంపిందా అని విషయంపై ఆరా తీస్తున్నారు. పోస్టుమార్టం పూర్తి అయితే గాని చెప్పలేమన్న పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను కూడా పరిశీలిస్తున్నారు.

## 5 రోజులు వానలు!

>> 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని, భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో పిడుగుల వాన కురిసే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట ఉరుములు, పిడుగులు, ఈదుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, గురు, శుక్రవారాల్లోనూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి తదితర జిల్లాల్లో వానలు కురుస్తాయని వివరించింది.

## అకాల వర్షాలతో అస్తవ్యస్తం

>> కేంద్రంతోపాటు లింగంపేట మండలం భవానీపేట కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. తాడ్వాయి మండలం కృష్ణాజీవాడిలో మక్కజొన్న కొట్టుకుపోయింది. మాందాపూర్‌లో విద్యుత్తు స్థంబాలు నేలకొరగడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. మెదక్ జిల్లాలో కల్లాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం చేసిన కష్టం ఒక్క వానతో నీటిపాలు అయ్యింది. సిద్దిపేట, రామాయంపేట మార్కెట్ యార్డుల్లో ధాన్యం వర్షం పాలైంది. వర్షం నీటిలో వడ్లు కొట్టుకుపోయాయి. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. సిద్దిపేట జిల్లాలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. చిన్నగుండవెల్లి ఎంఎన్ఆర్ పౌల్ట్రి రేకులు కొట్టుకుపోయాయి. చేగుంటలో ప్రధాన రహదారిపై చెట్టు కొమ్మ విరిగిపడింది. కొండపాక, కుకునూర్‌పల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. కొండపాక టోల్‌ప్లాజావద్ద పైకప్పు కూలడంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. చిన్నకోడూరు మండలం కిష్టాపూర్‌లో పిడుగు పడి చక్రాల బాలరాజ్ కు చెందిన 2 ఆవులు మృతి చెందాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం అర్ధరాత్రి, ఆదివారం ఉదయం కురిసిన వర్షం అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చింది. అశ్వాపురం, మధిర, దమ్మపేట మండలాల్లో నష్టం అధికంగా ఉన్నది. పలుగ్రామాల్లో రైతులు ఆరబోసుకున్న ధాన్యం తడిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లోని ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. అశ్వాపురం మార్కెట్‌యార్డులోని ధాన్యం డ్రైనేజీలో కొట్టుకుపోయింది. ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెంలో తల్లపురెడ్డి రాధమ్మ(58)పశువులను మేపేందుకు వెళ్లి పిడుగుపాటుకు గురై మృతిచెందింది. కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం తుజాల్‌పూర్‌లో పిడుగుపాటుకు ఐదుగురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన కలకుంట్ల రాజు, గోప వివేక్, గోప రంజిత్, గోప హేమలత, గోప కవిత కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కుప్పనూర్చేందుకు వెళ్లగా భారీ వర్షంతో అక్కడే ఉన్న చెట్టుకింద నిలబడగా ఈ ఘటన చోటుచేసుకున్నది. అసిఫాబాద్ జిల్లా లోని పలు మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. కౌటాల మండల కేంద్రంతోపాటు గుడ్ల బోరి, విజయనగరం, సైదాపూర్, మొగడ్ దగడ్ గ్రామాల్లో చెట్లు విరిగి కరెంటు స్థంభాలపై పడ్డాయి. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, సదాశివనగర్, మాచారెడ్డి, గాంధారి మండలాల్లో అకాల వర్షం కురిసింది. పాతరాజంపేట, టెకిర్యాల్, జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్, మాచారెడ్డి మండలం చుక్కాపూర్, సదాశివనగర్ మండలం పద్మాజివాడీల్లో వడగండ్ల వానతో రైతులు ఇబ్బందులు పడ్డారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయింది. తిమ్మాపూర్ మండలంలో పలు తోటల్లో మామిడి కాయలు నేలరాలాయి. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలకేంద్రంలోని చైతన్య నగర్లో ఇంటి ముందు నిలిపి ఉంచిన టాటా మ్యాజిక్, స్కూటీపై గాలివానకు పక్కనే ఉన్న 11 కేవీ కరెంట్ తీగలు తెగి పడగా, అవి కాలిపోయాయి. దీంతోపాటు ఆ పక్కనే ఆరబోసిన మక్కజొన్న కంకులు మూడు క్వింటాళ్ల మేర దగ్ధమయ్యాయి.

## ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషు మీడియం!

>> పిలానీ, హైదరాబాద్) ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. సెమినార్‌లో బోధనా విధానంపై కాకుండా, ఆంగ్లాన్ని మాతృ బాషను బోధనా మాధ్యమంగా ఎందుకు చేయాలనే అంశంపై దృష్టి సారించిందని ఆకునూరి మురళి స్పష్టం చేశారు. విద్యార్థుల ఆత్మ విశ్వాసము, ఉద్యోగ అవకాశాలు, అందుబాటులోకి ఉన్నత విద్య వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. గిరిజన వర్గాలతో కలిసి పనిచేస్తున్న సంతోష్ ఎశ్రాం మాట్లాడుతూ పిల్లలు తరచుగా ఆంగ్ల పాఠ్యపుస్తకాలతో ఎలా సమస్యలను ఎదుర్కొంటారో మాట్లాడారు. సందర్భోచిత, సంభాషణాత్మక ఆంగ్ల అభ్యాసాన్ని, సరళమైన, ఆటమార్గ బోధనా పద్ధతుల ద్వారా చెప్పాలన్నారు.

## సమాచార కమిషనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

>> పీజీ లైఫ్ సైన్సెస్,అమెరికాలో పబ్లిక్ పాలసీలో మేనేజ్‌మెంట్ పీజీ కోర్సు పూర్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పర్యావరణంపై పిహెచ్‌డి పూర్తి చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. అటవీ శాఖలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫారెస్ట్ శాఖ కార్పొరేషన్ వీసీ ఎండీగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన రిటైర్‌మెంట్‌కు ఇంకా రెండు నెలల సమయం ఉంది. అయితే రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా పదవీ రావడంతో ఆయన ఐఎఫ్ఎస్ బాధ్యతల నుంచి తప్పుకునేందుకు వాలంటరీ రిటైర్ కానున్నారు. మిగతా కమిషనర్లకు ప్రతిపాదిత పేర్లలో కొందరిపై ఫిర్యాదులు రావడంతో వారిపై ప్రభుత్వం నుంచి వివరాలు వచ్చాకే గవర్నర్ స్పష్టత ఇవ్వనున్నట్లు సమాచారం.

## భారత్‌కు రష్యా మద్దతు

>> ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డి విరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతా మండలిలో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోడీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమైన నేరానికి ఎలాంటి సమర్ధన లేదని పేర్కొన్నారు.

## రేపు రాష్ట్రాల్లో 'మాక్ డ్రిల్స్'

>> అయితే అందుకు ధీటుగా భారత బలగాలు కూడా స్పందించినట్లు తేలింది. గడచిన 11 రోజులుగా ఇలా కాల్పులకు తెగబడుతోంది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ ప్రాంతంలో రాత్రివేళల్లో పూర్తిగా లైట్లను కూడా ఆర్పివేసారు. పంజాబ్ రాష్ట్ర విద్యుత్‌కార్పొరేషన్‌కు విన్యాసాల సమయాల్లో కరెంట్ కట్‌చేయాలని లేఖలురాసారు. ప్రధానిమోడీ ఇప్పటికే త్రివిధ దళాధిపతులతోసమావేశంనిర్వహించారు. హోం, రక్షణశాఖ మంత్రులతో భేటీ అయ్యారు. ఎన్ఎస్ఎ అజితధోవాల్‌తో కూడా చర్చలు జరిపారు. తాజాగా రక్షణశాఖ కార్యదర్శి రాజేష్‌కుమార్‌సింగ్‌తోకూడా సమావేశం కావడం యుద్ధ సన్నద్ధతను సూచిస్తోంది. 1960లో జరిగిన సింధుజలాల ఒప్పందం ను తాత్కాలికంగా రద్దుచేసి జలాలను నిలిపివేసిన భారత్ 1965, 1971 యుద్ధసమయాల్లోను, 1999 కార్గిల్ వివాదంలోకూడా జలాలను నిలిపివేయలేదు. ఈసారి కఠిన కార్యాచరణ అమలుచేస్తోంది. 2003లో జరిగిన సిమ్లా ఒప్పందాన్ని కూడా పాకిస్థాన్ ఉల్లంఘిస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంగించింది. వాస్తవాధీన రేఖవెంబడి ఇరుదేశాలు కూడా కాల్పుల విరమణ పాటించాలని నాటి ఒప్పందంలో సారాంశం.

## వారం - వర్జ్యం

తేది : 06-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
నవమి ఉ.8.40
మఖ మ.3.55
వర్జ్యం రా.12.43-రా.2.29
దు.ఉ.8.15-9.06, 2) ఉ.11.36-మ.12.27
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం** : ఉద్యోగాలలో కొత్త బాధ్యతలు పెరిగినాయి. సమర్ధవంతంగా నిర్వ హిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**వృషభం** : గృహనిర్మాణ ఆలోచనలు నిలకడగా ఉండవు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:**వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**సింహం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య** : సంతానం విద్యావకాశాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**తుల** :వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో పురోభివృద్ధి సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** కుటుంబంలో కొన్ని చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనసౌఖ్యం.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. ఉద్యోగాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. అప్పుల సలహాలు స్వీకరిస్తారు. ధన, వస్తు లాభాలు.

**మీనం** : స్థిరాస్తి అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగాలలో గందరగోళం తొలుగుతుంది. వ్యాపారాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణ

>> సెక్షన్‌లో ఐదు అండర్‌పాస్ నిర్మాణం, రూ.36s ోట్లతో హైదరాబాద్-వరంగల్ సెక్షన్‌లో అండర్‌పాస్ నిర్మాణాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ముఖ్యఅతిథిగా హాజరై జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం కోసం పెండింగ్లో ఉన్న భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనులు సరిగా జరగడం లేదన్నారు. అందుకే పనులు వేగంగా చేసేలా కొత్త కాంట్రాక్టర్ను మార్చామని, పది నెలల్లో ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి చేస్తామని చెప్పారు. హైదరాబాద్లో ఐటీతోపాటు ఫార్మా రంగం కూడా పెద్దదే. దేశంలోని ఎన్నోనగరాలనుంచి హైదరాబాద్‌కు వస్తుంటారని, అన్ని ప్రధాన నగరాలను హైదరాబాద్‌కు కనెక్ట్ చేసేలా జాతీయ రహదారులు అభివృద్ధి చేశామన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలో మేమంతా కట్టుబడి ఉన్నాం. ఇండోర్ హైదరాబాద్ కారిడార్ తెలంగాణ పనులు పూర్తి చేశామనని, మహారాష్ట్రలో కూడా పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కారిడార్ పూర్తయితే 20 గంటల ప్రయాణం 10 గంటల్లోనే చేయొచ్చునని, . హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, హైదరాబాద్ -విజయవాడ 4 లైన్ల రోడ్డును 6 లైన్లుగా మారుస్తామన్నారు. తెలంగాణలో హైవేలను వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. సర్వీసు రోడ్లు, ఫుట్ పాత్రలు కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదిన్నర సంవత్సరాల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం రూ.1.25లక్షలకోట్లతో జాతీయ రహదారులను అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. దాదాపు రోడ్ల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. రోడ్లను అభివృద్ధి చేసుకోవడం వల్ల "జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయని, రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 7 టెక్స్టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కిందన్నారు. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ జాతీయ రహదారులు, ఫ్లైఓవర్లు నరేంద్రమోదీ నాయకత్వంలో జాతీయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. రోడ్లు ఉంటే అన్నవర్గాలకు లాభం జరుగుతుందన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అంబర్‌పేట ఫ్లైఓర్‌ల నిర్మాణం వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ నిర్మాణం వల్ల నష్టపోయిన వారికి మార్కెట్ రేట్ ప్రకారం నెల రోజుల్లోనే వారికి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణాలో మరింత మేర జాతీయరహదారులను అభివృద్ధి చేసేందుకు బాజపా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను రూ.145 కోట్లతో, నాలుగు వరుసల్లో సుమారు 1.5 కి.మీ మేర నిర్మించగా, చందానగర్ నుంచి బీహెచ్ఎల్ మీదుగా రామచంద్రాపురం వరకు రూ.176 కోట్లతో 1.6కి. మీమేర బీహెచ్ఎల్ వంతెనను నిర్మించడం జరిగిందన్నారు.

**రాష్ట్ర మంత్రులు ఆ ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి చేయాలి**

నితిన్ గడ్కరీ కృషి వల్ల ఏ గ్రామానికి వెళ్లినా జాతీయ రహదారులు కనిపిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పలితంగా రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయ న్నారు. "అమెరికాను తలదన్నేలా భారత్లో జాతీయ రహదారులు ఉన్నాయి. నితిన్ గడ్కరీ దగ్గరకు ఏ పార్టీ ఎంపీ వెళ్లి అడిగినా కాదనకుండా ఇస్తారు. ఆయన్ను ఫ్లై ఓవర్ల మంత్రి అని కూడా పిలుస్తుంటారు. అంబర్పేట ఫ్లైఓవర్ ప్రారంబించుకున్నప్పటికీ సర్వీస్ రోడ్డు అసంపూర్తిగానే ఉంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో సర్వీస్ రోడ్డు పూర్తి కాలేదు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆయా ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి చేయాలి" అని అన్నారు.

**అన్నిపార్టీల ఆమోదంపొందిన రోడ్డు రవాణా శాఖ: ఈటెల**

పార్లమెంటులో అన్ని పార్టీల ఆమోదం పొందిన ఏకైక మంత్రిత్వ శాఖ రోడ్డు రవాణా శాఖనే మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. "నో" అనే పదం ఆయన నోట నుంచీ వినలేదు - ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వెంటనే స్పందించే శైలి.నేను పార్లమెంట్‌కు వెళ్లాక నితిన్ గడ్కరీ గారితో పరిచయం అనేది తక్కువైనా, వారి స్పందన మాత్రం అద్భుతం.ఒక సందర్భంలో, వరంగల్ హైవేపై చిన్నారులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేయగానే, ఐదు ఫ్లైఓవర్లు - జోడిమెట్ల, ఎన్టీపీసీ, ఘట్ కేసర్, మైసమ్మ టెంపుల్, అంకుశాపూర్ ప్రాంతాలకు - ఒకేసారి మంజూరు చేసిన దయార్థహృదయుడు. బాలానగర్ నుంచి గండిమైసమ్మ వరకు ఉన్న ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఇంకొక ఎక్స్‌ప్రెస్ వే మంజూరుకు విజ్ఞప్తి చేస్తున్నాను. జీడిమెట్ల, సనత్ నగర్ వంటి పరిశ్రమలతో నిండిన ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది.అలాగే, ఉప్పల్ కారిడార్‌ను, కొంపల్లి కారిడార్‌ను వేగంగా పూర్తి చేసి ప్రజల కోసం మీ చేతుల మీదుగా ప్రారంభించాలని కోరుతున్నాను.ఇక శామీర్ పేట నుంచి కరీంనగర్ రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించాలని అనేక ప్రజల విజ్ఞప్తులు వచ్చాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో దీన్ని కూడా త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నాము.వేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులతో తెలంగాణ అభివృద్ధికి కృషిచేస్తున్న నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్, నిజామాబాద్ లోకసభ సభ్యుడు ధర్మపురి అరవింద్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎం.అనీల్‌కుమార్ యాదవ్, ఇబ్రహీంపట్నం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీగణేష్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్.ప్రభాకర్, ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, డాక్టర్ గౌతమ్‌రావు, జి.భరత్‌గౌడ్, ఎ.వినయకుమార్, ఆర్అండ్ బి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సర్వీసురోడ్డును ప్రారంభించండి-ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

కాగా అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం ఉన్న సర్వీస్ రోడ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతోని మాట్లాడి సమస్యను పరిష్కరించేలాగా చేపడతామని హామీ ఇచ్చారు. కాగా అంబర్‌పేట పైవంతెన ప్రారంభోత్సవ సమయంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్, భాజపా శ్రేణుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. భాజపా నాయకులు మోదీ.. మోదీ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పోటీగా నినాదాలు అందుకున్నారు. గడ్కరీ కాన్వాయ్ను కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ఆందోళనకు దిగిన కాంగ్రెస్ నేతలను పోలీసులు చెదరగొట్టారు.

## ఆర్టీసీ సమ్మెకు సిద్ధం!

>> సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఛైర్మన్ వెంకన్న ఈ సందర్భంగా తెలిపారు. సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రాకపోవడంతో అనివార్యంగా సమ్మె నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని ఆయన అన్నారు. సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ యాజమాన్యం ఇప్పటివరకు చర్చలకు ఆహ్వానించలేదని, అందుకే సమ్మె సన్నద్ధతలో భాగంగా ఈ కవాతు నిర్వహిస్తున్నామని వివరించారు. కవాతు నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కవాతు సాగిన మార్గంలోనూ, తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసులు కూడా ఇచ్చామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న, కోఛైర్మన్ కె.హనుమంతు ముదిరాజ్, వైస్ ఛైర్మన్ ఎం థామస్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఆర్టీసిలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క సమస్య పరిష్కరించకపోగా, ఉన్న సమస్యలకు పెంచి ఆర్టీసి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. 2018,2023 సాధారణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, వేతన సవరణలు చేస్తామని, యూనియన్లను పునరుద్ధరిస్తామని, ఆర్టీసిని అన్నివిధాల అభివృద్ది చేస్తామని, కొత్త బస్సులు కొంటామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని, కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 18 నెలలు దాటుతున్నా ఏఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. తాము కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వల ప్రతి ఆర్టీసి ఉద్యోగి రేవంత్‌రెడ్డి సిఎం కావటానికి కావటానికి మా వంతు కృషి చేశామన్నారు. ప్రస్తుతం సంస్థలో యూనియన్లు లేకపోవడంతో ఎంటీడబ్ల్యు యాక్ట్ అమలు చేయకుండా రోజూరు 16 గంటల వరకు చట్ట వ్యతిరేకంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, 2021 మరియు 2025 వేతన సవరణలు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన పనిభారాలను తగ్గించి అన్ని విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని, బ్రెడ్ విన్నర్ స్కీమ్ లో ఉద్యోగం పొందిన వారికి 3 సంవత్సరాల కాంట్రాక్ పీరియడ్‌ను తీసివేసి రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలన్నారు. రిక్రూట్మెంట్ లేకపోవడంతో, రావలసిన సమయానికి ప్రమోషన్లు రావడం లేదని, దీనితో కొంతమంది రిటైర్ అయ్యేవరకు కూడా అదే పోస్టులో కొనసాగుతున్నారని, దీనిని ప్రభుత్వం గమనించాలన్నారు. గ్యారేజీలో మెకానిక్ లకు అసిస్టెంట్లను ఇచ్చి పనిభారాలు తగ్గించాలని కోరారు. మే 7వ తేదీన జరగబోయే సమ్మెలో అన్ని యూనియన్లు, అందులో ఉన్న కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు, సూపర్ వైజర్లు, మహిళా సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది, అద్దె బస్సుల డ్రైవర్లు ఎవరి గురించి భయపడకుండా సమ్మెలో పాల్గొనాలని, తాము అండగా ఉంటామని, ధైర్యంగా ముందుకు వెళ్ళాలని కోరారు. ముఖ్యమంత్రి, రవాణా శాఖామంత్రి భేషజాలకు పోకుండా, మా కష్టాన్ని గుర్తించి సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వంలో విలీనం చేస్తే ఆర్టీసి ఉన్నన్ని రోజులు ప్రభుత్వపెద్దల పేర్లు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఆర్టీసీ కార్మికుల కవాతు దృష్ట్యా బస్ భవన్ వద్ద పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎండి. మోలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి. యాదగిరి , జెఎసి నాయకులు ఎస్. బాబు, డి.వి.కె. రావు, ఎం. వెంకటి గౌడ్, కమలాకర్ గౌడ్, యాదయ్య గౌడ్, ఎండి. అహ్మద్ అలీ, వి. బాబు, కె.ఎస్.పాల్, పి.అప్పారావు, పలు డిపోల నుండి అనేకమంది నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ నార్త్‌ను ఆమోదించండి

>> ఆర్ఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల అభివృద్ధి ఆవశ్యకతను కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. హైదరాబాద్ -డిండి- మన్ననూర్, హైదరాబాద్-మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే, ఓఆర్ఆర్ నుంచి మన్నెగూడ వరకు రేడియల్ రోడ్ అభివృద్ధి పనులకు సంబంధించి వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి సిఎం విన్నవించారు. సీఎంతోపాటు గడ్కరీతో భేటీలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, సలహాదారులు హర్కర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మిస్‌వరల్డ్ పోటీలకోసం సోమవారం హైదరాబాద్ విచ్చేసిన వారికి సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

# 'మిస్ వరల్డ్'తో విశ్వఖ్యాతి

>> వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు తెలంగాణ తల్లి, సెక్రటేరియట్‌తో పాటు రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో, అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.

# సమరం ఎవరిపై?

>> తేదీనే జీతాలు ఇస్తున్నామని, గత పాలకులు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 8500 కోట్ల రూపాయల బకాయిలు పెట్టారని, వీటిని దశల వారిగా చెల్లిస్తు న్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగ సంఘాల నాయకులు ఇప్పుడు చేయాల్సింది సమరం కాదని, సంయమనంతో, సమయస్పూర్తితో వ్యవహరించాలని ఆయన కోరారు. కొందరు నాయకులు రాజకీయ పార్టీల నాయకుల మాయలో పడి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, ఇది సరైంది కాదని సిఎం తెలిపారు. రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి నేడు హాయిగా ఫాం హౌస్‌లో పడుకున్నాడని రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవ్యంగా లేదని, నన్ను కోసినా సరే వచ్చే ఆదాయానికి మించి ఏమీ చేయలేనని సిఎం స్పష్టం చేశారు. రాష్ట్రం గతంలోనే పరిధికి మించి అప్పులు చేసిందని, గతంలో 11 శాతం వడ్డీకి అప్పు లు చేయడంతో ఇప్పుడు అప్పులు కూడా పుట్టే పరిస్థితి లేదని సిఎం తెలిపారు. స్వీయ నియంత్రణే దీనికి పరిష్కారమని ఆయన అన్నారు. తెలంగాణను మళ్లీ కోతుల గుంపుకు అప్పగించాలని అనుకుంటున్నారా...? అని సిఎం ఉద్యోగ సంఘాల నాయకులను ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కొన్ని దుష్టశక్తులు చేస్తున్న ప్రయత్నాలలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారవద్దని సిఎం కోరారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే వున్న వ్యవస్థలు కుప్పకూలే ప్రమా దం వుందని, అందరు కలిసి వచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు సహకరించాలని ఉద్యోగ సంఘాల నాయకులను సిఎం కోరారు. ఉద్యోగ సంఘా లు బాధ్యత మరిచి ఆందోళనలు చేస్తే సమాజం సహించదని ఆయన హితవు పలికారు. ఉద్యోగ సంఘాల నాయకులు ఏదైనా సమస్యలు వుంటే చర్చించేందుకు తాము సిద్దంగా వున్నామని సిఎం తెలిపారు. ప్రజల బాగోగులకు ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వంతో చేతులు కలపాలని ఆయన కోరారు.

**తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్‌మాడల్...శాంతి భద్రతల నిర్వహణలో పోలీసుల పనితీరు భేష్**

తెలంగాణ రాష్ట్రం అన్ని అంశాలలో దేశానికే రోల్ మాడల్‌గా వుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో విదేశీ కంపెనీలు వేల కోట్ల రూపాయల పెట్టుబడులను పెడుతున్నాయని, దీనివల్ల ఎంతో మంది యువతకు ఉపాధి లభిస్తుందని సిఎం తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు దేశంలోనే నంబర్ వన్‌గా వుందని, దేశ సరిహద్దుల్లో సైనికులు పనిచేస్తున్నట్లుగా రాష్ట్రంలో శాంతిని పరిరక్షించేందుకు పోలీసులు ఎనలేని కృషి చేస్తున్నా రని ఆయన కొనియాడారు. విధి నిర్వహణలో విశేష కృషి చేసిన పోలీసులకు ఈ సందర్బంగా అవార్డులను ప్రధానం చేశారు. పోలీసుల వృత్తి కత్తిమీద సాములా వుంటుందని, విధి నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పనిచేసి నపుడే ప్రజల నుంచి గౌరవం పొందే వీలుంటుందని తెలిపారు. విధి నిర్వహణలో అనేక మంది పోలీసులు అమరులవతున్నారని, వీరిని సర్కారు ఆదుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు సర్కారు కట్టుబడి వుందని, ఇందుకోసం ఏర్పాటు చేసిన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నా బ్) అద్భుతంగా పనిచేస్తుందని ఆయన కొనియాడారు. సైబర్ నేరాలను మరింత పటిష్టంగా నిరోధించాలని, ఈ విషయంలో అందుబాటులో వున్న అధునాతన పద్దతులను వాడాలని, టెక్నాలజిని అందిపుచ్చుకోవాలని పోలీసులను సిఎం కోరారు. సైబర్ నేరాల వల్ల ని త్యం ఎంతో మంది మోసపోతున్నారని, ఇది బా ధాకరమని ఆయన తెలిపారు. నేరం జరిగిన తరువాత స్పందించడం కాదు... నేరం జరిగే వీల్లేకుండా చూడడం ఉత్తమమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, డిజిపి జితేందర్, సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు జీ తెలుగు విభాగం డైరక్టర్ ఉమేష్ షరాఫ్ తది తరులు పాల్గొన్నారు.

# జస్టిస్ వర్మ నోట్లకట్టల కేసులో సుప్రీంకు నివేదిక ఇచ్చిన కమిటీ!



**న్యూఢిల్లీ, మే 5:** జస్టిస్ యశ్వంత్‌వర్మ ఇంట్లో నోట్లకట్టలు లభించిన వైనంపై సుప్రీంకోర్టు నియమించిన ముగ్గురు న్యాయమూర్తుల విచారణ కమిటీ 40 రోజుల తర్వాత తన నివేదికను చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నాకు అందచేసింది. ఇక నగదు రికవరీ అంశానికి సంబంధించి కూడా కమిటీ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచిందని సమాచారం. గడచిన మార్చి 25వ తేదీ సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించింది. జస్టిస్ షీల్‌నాగు, జస్టిస్ జీఎస్ సంధావాలియా, జస్టిస్ అనుశివరామన్ అను విభిన్న రాష్ట్రాలకు చెందిన న్యాయమూర్తులను ఈ కమిటీలో నియమించింది. జస్టిస్ వర్మకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలన్నింటిపైనా విచారణ చేయాలని ఆదేశించిన సుప్రీంకోర్టు ప్రస్తుతం వర్మను అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ జడ్జిగా నియమించింది. జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో కూడా ఈ కమిటీ సోదాలు చేసింది. కమిటీ ముందు జస్టిస్ వర్మ తనపై ఉన్న ఆరోపణలన్నీ అవాస్తవాలని పేర్కొన్నారు. తన ఇంట్లో లభించినట్లు చెపుతున్న నగదు తన ఇంటి ఔట్‌హౌస్‌లో లభించిందని, ప్రధాన నివాసంలో కాదని తన కుటుంబం నివసిస్తున్న భవనంలో కానేకాదని వాదించారు. స్టోర్ రూమ్‌లో ఎప్పుడూ కూడా తాను నగదును దాచిపెట్టడం అనేది తన జీవితంలోనే లేదని అన్నారు. ఇదొక కుట్ర పూరితంగా మాత్రమే జరిగినట్లు భావిస్తున్నానని, ముందస్తు వ్యూహంతోనే తనపై కొందరు కుట్రలు చేసినట్లు తెలుస్తోందని చెప్పారు. ఎవరైనా అందరూ తిరుగాడే స్టోర్‌రూమ్‌లో బహిరంగంగా నగదును భద్రపరుచుకుంటారా అని ప్రశ్నించారు. తన లివింగ్ రూమ్‌కు పూర్తిగా దూరంగా ఉన్న ప్రాంతంలో జరిగిందని, మధ్యలో అడ్డుగోడ కూడా ఉందని, ఈలోపు మీడియా కూడా సొంత విచారణ జరిపి తనను అప్రతిష్టపాలు చేసిందని ఆరోపించారు.

# శ్రవణ్‌రావు మధ్యంతర బెయిల్ రద్దుకు పిటిషన్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సుప్రీంకోర్టు నుంచి అరెస్టు కాకుండా మధ్యంతర బెయిల్ పొందిన మీడియా అధినేత శ్రవణ్‌రావు విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులు నిర్ణయించారు. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల ప్రకారం పోలీసుల విచారణకు సహకరించాల్సిన శ్రవణ్‌రావు దానికి భిన్నంగా వ్యవహరిస్తుండడంతో ఆయనకున్న బెయిల్‌ను రద్దు చేయించేందుకు సిట్ పోలీసులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగు చూడకముందు అమెరికాకు వెళ్లిపోయిన శ్రవణ్‌రావు సుప్రీంకోర్టులో పోలీసుల అరెస్టు నుంచి లభించిన మధ్యంతర బెయిల్ తరువాతే భారత్‌కు రావడం తెలిసిందే. దీని తరువాత ఆయనను పోలీసులు మూడుసార్లు విచారించడం తెలిసిందే. అయితే పోలీసుల విచారణలో ఆయన పెద్దగా సహకరించలేదని తెలిసింది.

ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వాడిన ఫోన్లను అప్పగించాలని కోరినా శ్రవణ్‌రావు పట్టించుకోలేదని తెలి సింది. పోలీసులు కోరిన ఫోన్లకు బదులు వేరే ఫోన్లను ఆయన ఇవ్వడంతో సిట్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా శ్రవణ్‌రావు వైఖరి, ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఆయనకున్న మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయించాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, శ్రవణ్‌రావు మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయించి, ఆ తరువాత అరెస్టు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# తాగునీటి కోసం 10 టిఎంసిలు ఇవ్వండి

## కెఆర్ఎంబి భేటీలో తెలంగాణ విజ్ఞప్తి

### జలసౌధలో త్రిసభ్య కమిటీ సమావేశం

### రెండు రాష్ట్రాలకు తాగునీటి అవసరాలు, నీటి విడుదలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** జూలై నెలాఖరు వరకు తమకు తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి 10.26 టీఎంసీలు కావాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)ను తెలంగాణ కోరింది. హైదరాబాద్ జలసౌధలో బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఇఎన్సీ వెంకటేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. పోలవరం ప్రాజెక్టును నిపుణులు పరిశీలిస్తున్న సమయంలో సోమవారం నాటి త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని కేఆర్ఎంబీకి ఆయన లేఖ రాశారు. పదో తేదీ తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఇకనుంచి కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే పెట్టాలని ఏపీ ఈఎన్సీ కోరారు. హైదరాబాద్ జలసౌధలో జరిగిన సమావేశంలో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి రాయిపురే, తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్ పాల్గొన్నారు. జులై నెలాఖరు వరకు తమకు శ్రీశైలం, సాగర్ నుంచి 16 టీఎంసీలు కావాలని తెలంగాణ, మే నెలాఖరు వరకు సాగర్ కుడికాల్వ నుంచి తమకు పది టీఎంసీలు కావాలని ఏపీ ఇప్పటికే బోర్డుకు నివేదించాయి. జులై నెలాఖరు వరకు 88 రోజుల తాగునీటి అవసరాల కోసం తమకు 10.26 టీఎంసీలు కావాలని సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తాగునీటి అవసరాల కోసం కల్వకుర్తి ఎత్తిపోతల నుంచి 300 క్యూసెక్కుల చొప్పున, హైదరాబాద్, నల్గొండ అవసరాల కోసం ఏఎమ్మార్పీ నుంచి 750 క్యూసెక్కుల చొప్పున, ఖమ్మం అవసరాల కోసం 300 క్యూసెక్కుల చొప్పున సాగర్ నుంచి ఇవ్వాలని వివరాలు సమర్పించారు. తమకు 10.26 టీఎంసీలు, 4.28 టీఎంసీల మేర ఆవిరి నష్టాలు పోతే ప్రస్తుతం ఉన్న 15 టీఎంసీల్లో 0.55 టీఎంసీలు మిగులుతాయని తెలంగాణ ఇఎన్సీ చెప్పారు. సాగర్‌లో కనీస మట్టం 510 అడుగుల వరకు ఉంచాలని అనిల్ కుమార్ తెలిపారు. నీటి విడుదలకు సంబంధించి కేఆర్ఎంబీ నుంచి ఆదేశాలు వచ్చే వరకు సాగర్ కుడికాల్వ రెగ్యులేటర్, ముచ్చుమర్రి నుంచి నీరు తీసుకోకుండా చూడాలని తెలంగాణ ఈఎన్సీ కోరారు.

# అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## గవర్నర్‌కు ఇబిసి జాతీయ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి వినతి

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** అగ్రవర్ణ పేదల అభ్యున్నతికై రాష్ట్రంలో ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను ఇబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవిందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన నేతృత్వంలో ఇబిసి జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి బృందం గవర్నర్‌ను రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించినారు. రాష్ట్రంలో అగ్రకులాలుగా పిలుస్తున్న జనాభాలో 90 కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్యంలో తమ జీవనం కొనసాగిస్తున్నారని వారి జీవనశైలి బహుక్లిష్టతరంగా మారిందని రవీందర్‌రెడ్డి తెలిపారు. అగ్రకులాలుగా పిలవబడే రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రాహ్మణులు, క్షత్రీయులు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ, ఒంటరి, తెలగ తదితర కులాలకు చెందినవారు కూడు, గూడు, గుడ్డ లేకుండా ఎంతోమంది ఉన్నారని, అనేకమంది ఆర్థిక స్థోమత లేక విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆ వినతిపత్రంలో తెలిపారు. ఇబిసి సంక్షేమం కొరకు బడ్జెట్లో రూ. 10వేల కోట్లు కేటాయించి ఇబిసి కార్పొరేషన్, కమిషన్, ఇబిసి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల మాదిరిగానే ఇబిసి విద్యార్థులకు స్టడీ సర్కిల్, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జిలు ఏర్పాటు చేయాలన్నారు. విదేశీ విద్యాపథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఇబిసి విద్యార్థులకు ఈ పథకం అందేలా అమలు చేయాలన్నారు. ఒసి కులాల ఆత్మగౌరవం, ఆత్మాభిమానం దెబ్బతినేవిధంగా దూషించేవారిపై ప్రభుత్వం సుమోటోగా కేసులు నమోదు చేయాలని రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ఒసి కులాలను విమర్శించే వారిపైన చట్టరీత్యా కఠినచర్యలు తీసుకోవాలని, ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు సమర్పించిన ఆ వినతిపత్రంలో కోరారు.

# రక్షణ శాఖ కార్యదర్శితో ప్రధాని మోడీ భేటీ

## ఉద్రిక్తతల తాజా పరిస్థితిపై చర్చలు





**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్రమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అదే సమయంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఏ క్షణమైనా దాడి చేయొచ్చన్న ఊహాగానాలు వెలువడుతున్న వేళ, ప్రధాని నరేంద్రమోడీతో భారత రక్షణ కార్యదర్శి రాజేశ్‌కుమార్‌సింగ్ సోమవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. ఆదివారం వైమానికదళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠితో ప్రధాని మాట్లాడారు. ఈ ఇద్దరితో మోడీ భద్రతా పరిస్థితిపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని క్లిష్టమైన మార్గాల్లోని పరిస్థితిని ప్రధానికి నేవీచీఫ్ త్రిపాఠి వివరించారు. వైమానికదళ చీఫ్, నేవీ చీఫ్‌తో మాట్లాడిన మోడీ, తాజాగా రక్షణ కార్యదర్శితో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో 26 మందిని బలిగొన్న ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని కేంద్రం ఇప్పటికే ప్రతిన బూనింది. ఈ క్రమంలో గత మంగళవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. దీంతో భద్రతా ఉన్నతాధికారులతో ఇప్పుడు వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

యుద్ధ సన్నద్ధత చర్యలు ప్రారంభించామని సంకేతాలు న్నట్లుగా గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై జెట్ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలు కూడా చేసింది. త్రివిధ దళాధిపతులతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించిన తర్వాత ఇపుడు కొత్త రక్షణశాఖ కార్యదర్శితో జరిగిన సమావేశం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. నేరుగా రంగంలోకి దిగి దాడులు చేయకపోయినా పాకిస్థాన్‌ను నలువైపులా దిగ్బంధం చేస్తున్న భారత్ సింధు జలాల నిలిపివేత, బగలిహార్, సలాల్‌డ్యామ్‌లలో నీటిని నిలిపివేసింది. ఎగుమతి దిగుమతులు కూడా రద్దు చేసుకుంది. అదే క్రమంలో పాక్ ఓడలను కూడా నిషేధించింది. భారత్ ఓడలను పాక్‌వైపు వెళ్లవద్దని కూడా ఆదేశాలు జారీ చేసింది. భారత్ గగనతలాన్ని పాక్ విమానాలకు మూసివేసింది. అలాగే పాక్ కూడా భారత విమానసర్వీసులను తమ గగనతలంలోకి అనుమతించడం లేదు. సరిహద్దుల్లో ఇప్పటికీ కవ్వింపు కాల్పులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ వేరువేరుగా నిర్వహిస్తున్న సమావేశాలు అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

ఇదిలా ఉంటే భారత్‌పై పాకిస్థాన్ సైబర్ దాడులకు దిగినట్లు తెలుస్తోంది. భారత రక్షణ వెబ్‌సైట్లు లక్ష్యంగా పాకిస్థానీ హ్యాకర్లు సైబర్ దాడులు చేసినట్లు సమాచారం. ఇండియన్ మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్, మనోహర్ పారికర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ సంస్థలపై హ్యాకింగ్ చేసి విలువైన సమాచారాన్ని సేకరించినట్లు వారు పేర్కొన్నట్లు చెప్పాయి. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్‌ను శాశ్వతంగా క్లోజ్ అయ్యేలా హ్యాకర్లు ప్రయత్నించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దీంతో వెబ్‌సైట్‌ను క్షుణ్ణంగా ఉద్దేశపూర్వకంగా ఆడిట్ చేయడానికి ఆఫ్‌లైన్‌లో ఉంచినట్లు చెప్పాయి. అదే సమయంలో సైబర్ భద్రతా నిపుణులు, ఏజెన్సీలు చురుకుగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నాయి. భద్రతా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, డిజిటల్ రక్షణను బలోపేతం చేయడానికి, తదుపరి చొరబాటు ప్రయత్నాల నుంచి రక్షణ కల్పించడానికి అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. భవిష్యత్తులో సైబర్ బెదరింపుల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంపై దృష్టి సారించినట్లు వెల్లడించాయి

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

**సిరిపూర్‌కాగజ్‌నగర్, (ఆదిలాబాద్), ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కొమరంభీమ్ ఆసీఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో ఆయన సోమవారం అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని ఉన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. 3,900 కోట్ల రూపాయల విలువైన పనులను మొదలు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం పిఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే నాలుగు అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టిందని, రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగమార్గాలు నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టారని, సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుందని. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తున్నట్లు ఆయన వివరించారు. జగిత్యాల – కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే చేపడతామన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టారని అందులో భాగంగా అంబర్‌పేటలో నిర్మించిన ఫైవంతెనను కూడా ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సిఎన్‌జీ వాహనాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు.

వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గడమే కాకుండా పర్యావరణ హితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు రైతు అంటే కేవలం ఆహార ధాన్యాలు మాత్రమే ఉత్పత్తి చేసేవారని, ప్రస్తుతం రైతు అంటే విద్యుత్ దాత, ఇంధన దాత, పవన విద్యుత్ దాత, బిట్యుమిన్, హైడ్రోజన్ దాతలుగా మారారని అన్నారు. విదర్భలో రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు అమృత్ సరోవర్ కింద చెరువల నిర్మాణ చేపట్టారని, దీని ద్వారా పంటలకు సమృద్ధిగా నీటిని అందించినట్లు వివరించారు. అదేవిధంగా తెలంగాణలో కూడా నీటిని నిల్వ చేసుకుని రైతులకు, భవిష్యత్తు తరాలకు నీటిని అందించాలని ఆయన సూచించారు.

సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీని పెంచడం మోడీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రూ.3,900 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ కార్యక్రమానికి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు ప్రయాణ సమయం భారీగా తగ్గాయన్నారు. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పని చేస్తోందని. దేశ వ్యాప్తంగా 7 టెక్స్‌టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కిందని ఆయన వివరించారు. 6,330 కోట్ల రూపాయలతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నట్లు చెప్పారు.

ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశారని, ఆదిలాబాద్ డిఫెన్స్ ఎయిర్ పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోందని అన్నారు. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోడీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో మిస్ వరల్డ్-2025 షెడ్యూలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** ప్రతిష్టాత్మక మిస్‌వరల్డ్ 2025 పోటీలకు తెలంగాణ ముస్తాబయింది. 116 దేశాల నుంచి అందాల తారలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా తదితర దేశాలనుంచి వచ్చే పోటీదారులు తెలంగాణ ఆతిథ్యాన్ని స్వీకరించనున్నారు. ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాల ఘనకీర్తిని ప్రపంచానికి చాటి చెప్పనున్నాయి.

**ప్రారంభోత్సవం**
మే 10 (సాయంత్రం 5 గంటలకు) గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, హైదరాబాద్ ఇప్పటికే వివిధ దేశాలకు నుంచి మిస్ వరల్డ్ 2025లో పాల్గొనే సుందరీమణులు తెలంగాణకు చేరుకుంటున్నారు. 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటారు. తెలంగాణ సాంప్రదాయం సంస్కృతి ఉట్టిపడే వేదికగా గచ్చిబౌలి స్టేడియంలో 10వ తేదీ సాయంత్రం మిస్ వరల్డ్ 2025 వేడుక ప్రారంభమవుతుంది.

**బౌద్ధ ఆధ్యాత్మిక యాత్ర**
మే 12, నాగార్జునసాగర్, బుద్ధవనం ఆసియాకు చెందిన 28 మంది మిస్ వరల్డ్ 2025 టీమ్ బౌద్ధ థీమ్ పార్కు సందర్శిస్తారు.

**హైదరాబాద్ హెరిటేజ్ వాక్**
మే 13, చార్మినార్, లాడ్ బజార్ మిస్ వరల్డ్ లో పాల్గొనే 116 మంది హైదరాబాద్ చారిత్రక వారసత్వ కట్టడాలను సందర్శిస్తారు.

**వెల్‌కమ్ డిన్నర్**
మే 13, సాయంత్రం 6 గంటలకు, చౌమహల్లా ప్యాలెస్ అత్యద్భుతమైన ప్యాలెస్ సందర్శనతో పాటు మ్యూజికల్ కన్సర్ట్ తో విందు

**వరంగల్ హెరిటేజ్ టూర్**
మే 14, సాయంత్రం 5 గంటలకు వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట అమెరికాకు చెందిన 22 మంది పోటీదారులు ఈ యాత్రలో పాల్గొంటారు.

**రామప్ప టెంపుల్ టూర్**
మే 14, సాయంత్రం 4:30, రామప్ప ఆలయం (యునెస్కో వారసత్వ కట్టడం) యూరప్ దేశాలకు చెందిన 35 మంది పోటీదారులు ఈ యాత్రలో పాల్గొంటారు. పేరిణి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

**యాదగిరిగుట్ట టెంపుల్ టూర్**
మే 15, సాయంత్రం 5 గంటలకు, యాదగిరిగుట్టకరీబియన్ దేశాలకు చెందిన 10 మంది ఈ ఆధ్యాత్మిక యాత్రలో పాల్గొంటారు.

**హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరెన్సియల్ టూర్**
మే 15, సాయంత్రం 6 గంటలకు, పోచంపల్లి ఆఫ్రికా దేశాలకు చెందిన 25 మంది తెలంగాణ చేనేత వస్త్ర పరిశ్రమను సందర్శిస్తారు.

**మెడికల్ టూరిజం**
మే 16, హైదరాబాద్ మిస్ వరల్డ్ పోటీదారులు తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న మెడికల్ టూరిజంను సందర్శిస్తారు.

**పిల్లలమర్రి సందర్శన**
మే 16, పిల్లలమర్రి మహబూబ్నగర్ అమెరికా గ్రూప్నకు చెందిన పోటీదారులు పిల్లలమర్రి చెట్టును సందర్శిస్తారు.

**ఎకో టూర్ పార్క్**
మే 16, ఆసియాకు చెందిన 24 మంది పోటీదారులు ఎక్స్పీరియం ఎకో టూరిజం పార్క్ ను సందర్శిస్తారు.

**స్పోర్ట్స్ ఫినాలే**
మే 17, గచ్చిబౌలి స్టేడియం పోటీదారులు స్పోర్ట్స్ ఫైనల్స్లో పాలు పంచుకుంటారు.

**రామోజీ ఫిల్మ్ సిటీ టూర్**
మే 17, రామోజీ ఫిల్మ్ సిటీ ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్మ్ స్టూడియోను సందర్శిస్తారు.

**సేఫ్టీ టూరిజం**
మే 18, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పోటీదారులు టీజీఐసీసీసీని సందర్శిస్తారు.

**బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ విజిట్**
తెలంగాణ రైజింగ్ విజన్, మే 18, సాయంత్రం సెక్రటేరియట్ సెక్రటేరియట్ ట్యాంక్బండ్, తెలంగాణ తల్లి.. నెక్లెస్‌రోడ్డులో సండే ఫన్‌డే కార్నివాల్ నిర్వహిస్తారు.

**కాంటినెంటల్ ఫైనల్**
మే 20, మే 21, ఖండాల వారీగా పోటీదారుల ఫాస్ట్‌ట్రాక్ సెలెక్షన్స్

**ఐపిఎల్ సెమీఫైనల్స్**
మే 20 లేదా 21, 2025 ఆర్‌జీఐ స్టేడియం, ఉప్పల్ క్రికెట్ ఆడే దేశాలకు చెందిన 20 మంది పోటీదారులు ఉప్పల్ స్టేడియంలో సందడి చేస్తారు.

**ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్**
మే 21 సాయంత్రం శిల్పారామం యూరప్ కు చెందిన 35 మంది శిల్పారామంలో తెలంగాణ డ్వాక్రా బజార్ స్టాళ్లను సందర్శిస్తారు.

**మిస్ వరల్డ్ టాలెంట్ ఫైనల్**
మే 22, శిల్పకళా వేదిక 116 మంది పోటీదారులు వివిధ కళల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తారు.

**హెడ్‌టుహెడ్ ఛాలెంజ్**
మే 23, ట్రైడెంట్ హోటల్ మిస్‌వరల్డ్ ఛాలెంజ్‌లో అందాలతారలు పాల్గొంటారు.

**మిస్ వరల్డ్ టాప్ మోడల్**
ఫ్యాషన్ ఫైనల్ మే 24, సాయంత్రం ట్రైడెంట్/హైటెక్స్ సుందరీమణులందరూ ఫ్యాషన్, జ్యువెలరీ షోలో పాల్గొంటారు.

**బ్యూటీ విత్ పర్పస్**
డిన్నర్ మే 24, హైటెక్స్ అందాల తారలంతా విందులో పాల్గొంటారు.

**మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్**
మే 31 సాయంత్రం 5:30 గంటలకు రెడ్‌కార్పెట్ ఈవెంట్ ప్రారంభ మవుతుంది. రాత్రి 10నుంచి ఒంటిగంట వరకు ఫైనల్. మిస్‌వరల్డ్ విజేతను ప్రకటిస్తారు

**రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం**
జూన్ 2, రాజ్‌భవన్ కొత్త మిస్ వరల్డ్, 6 ఖండాల విజేతలు, జూలియా మోర్లీతోసహా 8మంది గవర్నర్, ముఖ్యమంత్రితో హైటీలో పాల్గొంటారు.

# ఆర్‌టిసి సమ్మె నేపథ్యంలో మంత్రి పొన్నంతో పలు సంఘాల నేతల చర్చలు

## సమ్మెకు వెళ్లొద్దని మంత్రి సూచన

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఈ నెల 7 నుంచి(6 అర్ధరాత్రి) నుంచి సమ్మెకి కొన్ని సంఘాలు వెళుతున్న నేపథ్యంలో సోమవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కొన్ని సంఘాలు చర్చలు జరిపాయి. మినిస్టర్ క్వార్టర్స్‌లో రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్‌టిసిలోని పలువురు సంఘాల నేతలు కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ఆర్‌టిసి జేఏసి చైర్మన్ టిఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామ రెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామికుమార్, ఎస్‌టిఎంయు జనరల్ సెక్రెటరీ పున్న హరి కృష్ణ ఉన్నారు. ఆర్‌టిసిలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి గారి దృష్టికి సంఘాల నేతలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘాల నాయకులతో మాట్లాడుతూ.. ఆర్‌టిసి సమస్యలపై సంస్థ సంక్షేమం కోరే ఎవరైనా, ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని.. ఎల్లప్పుడూ మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని మంత్రి తెలిపారు. సమస్యలు వినడానికి తాను, ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటోందని, సమస్యలు తొలుగుతున్నాయని.. ఈ సమయంలో సమ్మె చేయవద్దని ఆర్‌టిసి కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు మంత్రి పొన్నం తెలిపారు. కార్మికులు, సిబ్బంది సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. ఆర్‌టిసికి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాలుగా ఆర్‌టిసిని గత పాలకులు నిర్వీర్యం చేశారని.. ఒక్క బస్సు కొనుగోలు చేయలేదు. ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదు, సిసిఎస్, పిఎఫ్ పైసలు వాడుకున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. ఆర్‌టిసి ఉద్యోగులకు 2013 నుండి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించింది కాంగ్రెస్ సర్కారేనని గుర్తు చేశారు. 2017 పే స్కేల్ 21 శాతం ఇచ్చింది.. సంవత్సరానికి రూ. 412 కోట్లు భారం పడుతుందన్నారు. పిఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘ కాలంగ పెండింగ్‌లో ఉన్న రూ. 1039 కోట్లు చెల్లించాం. నెలవారీ పిఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి 2024 నుండి క్రమం తప్పకుండా చెల్లించబడుతుందన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సిసిఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు చెల్లించామన్నారు. నెలవారీ సిసిఎస్ కంట్రిబ్యూషన్ జనవరి2024 నుండి క్రమం తప్పకుండా చెల్లించబడుతుందని.. 1500 మంది కారుణ్య నియామకాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం ఆర్‌టిసిలో 3038 మంది ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేయడానికి అనుమతి ఇచ్చిందన్నారు.

**సమ్మె జయప్రదం చేయాలని జెఏసి కవాతు**

ఆర్‌టిసిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7(6అర్ధరాత్రి) నుంచి సమ్మె చేయతలపెట్టిన జెఏసి అధ్వర్యంలో సోమవారం సాయంత్రం కార్మికులు కవాతు నిర్వహించారు. కార్మికుల కవాతు ప్రభుత్వ, యాజమాన్యాలకు కనువిప్పు కలగాలని.. సమ్మెలో పేర్కొన్న డిమాండ్స్ పరిష్కరింప చేయాలని కోరారు. ఇప్పుడు కాక పోతే ఇంకెప్పుడు ఉద్యమం చేసే అవకాశం ఉండదు. ఇదే చివరి అవకాశం, ఇదే చివరి పోరాటం, రండి కదలండి, కదిలించండి, బాంచెన్ బతుకులు వీడండి.. భరిగేసి బరిలోదిగండి.. సమ్మె సమరభేరి మ్రోగించండి అంటూ నినాదాలు చేస్తూ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఆర్‌టిసి కళాభవన్ నుంచి ఆర్‌టిసి బస్ భవన్ వరకు కార్మికులు జెఏసి అధ్వర్యంలో కవాతు నిర్వహించారు.

# భార్య ముక్కు అందంగా ఉందని కొరికి తినేసిన భర్త!



**నదియా (బెంగాల్), మే 5 :** భార్య ముక్కు అందంగా ఉందని కొరుక్కొని తిన్నాడో భర్త! శుక్రవారం రాత్రి నిద్రపోతున్న భార్య ముక్కును బలంగా కొరికి నమిలి తినేశాడు. దీంతో ఆమె ముక్కు భాగం నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. ఉలిక్కిపడి లేచిన భార్య, తన భర్తను చూసి హడలిపోయి బయటకు పరుగులు తీసింది. అనంతరం ఆమెను వెంటాడుతూనే వెళ్లి వేలునూ రక్తం కారేలా గట్టిగా కొరికాడు. ఈ దారుణ ఘటన బెంగాల్‌లోని నదియా జిల్లాలో జరిగింది. నదియా జిల్లా శాంతీపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బేర్పారా ఏరియాలో బాపన్ షేక్, మధు ఖాతూన్ దంపతులు నివసిస్తున్నారు. వీరిద్దరూ ప్రేమించుకుని, తొమ్మిదేళ్ల క్రితం పెళ్లి చేసుకోగా ఎనిమిదేళ్ల కుమార్తె ఉంది. అయితే ఒకరోజు రాత్రి 3 గంటలకు బాపన్‌షేక్ ఇంట్లో ఒక్కసారిగా అలజడి రేగింది. మధు ఖాతూన్ అరుపులు, కేకలు మార్మోగాయి. ఆమె ముక్కు, వేలు నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. మధు ఖాతూన్, తన తల్లి రేష్మాబేగంతో కలిసి వెళ్లి శాంతీపూర్ పోలీసు స్టేషన్‌లో భర్త బాపన్‌షేక్‌పై ఫిర్యాదు ఇచ్చింది. నా భర్త బాపన్‌షేక్ తరచుగా మద్యం తాగొచ్చి నా అందాన్ని పొగిడేవాడు. చాలా అందంగా ఉన్నావని కితాబిచ్చేవాడు. నా ముక్కు చాలా బాగుందనే వాడు. అవకాశం దొరికితే నా ముక్కును కొరికి తినేస్తాననే వాడు. రాత్రి 3 గంటలకు నా భర్త చెప్పినంత పనీ చేశాడు. నిద్రిస్తుండగా నా ముక్కును కొరికాడు. అక్కడి నుంచి పారిపోతుండగా నా వేలినీ కొరికాడు. అందాన్ని పాడు చేసేందుకు మొహం పై యాసిడ్ పోస్తానని బెదిరించాడు' అని పోలీ సులకు ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదులో మధు ఖాతూన్ పేర్కొంది. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు బాపన్‌షేక్‌ను అరెస్టు చేసి రాణాఘాట్ కోర్టు ఎదుట హాజరుపరిచారు. బాపన్‌షేక్‌ను తమ కస్టడీకి అప్పగించమని కోర్టును పోలీసులు కోరారు. ఫిబ్రవరి 2న రాత్రి అకస్మాత్తుగా నా కూతురు మధు ఖాతూన్ అరిచింది. దీంతో ఆమెను చూసేందుకు పరుగెత్తుకుంటూ వెళ్లాను. అప్పటికి నా కూతురిపై అల్లుడు దాడి చేస్తున్నాడు. మధు ఖాతూన్ ముక్కు, వేలు నుంచి రక్తం కారుతోంది. కూతురిని కాపాడేందుకు యత్నించగా, నాపైనా అల్లుడు దాడికి పాల్పడ్డాడు. అల్లుడు ఈవిధంగా వేధిస్తున్నాడని తెలిసి ఉంటే, కూతురిని నా ఇంటికి తీసుకెళ్లిపోయేదాన్ని. మధు ఖాతూన్‌తో దారుణంగా ప్రవర్తించినందుకు అల్లుడికి కఠిన శిక్ష పడాలి అని మధు ఖాతూన్ తల్లి రేష్మా బేగం డిమాండ్ చేసింది.

# కొత్తగా గిరిజన హాస్టళ్లు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో కొత్తగా గిరిజన హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ హాస్టళ్లు వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమవుతాయి. తొలుత హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతపూర్ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టళ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. వీటికోసం కోసం రూ.20 లక్షలు, రూ. 1.33 కోట్లు ఖర్చు చేయనున్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌తో పాటు రామంతపూర్‌లో అడ్మిషన్స్ పొందే గిరిజన విద్యార్థులకు ఈ రెండు హాస్టళ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని బాలికలు మరియు బాలలకు వేరు వేరుగా నిర్మించనున్నారు.

వార్త

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.

-లావోసు

# ఎకానమీ కొత్త పుంతలు

సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించే విధంగా కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశాన్ని ప్రపంచ సాంస్కృతిక పర్యాటకానికి ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్ది, ఆరెంజ్ ఎకానమీ దిశగా పయనింపచేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. సంగీతం, సినిమాలు, కళలు, ఫ్యాషన్,డిజైనింగ్, ఆటలు, ఓటిటి, కామిక్స్, కృత్రిమ మేధను ఒకేసారి, డిజిటల్ మీడియాతో అనుసంధానిస్తూ మీడియా,వినోద, తదితర రంగాలలో సేవలు, ఉత్పత్తులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి త్వరగా దేశ ఆర్థిక వ్యవస్థను సముజ్వలంగా ప్రగతి పథంలో నిలబెట్టాలనేదే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఓటిటీ కంటెంట్లో 25 శాతం వీక్షకులు విదేశీయులే. భారతీయ చిత్ర,టీవీ, ఆన్లైన్ వీడియో సర్వీసు పరిశ్రమలు ఏ స్థాయిలో ఉన్నా వాటి వల్ల 26.4 లక్షలమందికి ఉపాధి ఉద్యోగాలు లభిస్తున్నాయి. 6.12వేల కోట్ల డాలర్లకు పైగా వార్షిక రాబడి లభిస్తోంది. సినిమా రంగాన్ని కేవలం ఆర్థిక వ్యవహారం దేశాల మధ్య సాంస్కృతిక వారధిగా తన వంతు సేవలు అందివ్వగలదు. మన దేశంలో 20 నుంచి 25 లక్షల మంది క్రియాశీలక డిజిటల్ క్రియేటర్స్ ఉన్నారు. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ ( వేవ్స్) ప్రధాని ముంబైలో జరిగిన సదస్సులో శ్రీకారం చుట్టారు. చలనచిత్ర నిర్మాణం, కొత్త మీడియా సాంకేతికతలపై ప్రాధాన్యత నేటి యువతప్రయోజనాలకు అనుగుణం ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడింది. వేవ్స్ సమ్మిట్ యువతతో భాగస్వామ్య అంశాలను ప్రతిబింబించే అనేక మార్గాలను అన్వేషించింది.ఈ నేపథ్యంలోనే కృత్రిమ మేధ, వి ఎఫ్ ఎక్స్, గేమింగ్లో ఏటా 10 వేలమందికి పైగా యువతకు నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. సృజనాత్మక సృష్టికర్తలు మాత్రమే దేశాల మధ్య ప్రయోజనాలను అనుసంధానపరచగలరన్న ఏకైక సూత్రం ఆధారంగా ఈ కార్యక్రమం రూపొందించారు. అడోబ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ యాక్సెంచర్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. సృజనాత్మక కథలు సృష్టించడం ద్వారా ప్రపంచానికి మార్గదర్శనం చేయాలన్నదే" వేవ్స్ "సమ్మిట్కు ప్రధాని ఇస్తున్న సందేశం. ఈ నేపథ్యమే ఆరంజ్ ఆర్థికవ్యవస్థ ఆవిర్భావం .కావునసంస్కృతి,కళ మేధో విలువలతో కూడిన అంశాలు దీనిలో ఇమిడి ఉన్నాయి. సేవలు ఉత్పత్తినే ఆరెంజ్ ఎకానమీ అంటారు. అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించుకుని సేవలు ఉత్పత్తిని పెంచటమే "వేవ్స్" ప్రధాన వ్యాపకం.ప్రపంచకేంద్రంగా భారత్లో ఆరెంజ్ ఎకానమీ అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. ఇందులో వచ్చే సత్ఫలితాలు చలనచిత్ర నిర్మాణం,డిజిటల్ కంటెంట్,గేమింగ్, ఫ్యాషన్, సంగీతం,స్టోరీ టెల్లింగ్, యానిమేషన్, ప్రత్యక్ష కచేరీలకు భారత్ కేంద్రంగా ప్రపంచానికి మార్గదర్శనం చేస్తాయని అన్నారు. పెట్టుబడిదారులు వేదికలపైనే కాదు, ప్రజలలో కూడా వారి క్రియేటివిటీను అందించాలి. భారతీయ యువత విజయగాథలు, కథలను ప్రపంచానికి చేరే విధంగా ఉండాలి కంటెంట్ సృష్టిలో యువత ప్రధాన పాత్ర వహించాలని ఆయన ఆకాంక్షించారు.యువతలో సృజనాత్మకతకు ఎవరూ అడ్డుకట్ట వెయ్యలేనిది. వారి శైలి,స్ఫూర్తికి ఎలాంటి హద్దులు ఉండవు కనుక వారే కంటెంట్ సృష్టి చేయగలరని వారిని మాత్రమే జనం నమ్ముతారని మోదీ విశ్లేషణ. వేవ్స్ ప్రపంచ ఆడియో విజువల్,వినోద సమ్మిట్ కంటే ఎక్కువే. బిలియన్ కంటే ఎక్కువ జనాభాఉన్న భారతదేశం బిలియన్ కంటేఎక్కువ కథలకు నిలయంగా ఉంది. ఈ సమ్మిట్లో భారతీయ చలనచిత్ర ఉద్దండ నటులు, ప్రముఖ పారిశ్రా మికవేత్త ముకేష్ అంబానీ తదితరులు పాల్గొన్నారు. కంటెంట్ సృష్టికర్తలు అన్ని విభాగాల నుంచి అనుసంధా నించే లక్ష్యంతో మీడియా, వినోద రంగాలను విస్తరించింది. భారత్లో సృష్టించడానికి,ప్రపంచం కోసం సృష్టించడానికి ఇది సరైన సమయంగా ప్రధాని అభిప్రాయపడ్డారు. సృజనాత్మకత గేమింగ్, సంగీతం, చిత్ర నిర్మాణలలో తరచూ మనకి కనిపిస్తుంది. ఈ సృజనాత్మకతే భారతీయ జీడీపీని వృద్ధిచేస్తుందని అభిప్రాయపడ్డారు. యువత సామర్థ్యంపై పెట్టుబడి పెట్టాలని ప్రధాని పెట్టుబడిదారులను ఆహ్వానించడం గమనార్హం. ప్రపంచ ప్రేక్షకులు కథలు చెప్పే కొత్త మార్గాలను కోరుకుంటున్నారని,భారత్లో యువత దాన్ని సృష్టించాలని మోదీ పిలుపునిచ్చారు. భారతీయ సినిమాలు ప్రపంచ ప్రేక్షకులను చేరుకుంటున్నాయని,ఇటీవల ఓటీటీ ప్లాట్ ఫాంలు పదిరెట్లు పెరిగిన విషయం గుర్తు చేసారు. భారత దేశ కథలు ప్రపంచ నలుమూలలకు చేరేలా చూడాలన్నారు. రామాయణం, మహాభారతం వరకూ భారత్కు కథలు చెప్పేశక్తి ఏ దేశానికి లేదన్నారు.ఇవి భారత్తో పాటు ప్రపంచాన్ని ఒక్కటిగా ఉంచే శక్తి ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగ ప్రవేశంతో ఆరెంజ్ ఎకానమీ రూపురేఖలు మారనున్నాయి. భారత్లో కటెంట్ సృష్టితో ఈ రంగం 100 బిలియన్ డాలర్లమార్క్ ను దాటడం ఖాయమని చెప్పవచ్చు. భారతదేశ సృజనాత్మక ఆర్థికవ్యవస్థను పెంచడం, ప్రతిభను పెంపొందించడం, నైపుణ్య అవకాశాలను అందించడంపై వేవ్స్ సమ్మిట్ దృష్టి సారించడం వల్ల దేశవ్యాప్త ప్రయోజనాలు నెరవేరతాయి. కంటెంట్ సృష్టి, చలనచిత్ర నిర్మాణం, కొత్త మీడియా సాంకేతికతలపై ప్రాధాన్యత నేటి యువకుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది, అతి త్వరలోనే ఆరంజ్ ఎకానమీ లక్ష్యం నెరవేరేందుకు మార్గం సుగమం అయ్యింది.

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దేదే అసలైన విద్య.



రవీంద్రనాథ్ ఠాగూర్

ఏదైతే శారీరకంగా కానీ, మానసికంగా కానీ ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో, దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### నెరవేరబోతున్న ఆకాంక్షలు

మేనెల 2వ తారీఖున ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీద ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిలో పున: ప్రారంభోత్సవంచేసారు. 49వేల కోట్లరూపాయలతో పునరుజ్జీవనం జరగడానికిచర్యలుమొదలయ్యాయి. ఈబ్రహుత్తరప్రాజెక్టు పూర్తి కావడానికి మూడు సంవత్సరాలు పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగింది. అలాగే గోదావరి నది మీద నిర్మిస్తున్న పోలవరం కూడా మూడు సంవత్సరాలలో పూర్తిచేయాలనే సంకల్పంలో ప్రభుత్వం ఉన్నది. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తరువాతఆంధ్రప్రదేశ్ దేశంలోనేబీదరాష్ట్రంగా మారిపోయింది. అందుచేత అన్ని రంగాలలో రాష్ట్రాభివృద్ధికి కేంద్ర నుండి ఆర్థిక సహాయం తప్పని సరిగా కావాలి. కేంద్ర సహాయంతో ఆంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరబోతున్నాయి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వికలాంగుల సదస్సులు నిర్వహించాలి

**2016** వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం వికలాంగుల సమస్యల సాధన కోసం ప్రభుత్వం సదస్సులు ఏర్పాటు చేయాలి.ఉద్యోగ వికలాంగులకు, నిరుద్యోగ వికలాంగులకు వేరువేరుగా సదస్సులను ఏర్పాటు చేయాలి. నిరుద్యోగ వికలాంగులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అమలు చేయడానికి సదస్సులను ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం నిధులు నియామకాలలో తప్పనిసరిగా 5 శాతం నిధులు వికలాంగులకు కేటాయించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పోలీసుల నిఘా అవసరం

**నేడు** సామాజికమాధ్యమాల్లో వస్తున్నకొన్నికొన్ని పోస్టుల్ని చూస్తూంటే మనంమన భారతదేశంలోనే ఉన్నామా? అనే సందేహంకలుగుతోంది.ముఖ్యంగా, పెహల్గాంలో హిందూ పర్యాటకులపై పాక్ ఐ.ఎస్.ఐ.,ఎల్.ఇ. టి.లు కలిసి చేసిన దారుణమారణహోమాన్ని సమర్ధించేలా, సైన్యం సాగిస్తున్న ఉగ్రవాదుల నిర్మూలననీ విమర్శించే లా కొందరు పెడుతున్న పోస్టులు చూస్తూంటే పైసందేహం కలుగుతోంది. దేశంలో సామాజికమాధ్యమాల పై పోలీస్ నిఘా అవసరం.కనుక రాష్ట్రప్రభుత్వాలుస్పందించి పాకిస్థాన్ ఉగ్రమూక దారుణాల్ని సర్దించేలా పోస్టులు పెడుతున్న వారిపై నిఘావేసి అవసరమైతే అరెస్ట్ చేయాలి.

-వీరుభొట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

### పాకిస్థాన్కి తగిన గుణపాఠం

**జమ్మూకాశ్మీర్**లోని పహల్గాం ఉగ్రదాడికి చిమ్మిన రక్తపుటేరులకు ప్రతీకారంగా పాకిస్థాన్ జీవనాడులపై భారతదేశం తేరుకోలేని దెబ్బకొట్టింది. అదే సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం. గతంలో పాకిస్థాన్తో 1965, 1971, కార్గిల్ యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగిన ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా నదుల జలాల సరఫరాలో పాకిస్థాన్కు ఎలాంటి ఇబ్బందులు రాకుండాఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఒప్పందం రద్దు కాకుండా భారత్ సహనం వహించింది. కానీ ఈసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర తోడేళ్ల ఘాతుకానికి అభమూ శుభమూ తెలియని పర్యాటకులు నెత్తుటి మడుగులో నేల కూలడం భారత్కు సహనం నశించి రక్తం మరిగి ఈ ప్రతీకార చర్య తీసుకుంది. ప్రపంచంలోనే అతి తక్కువ నీటి వనరులున్న దేశాల్లో పాకిస్థాన్ ఒకటి. భారత దేశం నిర్ణయం వల్ల పాకిస్థాన్లో ఆహార ఉత్పత్తి దెబ్బతిని దానిఫలితంగా కొన్నిలక్షల మందికి ఆహారభద్రత లేకుండా పోతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలి

**నవంబర్ 1**, 2002కి ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వహైస్కూల్స్లో గ్రేడ్1,గ్రేడ్2 తెలుగు/హిందీ పండిట్ పోస్టులు ప్రత్యేకంగా ఉండేవి. అదేవిధంగా సెకండరీ గ్రేడ్ టీచర్లు ఆరు, ఏడుతరగతుల బోధనలో పాలుపంచుకునే వారు. కొన్ని హైస్కూల్స్లో బీఈడీ అసిస్టెంట్లు లేదా స్కూల్ అసిస్టెంట్లు పదవీ విరమణ కారణంగా పోస్టులు ఖాళీగా ఉండేవి. అటువంటిసందర్భాలలో,ఉన్నటీచర్లలో,ముఖ్యంగా గ్రేడ్2 తెలుగు/హిందీ పండిట్లు హైయర్ క్లాసుల బోధన (8వ తరగతి పైగా) చేపట్టేలా హెడ్మాస్టర్లు అధికారిక ఆదేశాల ద్వారా నియమించే వారు. ఈ విధంగా, వారు వాస్తవంగా స్కూల్ అసిస్టెంట్ విధులను నిర్వహించినప్పటికీ, నోషనల్గా అయినా స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### మాతృభాషను కాపాడుకుందాం

**ప్రభుత్వం** ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగు భాషను మనం మరుగున పడేస్తున్నాం. ఇదంతా భాష మీద మనకున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కులగణన చరిత్రాత్మక నిర్ణయం

దేశవ్యాప్తంగా త్వరలో మొదలయ్యే జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ ఎక్కడ పర్యటించినా ప్రధానంగా కులగణన గురించి మాట్లాడుతున్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్నివైపుల నుంచి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీ సంఘాలు సుప్రీం కోర్టుకు కూడా వెళ్లాయి. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయం తీసుకునీ ప్రతిపక్షాలకు మాస్టర్ స్రోక్ ఇచ్చిందనే విమర్శ కూడా ఉంది. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈ కులగణన ఎంతో ఉపయుక్తం కానుంది.

**పాకాల శంకర్ గౌడ్**

వేదకాలంలో సమాజంలో నాలుగు వర్ణాలు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్రులుగా ఉండేవి. వర్ణాల నుండే కులాల ఏర్పడ్డాయనే వాదన ఉంది. క్రీ.పూ 1500లో ఆర్యులు భారతదేశానికి వచ్చారు. సామాజిక చారిత్రక సిద్ధాంతం ప్రకారం భారతదేశంలో కుల వ్యవస్థ ఆర్యుల రాకతో ప్రారంభమైంది. కులం సమాజాన్ని, సామాజిక దొంతరలుగా విభజించే వ్యవస్థ. భారతీయ సమాజంలో కులం అంతర్భాగం. కులవ్యవస్థ వ్యక్తి పుట్టుకతో నిర్ణయించబడిన వర్గ నిర్మాణం. వ్యక్తిగత జీవనశైలి ద్వారా సాధించే సామాజిక గౌరవం ద్వారా కులం ప్రాథమికంగా నిర్వచించబడుతుంది.భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించినట్లు దేశంలో 3000కులాలు, 25000 ఉప కులాలు ఉన్నాయి. నిజానికి భారతదేశంలో మనం చూస్తున్న కుల వ్యవస్థను జాతి అంటారు. భారతీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందించాలన్నా, సమాజంలో గల సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని నిర్మూలించి అసమానతలు తగ్గించాలన్నా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా వనరుల సమాన పంపిణీ కోసం,పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరం. నవంబర్ 25, 1949లో నవ భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చివరి ఉపన్యాసంలో ప్రతి మనిషికి ఒక ఓటు ప్రతి ఓటుకు సమాన విలువ ఇవ్వడం ద్వారా రాజకీయ రంగంలో సమానత్వాన్ని సాధించాం. సాంఘిక ఆర్థిక రంగాల్లో సమానత్వం సాధించాలి. భవిష్యత్తు పాలకులు అందుకు కృషి చేయాలి అని అన్నారు. సాంఘిక ఆర్థిక సమానత్వ కోసం కులగణన అవశ్యకం. భారత రాజ్యాంగం కుల గణనను చేయడాన్ని సమర్థిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశోధించడానికి, ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి సిఫార్సులు చేయడానికి ఒక కమిషన్ను నియమించాలని ఆదేశించింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1872లో జనాభా లెక్కలు ప్రారంభం అయ్యాయి. సామాజిక, ఆర్థిక కులగణన మొట్టమొదట 1931లో నిర్వహించారు. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సమాచారాన్ని సేకరించడం,లేమి సూచికలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. 1941లో కూడా కులగణన చేయాలనే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించి సమాచారం సేకరించింది.కానీ రెండో ప్రపంచ యుద్ధం వల్ల ఆ సమాచారాన్ని బయటపెట్టలేకపోయింది. 1951 తర్వాత జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కుల గణన సేకరణను నిలిపివేయాలనీ అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది.1951 నుండి 2011 వరకు స్వతంత్ర భారతదేశంలోని ప్రతీ జనాభా గణనలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సమాచారం సేకరించి ప్రచురించారు. దేశవ్యాప్తంగా బీసీలు 52 శాతం ఉన్నారన్న మండల్ కమిషన్ రిపోర్ట్ కూడా 1931 కుల గణన ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50శాతం దాటకూడదని నిబంధన దృష్టిలో ఉంచుకొని ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్లను మండల్ కమిషన్ సిఫారసు చేసింది. నేషనల్ శాంపిల్ సర్వే 2011-12 లెక్కల ప్రకారం అగ్రకులాలతో పోల్చినప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీలు చాలా వెనుకబడి ఉన్నారని తెలుస్తుంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2016-17 ప్రకారం దేశంలో 28శాతం ప్రజలు మల్టీ డైమెన్షనల్ పార్టీ పరిధిలో ఉన్నారు. ఎస్టీలు 50శాతం,ఎస్సీలు 33శాతం, ఒబిసిలు 27శాతం పేదరికంలో ఉన్నారు. నేషనల్ శాంపిల్ సర్వే 2017-18 ప్రకారం విద్యారంగంలో ఎస్టీలు 3శాతం ఎస్సీలు, 4శాతం, ఒబిసిలు 6శాతం జన




రల్ క్యాటగిరి 12శాతం గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్స్లో జనరల్ కేటగిరిలో 3శాతం ఒబిసిలో 1 శాతం మాత్రమే ఉన్నారు. ఉపాధిరంగం జనరల్ కేటగిరిలో 30శాతం ఒబిసిలో 20శాతం, ఎస్టీలు 12 శాతం మాత్రమే స్థిరమైన ఉద్యోగాలు పొందుతున్నారు. రోజువారి కూలీలు ఎస్టీలు 29శాతం, ఎస్సీలు 38శాతం ఒబిసిలు 20శాతం జనరల్ కేటగిరీలో 11శాతం మాత్రమే ఉన్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 2021 లెక్కల ప్రకారం 52.7శాతం మంది జనరల్ కేటగిరి చెందిన వారే ఉన్నారు. అందులో కూడా అధిక వేతనం అందుకునే ఉన్నత ఉద్యోగాల్లో 64శాతం పైగా జనరల్ కేటగిరీ వారుఉన్నారు.ఈ గణాంకాలన్నీకేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలు అధికారికంగా వెల్లడించినవే. వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తే అన్ని రంగాల్లో జనరల్ కేటగిరి వారితో పోల్చితే ఒబిసిలు, ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా సామాజికంగా చాలా వెనుకబడ్డారని మనకుఅర్థమవుతుంది. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని బీసీల రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.2011లో నాటి యుపిఎ హయంలో కుల గణన కోసం ప్రణాళికలు తయారు చేసే నిధులు కూడా కేటాయించింది. కానీ కులగణనకు బదులుగా సామాజిక ఆర్థిక సర్వే 2011నిర్వహించారు. ఇప్పటివరకు ఆ నివేదికను కూడా బహిర్గతపరచలేదు.వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎంలు కులగణన మద్దతుగా తీర్మానాలు చేశాయి.కుల గణన వల్ల సమాజంలో కులవ్యవస్థను బలోపేతం అవుతుందని, కులాలవారీగా ప్రజలను వర్గీకరించడం అంటే వ్యక్తిగత హక్కులు హరించడమే అని,కులాలను నిర్వచించడం కష్టమని ఇది సమాజంలో గందరగోళం, వివాదాలకు దారి తీసి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందనే వాదన కూడా ఉంది. కులగణనకు అనుకూలంగా,వ్యతిరేకంగా వాదనలు ఉన్నప్పటికీ, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి,వనరుల సమాన పంపిణీని నిర్ధారించడానికి వెనుకబడిన కులాల జనాభా సమాచారం అవసరం.సమగ్ర కులాల సమాచారం సామాజిక అసమానతలను పరిష్కరించడంలో, సమానత్వ సమాజాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది.దేశంలో కులగణనకు బీహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచాయని చెప్పవచ్చు. సామాజిక న్యాయం కోసం కులగణన జరిగి తీరాల్సిందేనని దేశవ్యాప్తంగా డిమాండ్లు ఉన్నా కేంద్ర ప్రభుత్వం గతంలో చర్యలు తీసుకోలేదు. ఆలస్యమైనా కూడా ఈసారి కేంద్ర ప్రభుత్వం రాబోయే జన గణనతోపాటు కులగణన చేయాలనే నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం. బీహార్లో 2023లో ఎన్డిఏ ప్రభుత్వం కులగణన చేసి 63.14శాతం ఓబిసిలు ఉన్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు కర్ణాటకలో కులగణన చేసి ఈబీసీలు 69.6శాతం ఉన్నారని లెక్క తేల్చింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వాటా 46.25శాతం, ముస్లిం మైనారిటీలను బీసీలను కలుపుకుంటే ఈ బీసీల వాటా 56.33శాతం ఉందని లెక్కలు తేల్చాయి. ఈ కులగణన ఫలితాల తర్వాత జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు కేవలం 27శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఏ సామాజిక న్యాయం అనే చర్చ దేశవ్యాప్తంగా తీవ్రంగా జరుగుతుంది. 2018లో పార్లమెంట్ సాక్షిగా అప్పటి రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ భారతదేశంలో రాబోయే జనగణనలో కులగణన తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా త్వరలో మొదలయ్యే జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్కడ పర్యటించినా ప్రధానంగా కుల గణన గురించి మాట్లాడుతున్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్నివైపుల నుంచి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీ సంఘాలు సుప్రీంకోర్టుకు కూడా వెళ్లాయి.ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం కుల గణన నిర్ణయం తీసుకునీ ప్రతిపక్షాలకు మాస్టర్ స్రోక్ ఇచ్చిందనే విమర్శ కూడా ఉంది. శాస్త్రీయ పద్ధతిలో కుల గణన సమాచారాన్ని సేకరించి పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈ కులగణన ఎంతో ఉపయుక్తం కానుంది. •

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

**రామ కిష్టయ్య సంగన భట్ల**

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తు, కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి. ఒక రకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతువుల పట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క,పిల్లి, చేపలు, పక్షులు ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమైన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశు వైద్యుడి దగ్గరికి తీసుకెళ్ళడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ, ముద్దు మురిపాలు పరిమితులు దాటరాదు. కానీ వాటితో అస్తమానం అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్నిచోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలుకోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే మాంసం కోసం, వినోదం



కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్ట నష్టాలు కలిగిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించ డం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతురవాణాలో అనవసర హింసకు పాల్పడేవారికి,జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతు వుల కాళ్లకట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షను 428,429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారెంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతుసంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. •

# భారత శక్తి భవితవ్యానికి గ్రీన్ ట్రాక్ వేస్తుందా?

**డి జె మోహన రావు**

దేశం పునరుత్పాదక శక్తుల వైపు అడుగులు వేస్తున్నఈ సంక్రమణ దశలో, జాతీయ హరిత హైడ్రోజన్‌మిషన్" అనేది భారత శక్తి రంగంలో ఊహించని మార్పులకు నాంది పలుకుతుంది. జల,వాయు మార్పులను ఎదుర్కొనడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, శాశ్వత ఇంధనభద్రతకు దారితీసే ఈచర్య ఒక ద్రష్టవ్యమైన ముందడుగు. అయితే ఈ గమ్యానికి చేరే మార్గం ఎంత సులభం? ప్రయాణం ఎంత స్థిరంగా సాగుతోంది?అనేక అంశాలు విశ్లేషణకు ఉపక్రమిస్తున్నాయి. 2023 జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ లక్ష్యం 2030 నాటికి 5మిలియన్ మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడం. ఇది దేశానికి స్వచ్ఛమైన ఇంధన సాధన మాత్రమేకాక, ప్రపంచ హైడ్రోజన్ మార్కెట్లో భారత దేశం స్థానం కల్పించాల్సిన మిషన్‌గా మారింది. 125 గిగా వాట్ల రిన్యూవబుల్ విద్యుత్ సామర్థ్యం ఏర్పాటునూ దీని ద్వారా సాధించాలన్నది కేంద్రం లక్ష్యం. దీని కోసం కేంద్రం రూ.19,744 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఇందులో అత్యధికంగా సైట్ ( ఎస్ఐజిహెచ్‌టి స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ )ప్రోగ్రాంకు రూ.17,490 కోట్లు వెచ్చించబడతాయి. పైలట్ ప్రాజెక్టులు, పరిశోధన అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు మిగతా నిధులు కేటాయించబడ్డాయి. ప్రస్తుతం ఈ మిషన్ అమలు దశలో ఉన్నా, వేగం ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కొన్ని ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా వంటి రాష్ట్రాలు హరిత హైడ్రోజన్ హబ్‌ల ఏర్పాటుకు ముందంజలో ఉన్నాయి. విశాఖపట్నంలో హరిత హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం. కానీ తెలంగాణ ఈ రంగంలో ఇంకా గణనీయమైన పాత్ర పోషించలేదు. ఇది సమయస్ఫూర్తి కలిగి ముందుకెళ్లాల్సిన సందర్భం. 2025-26 బడ్జెట్లో కేంద్రం ఈమిషన్‌కు రూ.600 కోట్లు కేటాయించింది. ఇది గత సంవత్సర కేటాయింపుతో పోలిస్తే రెండు రెట్లు అధికం. కానీ ఈ మొత్తం, ఈ మిషన్‌కి అవసరమైన వాస్తవిక వ్యయంతోపోల్చుకుంటే, సరిపడినదేనా అన్నదానిపై సందేహాలున్నాయి. ఇంకా,ఖర్చు ఆధారంగా ఇప్పటివరకు ఎంత నిధులు ఖర్చుఅయ్యాయన్న వివరాలు పూర్తిగా ప్రజల ముందు లేవు. ఈ మిషన్ అమ




లులో రాష్ట్రాల పాత్ర అమితమైనది. భూముల కేటాయింపు, నీటి వనరుల యాక్సెస్, పవర్ కనెక్షన్లు, పరిశ్రమల అనుమతులు, లోకల్ పొల్యూషన్ కంట్రోల్ నిబంధనలు ఇవన్నీ రాష్ట్రాల చేతిలోనే ఉన్నాయి. కేంద్రం లక్ష్యాలు ఎంత ఉన్నా, రాష్ట్రాలు సమన్వయం లేకుండా ముందుకు వెళ్లడం కష్టమే. ఈ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య స్పష్టమైన వ్యూహాత్మక వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ మిషన్ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ముందుగా చెప్పాల్సిందేమంటే హరిత హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఇప్పటికీ అధికంగా ఉంది. ప్రస్తుతం 1 కిలో హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి సగటున రూ.250-300 పడుతోంది. ఇది గ్రే హైడ్రోజన్‌ఖి పోల్చితే రెండింతలు. అయితే 2030 నాటికి దీన్ని రూ.100 లోపు తేలికగా ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం.అలానే, ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం భారత్‌లో ఇంకా తక్కువ స్థాయిలో ఉంది. ఎలక్ట్రోలైజర్‌లు తయారీలో ఆధారపడే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ విభాగంలో స్వదేశీ ఆవిష్కరణలు పెరగాలి. పరిష్కార దిశలు ఏమిటంటే – ప్రభుత్వ ప్రోత్సాహకాలు, గరిష్ఠంగా ప్రైవేట్ రంగం భాగస్వామ్యం, విదేశీ పెట్టుబడుల రాకకు అనుకూలమైన విధానాలు, విద్యుత్ వినియోగ ధరల్లో ఊరట,మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటివి చురుకుగా జరగాలి. ముఖ్యంగా పరిశోధన సంస్థలు, విద్యా సంస్థల భాగస్వామ్యంతో దేశీయంగా ఎలక్ట్రోలైజర్ తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయడం కీలకం. అంతేకాక, హైడ్రోజన్ స్టోరేజ్, రవాణా, భద్రత ప్రమాణాలపై ఇప్పటికీ స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఒక పెద్ద లోపంగా కనిపిస్తోంది. ఇది ప్రాజెక్టుల ముందుకెళ్లడాన్ని అడ్డుకుంటోంది. దీనిపై పరిశోధనా సంస్థలు వెంటనే చొరవ తీసుకోవాలి. ఈ హరిత హైడ్రోజన్ మిషన్‌పై విమర్శలు కూడా కొంత తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీన్ని మరొక పబ్లిసిటీ డ్రైవ్"గా మార్చకుండా,ప్రామాణిక చర్యలతో, బాధ్యతాయుతమైన అమలుతో ముందుకు నడిపించాలి. లేకపోతే, ఇదీ అనేక శుద్ధ వాయు కల్మషంగా మిగిలే ప్రభుత్వ ప్రకటనల కోవలో చేర్చబడే ప్రమాదం ఉంది. మొత్తానికి, హరిత హైడ్రోజన్ మిషన్ భారతదేశానికి శక్తిస్వావలంబనతో పాటు వాతావరణ న్యాయం అందించే దిశగా ఒక ప్రగతిశీల అడుగు. కానీ, ఇది కేవలం వాగ్దానాల శ్రేణిగా మిగిలిపోవాలంటే కాదు. దృఢ సంకల్పంతో, వ్యూహాత్మక ప్రణాళికలతో, సమన్విత చర్యలతో దీనిని కార్యరూపం దిద్దాలి. అప్పుడే దేశం కార్బన్ రహిత భవిష్యత్తు వైపు సుస్థిరంగా పయనిస్తుంది. అందుకోసం కేంద్రం, రాష్ట్రాలు, పరిశ్రమలు అంతా ఒక్కటై ముందుకు రావాలి. లక్ష్యాన్ని సాధించాలి. •



విదేశాల్లో నిర్మించే సినిమాలపై

# 100 శాతం టారిఫ్

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, మే 5:** టారిఫ్ బాంబుతో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లనూ అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వణికిస్తున్నారు. ఇప్పటికే సుంకాల మోతతో పలు రంగాలను కుదిపేసిన ఆయన.. సినీ పరిశ్రమనూ వదల్లేదు. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు తాజాగా సంచలన ప్రకటన చేశారు. కొందరు హాలీవుడ్‌ను నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోంది. మా దర్శక, నిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుంచి దూరం చేసేందుకు ఇతర దేశాలు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. దీంతో హాలీవుడ్, ఇతర సినీరంగ విభాగాలు నాశనమవుతున్నాయి. ఇతర దేశాలు చేస్తున్న సమష్టి కుట్ర ఇది. దీన్ని దేశ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నాం. అందువల్ల, విదేశీ గడ్డపై నిర్మించి మన దేశంలోకి వచ్చే సినిమాలపై 100 శాతం సుంకం విధించే ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖ, వాణిజ్య ప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నా' అని ట్రంప్ రాసుకొచ్చారు. దీనిపై అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్ స్పందిస్తూ 'మేం దానిపై పనిచేస్తున్నాం' అని సమాధానమిచ్చారు.

అయితే, అమెరికాలో సినిమాలను విడుదల చేసే విదేశీ నిర్మాణ సంస్థలకు ఈ టారిఫ్‌లు విధిస్తారా? ఓవర్సీస్‌లో నిర్మించే అమెరికా సినిమాలపై వేస్తారా అన్న దానిపై స్పష్టం లేదు. త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాలను వస్తువుగా కాకుండా మేధో సంపత్తిగా పరిగణిస్తుండటంతో వీటిపై ఎలాంటి టారిఫ్‌లు విధించడం లేదు. అయితే, హాలీవుడ్ వెలుపల షూటింగ్‌లు చేసే సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలకు కొన్ని నగరాలు భారీ ఎత్తున పన్ను మినహాయింపులు కల్పిస్తున్నాయి.

దీంతో ఇటీవల కాలంలో చాలా నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలను హాలీ వుడ్ నుంచి టొరంటో (కెనడా), డబ్లిన్ (ఐర్లాండ్) వంటి నగరాలకు తరలించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# పాకిస్థాన్‌కు భారత్ వరుస షాక్‌లు

## తాజాగా సలాల్ డ్యామ్ నీటిసరఫరా నిలిపివేత

**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ నిశ్శబ్దంగా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. ఈ రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పూడికతీత పనులు చేపట్టింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు వెల్లడించలేదు. తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలిచర్యగా నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో జమ్ముకశ్మీర్‌లో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జమ్ములోని రాంబన్‌లో చినాబ్ నదిపై ఉన్న బాగ్లిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీటిని వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు అందడం లేదు. ఉపగ్రహ చిత్రాలు దీనిని ధ్రువీకరిస్తున్నాయి. జీలం నదిపై ఉన్న కిషన్‌గంగ జలాశయం నుంచి కూడా నీటిని పాక్‌కు వెళ్లనివ్వకుండా అడ్డుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అంతేకాకుండా జమ్ము కశ్మీర్‌లోని డ్యామ్‌లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకునే పనులను భారత్ వేగవంతం చేస్తోంది. బాగ్లిహార్, సలాల్ డ్యామ్‌లలో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు ఇలాంటి చర్యలపై పాకిస్థాన్ అభ్యంతరం చెప్పేది. సింధునదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాక్‌కు చెప్పకుండానే ఇప్పుడు భారత్, డ్యాంల నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచుతోంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తి



సామర్థ్యాన్ని భారత్ పెంచుకునే వీలు ఉంటుంది. గతవారంనుంచే రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను భారత్ మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పిసి పర్యవేక్షిస్తోంది. ఇలాంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో అరడజను కంటే ఎక్కువగా ఉన్నాయి. వాటిలో కూడా ఇదే విధంగా పూడికతీత పనులు భారత్ చేపడితే పాకిస్థాన్‌కు నీరు వెళ్లడం తగ్గుతుంది. పాకిస్థాన్‌లో వ్యవసాయ రంగం 80 శాతం సింధూ నదీ జలాలపైనే ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ తీసుకుంటున్న చర్యలు దాయాదిపై పెను ప్రభావాన్ని చూపుతాయి. బురద తొలగింపు పనుల కోసం డ్యాంలలో ఉన్న నీటిని ఒకేసారి కిందకు వదలాల్సి వస్తుంది. అందుకే ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు చీనాబ్ నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. పాకిస్థాన్ వైపు వరద లాంటి పరిస్థితి సంభవించింది. సలాల్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 690 మెగావాట్లు. బాగ్లిహార్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 900 మెగావాట్లు. సలాల్ డ్యామ్‌ను 1987లో, బాగ్లిహార్‌ను 2009లో ప్రారంభించారు. అయితే వీటిలో బురద తొలగింపునకు గతంలో పాకిస్థాన్ ఒప్పుకోకపోవడం వల్ల వీటి సామర్థ్యం కంటే తక్కువగానే అక్కడ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. సింధు నదీ జలాల ఒప్పందం నిలిపివేయడంలో పాక్‌తో సంబంధం లేకుండానే ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ ప్రాంతంలో గతంలో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా కేంద్రం వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ ఆరు పూర్తయిన తర్వాత, జమ్ము కశ్మీర్ 10 వేల మెగావాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది.

సింధు జలాల ఒప్పందం ప్రకారం పాక్‌కు కేటాయించిన మూడు నదుల్లో విద్యుత్ ఉత్పత్తి డ్యాంలను మాత్రమే నిర్మించే అవకాశం భారత్‌కు ఉండేది. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టడంతో భారత్ పెద్ద ఎత్తున నీటి నిల్వ ప్రాజెక్టులు చేపట్టవచ్చు. సింధూ జలాల ఒప్పందం అమల్లో లేకపోవడం వల్ల పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వేందర్ వోహ్రా పేర్కొన్నారు.

# కెనడా నుంచి హిందువులను పంపించేయండి

## ఖలిస్థానీల దుష్ప్రచారం




**ఒట్టావా, మే 5:** కెనడాలో ఖలిస్థానీల దుశ్చర్యలు ఆగడం లేదు. తాజాగా ఆ దేశం నుంచి 8 లక్షల మంది హిందువులను వెనక్కి పంపించాలంటూ వేర్పాటువాదులు టొరంటోలోని మాల్టన్ గురుద్వారాలో ఓ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత ప్రధాని మోడీ, హోమ్‌మంత్రి అమిత్‌షా, విదేశాంగ మంత్రి జైశంకర్ బొమ్మలను అభ్యంతరకర రీతిలో ఓ బోనులో పెట్టి ప్రదర్శించారు. ఇటీవల ఖలిస్థానీ మద్దతుదారులు ఓ గురుద్వారా, మందిరంలో విధ్వంసం సృష్టించారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం జరగడం గమనార్హం.


కెనడాలోని హిందూ సమాజానికి చెందిన ఓ నాయకుడు షవన్ బిండా ఈ విడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇది భారత ప్రభుత్వంపై చేస్తున్న ఆందోళన కాదు. ఖలిస్థానీ గ్రూపునకు ఉన్న హిందూ వ్యతిరేకత ఇది. కెనడాలో జరిగిన అతి భయంకరమైన దాడికి ఈ గ్రూపే కారణం' అని రాసు కొచ్చారు. ఆయన కనిష్కా బాంబింగ్ ఘటనను గుర్తు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

కెనడాకు చెందిన విలేకరి డానియల్ బోర్డమన్ కూడా హిందూ వ్యతిరేకతను రెచ్చగొడుతూ ఖలిస్థానీలు నిర్వహించిన కార్యక్రమం విడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అంతేకాదు ఖలిస్థానీలపై చర్యలు తీసుకోవడంలో కొత్త ప్రధాని మార్క్ కార్నీకి మాజీ ప్రధాని ట్రూడోకు ఏమైనా తేడా ఉందా అని ప్రశ్నించారు.

ఖలిస్థానీలు కేంద్ర మంత్రులను బెదిరించడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్‌సింగ్ బిట్టూను హత్య చేయడానికి వారు కుట్రలు పన్నుతున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో లీకైన కొన్ని స్క్రీన్‌షాట్లు తన దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షాపై కూడా ఖలిస్థానీ సంస్థ వారిస్ పంజాబ్‌దే నాయకులు కక్ష పెంచుకొన్నట్లు పేర్కొన్నారు

# స్వల్పశ్రేణి క్షిపణిని పరీక్షించిన పాకిస్థాన్

**ఇస్లామాబాద్, మే 5:** 120 కి.మీ లక్ష్యం ఛేదించే ఫతా క్షిపణిని ప్రయోగించిన పాకిస్థాన్ పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి క్షిపణి ప్రయోగంతో పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. భూతలంపైకి 120 కి.మీ లక్ష్యం ఛేదించే ఫతా క్షిపణిని ప్రయోగించింది. ఈ మేరకు స్థానిక టెలివిజన్ ఛానల్ పీటీవీ న్యూస్ తెలిపింది. ప్రయోగ పరీక్ష విజువల్స్‌ను కూడా ప్రసారం చేసింది. సైనికుల కార్యాచరణ, సంసిద్ధతను నిర్ధరించడం, క్షిపణుల అధునాతన నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధ్రువీకరించడమే లక్ష్యంగా తాజా ప్రయోగం చేపట్టినట్లు పాకిస్థాన్ తెలిపింది. అయితే ఇటీవలే 450 కి.మీ లక్ష్యం ఛేదించే అబ్దాలి క్షిపణిని ప్రయోగించింది దాయాది దేశం. ఇప్పుడు ఫతా సిరీస్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాన్ని చేపట్టింది. అయితే ఏప్రిల్ 24, 25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూవ్ జోన్‌లో భూతలం నుంచి భూతలం పైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం ఏప్రిల్ 2627 మధ్య మరోసారి అలాంటి ప్రకటనే చేసింది. ఇటీవల ఏప్రిల్ 30 మే 2 మధ్య మరోసారి పరీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు 120 కి.మీ లక్ష్యం ఛేదించే క్షిపణిని ప్రయోగించింది. పహల్గాం దాడి తరువాత భారత ప్రభుత్వం పాక్‌తో సంబంధాలను తెంచుకోవడానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో 11 రోజులుగా వాస్తవాధీన రేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా కాల్పులు జరుపుతోంది. ఉగ్రదాడి అనంతరం భారత్ తమపై ప్రతీకార దాడి చేసే



అవకాశం ఉందని పాక్ మంత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం తమ సరిహద్దులో భారీ స్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గగనతల రక్షణ, ఫిరంగి వ్యవస్థలను సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఏప్రిల్ 23న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించింది. పాక్ హైకమిషన్ అధికారులను పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించింది. వారంలోపు భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద అందించిన వీసాలను రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది. పాక్‌కు చెందిన వస్తువుల ప్రత్యక్ష లేదా పరోక్ష దిగుమతులపై తక్షణ నిషేధం విధించింది.

# పాకిస్థాన్ నిధుల్లో కోత పెట్టండి..

## ఎడిబి అధ్యక్షుడితో సమావేశంలో కేంద్ర మంత్రి నిర్మల డిమాండ్

**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్‌పై భారత్ అన్ని రకాల చర్యలను చేపడుతోంది. దాని ఆర్థిక మూలాలను దెబ్బతీసే ప్రయత్నాలను భారత సర్కారు వేగవంతంగా చేసింది. ఈక్రమంలోనే ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) అధ్యక్షుడు మసాతో కందాతో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశమయ్యారు. ఉగ్రవాద కార్యకలాపాలకు వేదికగా మారిన పాకిస్తాన్‌కు నిధుల కేటాయింపును తగ్గించాలని ఆమె కోరారు. పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి ఉగ్రవాద సంస్థలకు నిధులు మళ్లుతున్నాయని నిర్మల పేర్కొన్నారు. ఫలితంగా ఉగ్రవాదం వ్యాప్తి జరుగుతోందన్నారు. ఇటలీ ఆర్థిక మంత్రి గియాన్‌కార్లో జియోర్‌గెట్టితో జరిగిన భేటీలోనూ ఇదే అంశాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారని అధికార వర్గాలు తెలిపాయి. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రేలిస్టులో మళ్లీ పాక్‌ను చేర్చాలని ఆమె కోరారని పేర్కొన్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ ప్రస్తుతం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి), అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి రోజులు వెళ్లదీస్తోంది. వివిధ రంగాల అభ్యున్నతి కోసమని చెబుతూ ఈ సంస్థల నుంచి పాకిస్తాన్ అప్పులు తీసుకుంటోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే



లిస్టులో మళ్లీ పాక్‌ను చేరిస్తే 2024 జులైలో మూడేళ్ల కాల వ్యవధి కోసం రూ.59వేల కోట్ల (7 బిలియన్ డాలర్ల) రుణ ప్యాకేజీని పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ మంజూరు చేసింది. దీనిపైనా ఐఎంఎఫ్ ఎదుట ఆందోళన వ్యక్తం చేయాలని భారత సర్కారు యోచి స్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాకిస్తాన్‌ను చేర్చాలని ఐరోపాదేశాలను భారత్ బలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు అనుకూలంగా నిర్ణయం వెలువడితే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం కలుగుతుంది. ఆ దేశం అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. అంతర్జాతీయ స్థాయిలో పాకిస్తాన్ ఆర్థిక ప్రతిష్ఠ దెబ్బతింటుంది. పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అందించే నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని భారత్‌వాదిస్తోంది. తద్వారా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు నిధులు చేరకుండా నిలువరించొచ్చని భారత సర్కారు సూచిస్తోంది. దీనివల్ల ప్రాంతీయసుస్థిరత సాధ్యమవుతుందని అంటోంది.

# అమెరికాలో భారతీయ విద్యార్థి అరెస్టు

**నార్త్‌కరోలినా, మే 5:** అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లిన ఓ భారతీయ యువకుడు కటకటాలపాలయ్యాడు. చట్టాన్ని అతిక్రమించి మోసానికి పాల్పడినట్లు తేలింది. నార్త్ కరోలినాలో చోటుచేసుకున్న ఈ ఘటనలో, 21 ఏళ్ల కిషన్ కుమార్ సింగ్ అనే యువకుడు గైల్‌ఫోర్డ్ కౌంటీ పోలీసులకు పట్టుబడ్డాడు. వృద్ధ మహిళను మోసం చేసేందుకు అతను ఫెడరల్ ఏజెంట్‌లా నటించినట్టు అధికారులు వెల్లడించారు. స్టోక్స్‌డేల్ అనే ప్రాంతంలో నివసించే 78 ఏళ్ల వృద్ధురాలికి కొన్ని అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చాయి.

ఫారం నం. INC-25A

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ రీజినల్ డైరక్టర్ వారి ఎదుట, సౌత్ ఈస్ట్ రీజియన్. కంపెనీల చట్టం 2013 కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 14 మరియు కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు 2014 యొక్క నిబంధన 41 వాటి విషయంలో మరియు

BSCPL బొరంగ్ టోల్‌వే లిమిటెడ్ (CIN: U45200TG2011PLC076736) కలిగి వున్న దాని నమోదిత కార్యాలయం సర్వే నం. 1043 మరియు సర్వే నం. 1048, మొదటి అంతస్తు, NSL సెంట్రమ్ మాల్, సైట్ నం: ఫేజ్ I & II, KPHB కాలనీ, కూకట్‌పల్లి, తిరుమలగిరి, హైదరాబాద్- 500072, తెలంగాణ, ఇండియా వద్ద ఏదైతే కలిగి వున్నదో ("ది కంపెనీ") ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా ఈ కంపెనీ, రీజినల్ డైరక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, హైదరాబాద్ (కేంద్ర ప్రభుత్వం) వారికి కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 13, 14 మరియు 18 క్రింద, ముందు పేర్కొనబడిన 2013 నిబంధనలతో చదువబడే విధంగా మరియు 28వ ఏప్రిల్ 2025 సోమవారం నిర్వర్తించబడిన అసాధారణ జనరల్ సమావేశంలో పాస్ అయిన ప్రత్యేక తీర్మానం యొక్క నిబంధనల ప్రకారం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుచేసే కోర్కెకలిగి, కంపెనీని అటువంటి మార్పు పొందే ఫలితానికి దరఖాస్తు పెట్టుకోవటానికి ఉద్దేశిస్తోంది.

ఆ ప్రతిపాదిత మార్పు/స్టేటస్ వలన తమ ఆసక్తి ప్రభావితంకాగల ఏ వ్యక్తి అయినా అతని అభ్యంతరాలను అందించవచ్చు లేదా అందించటానికి కారణం కావచ్చు లేదా వారి ఆసక్తి యొక్క స్వభావాన్ని తెలియచేసే అఫిడవిట్ మద్దతుతో వారి అభ్యంతరాలను వ్యతిరేకించుటానికి ఆధారాలతో సహా రీజినల్ డైరక్టర్ వారికి సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068 తెలంగాణకు ఈ ప్రకటన యొక్క తేదీ నుండి (పద్నాలుగు) 14 రోజుల లోపుగా కంపెనీకి దాని క్రింద పేర్కొనబడిన నమోదిత కార్యాలయం వద్దకు ఒక కాపీతో రిజిస్టర్ పోస్ట్ ద్వారా లేదా పంపించవచ్చును. సర్వే నం.1043 మరియు సర్వే నం. 1048, ఫస్ట్ ఫ్లోర్, NSL సెంట్రమ్ మాల్, సైట్ నం: ఫేజ్ I & II, KPHB కాలనీ, కూకట్‌పల్లి, తిరుమలగిరి, హైదరాబాద్-500072, తెలంగాణ, ఇండియా.

BSCPL బొరంగ్ టోల్‌వే లిమిటెడ్
సం/-
పవనీత్ సింగ్ సేథీ
(డైరక్టర్)
DIN : 07919519
తేదీ: 06.05.2025
ప్రదేశం : హైదరాబాద్

# నెలలతరబడి తీర్పులు పెండింగ్‌పై సుప్రీం అసహనం



**న్యూఢిల్లీ, మే 5:** రిజర్వులో ఉంచిన తీర్పుల ప్రకటనలో నెలల తరబడి జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్ లో ఉన్న తీర్పులపై నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని అన్ని హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సోమవారం ఝార్ఖండ్‌కు చెందిన నలుగురు జీవిత ఖైదీల పిటిషన్‌ను విచారించిన సమయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 67 క్రిమినల్ కేసుల్లో తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత ప్రకటించకపోవడం పట్ల ఝార్ఖండ్ హైకోర్టుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2022లో ఝార్ఖండ్ హైకోర్టు తమ క్రిమినల్ అప్పీళ్లపై తీర్పు రిజర్వ్ చేసిం దని, కానీ ప్రకటించలేదని నలుగురు జీవిత ఖైదీలు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఉదయం విచారణ చేపట్టింది. ఈ పరిణామంపై తీవ్రమైన అసహనం వ్యక్తం చేసింది. ఆ అంశంపై కొన్ని మార్గదర్శకాలను చట్టబద్ధం చేస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం వెల్లడించింది. 2025 జనవరి 31వ తేదీ లేదా అంతకుముందు వరకు తీర్పు రిజర్వ్ అయినప్పటికీ ప్రకటించని క్రిమినల్ కేసుల తోపాటు ఇంకా తీర్పు కోసం వేచి ఉన్న అన్ని కేసులకు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలి. అందులో క్రిమినల్, సివిల్ విషయాలు విడిగా ఉండాలి. అది సింగిల్ లేదా డివిజన్ బెంచ్ అనే విషయం అయినా క్లారిటీగా ఉండాలి అంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఝార్ఖండ్ హైకోర్టు నివేదికను పరిశీలించిన తర్వాత సుప్రీంకోర్టు ఆ ఆదేశాలను జారీ చేసింది. 2022 జనవరి నుంచి 2024 డిసెంబర్ వరకు డివిజన్ బెంచ్ విచారించిన 56 క్రిమినల్ కేసుల్లో రిజర్వ్ అయినా తీర్పు ప్రకటించలేదని నివేదికలో హైకోర్టు పేర్కొంది. అంతకుముందు 11 క్రిమినల్ కేసుల్లో తీర్పు ప్రకటించలేదని తెలిపింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో కూడా సకాలంలో తీర్పులు ప్రకటించకపోవడంపై హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొంతకాలం క్రితం, అనిల్ రాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో జోక్యం చేసుకుంది.

# జైళ్లు టార్గెట్‌గా మరో ఉగ్రదాడికి కుట్ర

## జమ్ము కాశ్మీర్‌లో జైళ్ల భద్రత పెంపు



**శ్రీనగర్, మే 5:** జమ్ముకశ్మీర్‌లో మరోభారీ ఉగ్రదాడి జరిగే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు భద్రతా బలగాలను అప్రమత్తం చేశాయి. ఈసారి ముష్కరులు జైళ్లను లక్ష్యంగా చేసుకోనున్నట్లు తెలిసింది. జమ్ముకశ్మీర్ జైళ్లలో ఉన్న కీలక ఉగ్రవాద నాయకులను విడిపించేందుకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిఘా వర్గాల హెచ్చరికలతో శ్రీనగర్ సెంట్రల్ జైల్, కోట్ బాల్వాల్ జైల్, జమ్ములోని జైళ్లకు భారీ ఎత్తున భద్రత కల్పించారు. పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తులో భాగంగా చాలా మంది స్లీపర్ సెల్స్, ఓవర్ గ్రౌండ్ వర్కర్లను తీసుకొచ్చి ఈ జైళ్లలో ఉంచారు. వీరితోపాటు సైనిక వాహనంపై దాడికేసులో నిందితులైన నిస్సార్, ముష్తాక్ సహచరులను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ప్రశ్నిస్తోంది. ఈనేపథ్యంలో జైళ్లపై దాడి జరగొచ్చనే సమాచారం నిఘా వర్గాలకు సమాచారం అందింది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) డీజీ శ్రీనగర్‌లో ఉన్నతాధికారులతో ఇందుకోసమే సమావేశమైనట్లు సమాచారం. 2023నుంచి జమ్ముకశ్మీర్‌లో జైళ్ల భద్రతను సీఐఎస్ఎఫ్ జవాన్లే చూసుకుంటున్నారు. ఇదే సమయంలో జమ్ము కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో సోమవారం భద్రతా దళాలు ముష్కరులు పన్నిన కుట్రను ఛేదించాయి. సైనిక బలగాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఉగ్రవాదులు దాచిన కమ్యూనికేషన్ పరికరాలు, ఐదు ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ స్థావరం సురాన్ కోట్ ప్రాంతానికి అత్యంత సమీపంలోనే ఉంది. భద్రతా దళాలు, జమ్ముకశ్మీర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లోనే ఈ స్థావరాన్ని గుర్తించి, ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తున్న పాకిస్థాన్ సరిహద్దుల్లో కవ్వింపులు కొనసాగిస్తూనే ఉంది. గత 11 రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు జరుపుతున్న పాక్, మే 4,5 తేదీల్లో అర్ధరాత్రి దాటినతర్వాత కాల్పులకు దిగారు. పలు చెక్‌పోస్టుల వద్ద చిన్న ఆయుధాలతో పాక్ రేంజర్లు కాల్పులు జరిపినట్లు భారత సైన్యం తెలిపింది. కుప్వారా, బారాముల్లా, పూంఛ్, రాజౌరి, నౌషెరా, సుందర్బని, అఖ్నూర్ సెక్టార్లలో కాల్పులు జరిగాయని వెల్లడించింది. పాక్ రేంజర్ల కాల్పులకు తగిన రీతిలో భారత్ బదులిచ్చినట్లు సైనిక వర్గాలు తెలిపాయి.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన (పత్రికా ప్రకటన)

TGSPDCL వారు (a) 34 చ.మిమీ AAA కండక్టర్ (b) ACSR పాంథర్ కండక్టర్ (c) 1CX120 చ.మిమీ LT XLPE కేబుల్ సేకరించుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం పై ఫ్లోట్ టెండరు కోరబడుచున్నది. పై ప్రతి ఐటమ్ యొక్క తదుపరి వివరాలకు దయచేసి దర్శించండి: www.tgsouthernpower.org www.tender.telangana.gov.in ఫోన్ నం: 040-23431360, 1033, 1035, 1026.

సం/-. చీఫ్ ఇంజనీర్ (P&MM).
DIPR.NO. 1356-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 05.05.2025

पावरग्रिड POWERGRID

ప్రకటన

1. 2019-24 కొరకు ప్రసార టారిఫ్ యొక్క వాస్తవిక ఆదాయ వ్యయాల సమీక్ష కొరకు పిటిషన్ మరియు 2024-29 టారిఫ్ బ్లాక్‌కు ప్రసార టారిఫ్ నిర్ణయం కోసం. పిటిషన్-1: సదరన్ రీజియన్‌లో టాల్చర్ II ప్రాజెక్ట్‌తో అనుబంధంగల ప్రసార విధానం మరియు పిటిషన్-2: సదరన్ రీజియన్‌లో XVII-పటిష్టపరిచే విధానంతో అనుబంధం కలిగిన ప్రసార విధానం.
2. పైన పేర్కొన్న ప్రసార విధానం వలన లబ్దిదారులు: (a) TANGEDCO (b) TSNPDCL (c) KSEB (d) TSSPDCL (e) గోవా యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (f) పుదుచ్చేరి యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (g) APEDCL (h) APSPDCL (i) CESC (j) MESCOM (k) BESCOM (l) GESCOM (m) HESCOM (n) APCPDCL
3. టారిఫ్ వివరాలు:

a) 2019-24 బ్లాక్ (రూ.లక్షల్లో)

| అసెట్ వివరం | DOCO / ECOD | 31.03.2024 నాటికి పూర్తి చేయడానికి ధర | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | 2023-24 |
|---|---|---|---|---|---|---|---|
| | | | ట్రూయింగ్ అప్‌పై ఆధారపడిన సవరించబడిన AFC | | | | |
| కంబైన్డ్ అసెట్-I | 01.03.2003 | 261045.38 | 18419.60 | 18298.70 | 18196.10 | 18136.80 | 18131.02 |
| కంబైన్డ్ అసెట్-II | 01.06.2023 | 39370.47 | 4038.17 | 4049.11 | 4061.36 | 4166.58 | 4091.76 |
| కంబైన్డ్ అసెట్ | 27.11.2025 | 142889.79 | 19033.65 | 17783.54 | 17328.67 | 19057.60 | 20139.83 |

b) 2024-29 బ్లాక్ (రూ.లక్షల్లో)

| అసెట్ వివరం | 31.03.2029 నాటికి పూర్తి చేయడానికి ధర | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
|---|---|---|---|---|---|---|
| | | AFC | | | | |
| కంబైన్డ్ అసెట్-I | 321622.58 | 16854.08 | 17718.79 | 20419.80 | 27210.37 | 32181.41 |
| కంబైన్డ్ అసెట్-II | 47490.79 | 3617.31 | 3654.17 | 3694.12 | 3748.65 | 4889.05 |
| కంబైన్డ్ అసెట్ | 143448.67 | 19370.43 | 18927.34 | 18413.96 | 17842.50 | 11944.31 |

4. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ కొరకు తయారు చేయబడిన దరఖాస్తు యొక్క ఒక కాపీ, దరఖాస్తుదారుని వెబ్‌సైట్ పై www.powergrid.in వద్ద ఉంచబడినది.
5. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ ప్రతిపాదనలపై దరఖాస్తులోని ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే ఏ వ్యక్తి అయినా, లబ్దిదారుడు అయినా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 6వ, 7వ & 8వ అంతస్తులు, టవర్ బి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ యొక్క కార్యాలయము ఉన్న ఇతర చిరునామాకు దరఖాస్తుదారునికి ఒక కాపీతో దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామా వద్దకు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపుగా పంపవలెను.

ప్రదేశం: గురుగ్రామ్ సం/-
తేదీ: 02.05.2025 CGM (కమర్షియల్/RC)

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ ఎంటర్‌ప్రైజెస్)
రిజిస్టర్డ్ కార్యాలయం: B-9, కుతబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయ్, న్యూఢిల్లీ-110016
కార్పొరేట్ కార్యాలయం: సౌదామిని, ప్లాట్ నం.2, సెక్టార్-29, గురుగ్రామ్, హర్యానా-122001
వెబ్‌సైట్: www.powergrid.in, CIN: L 40101 DL 1989 GOI 038121
ఒక మహారత్న, PSU

FORM No.3
[See Regulation15 (1)(a)]
BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD - II
Triveni Complex, Abids, Hyderabad - 500001
AT : HYDERABAD
Case No OA 192/2025

BETWEEN ;
AXIS BANK LTD
CORPORATE BANKING BRANCH APPLICANT
AND
M/s SUPREME BATTERIES AND OTHERS DEFENDANTS
To
1. M/s Supreme Batteries Private Limited
Rep. by its Managing Director, Mr Anuj Agarwal, Plot No 44/A, Road No 9, 1st Floor, SEIE, Kattedan, Hyderabad
2. Mr Vimal Kumar Aggarwal
(Since Deceased and now represented by legal heirs
Mr Anuj Aggarwal S/o Late Vimal Kumar Aggarwal,
Villa No 93, Villa Scapes, Survey No 28, Gandipet Village, RR District, Hyderabad-75
ALSO AT
Plot 7 & 8, Whisper Valley, Raidurga, Near Padamalaya Studio, Golconda, Hyderabad, Telangana - 500008
3. Mr Vimal Kumar Aggarwal (Since Deceased and now represented by legal heirs
Smt. Indu Aggarwal W/o Late Vimal Kumar Aggarwal
Plot 7 & 8, Whisper Valley, Raidurga, Near Padamalaya Studio, Golconda, Hyderabad, Telangana - 500008
4. Mr Vimal Kumar Aggarwal (Since Deceased and now represented by legal heirs
Smt Geethika Shah D/o Late Vimal Kumar Aggarwal & W/o Mr Sudhanshu Shah,
H No 5-9-35/3/A, Basheerbagh, Himayath Nagar, LIC Division, Hyderabad-500063
5. Mr Anuj Aggarwal S/o Late Vimal Kumar Aggarwal
Villa No 93, Villa Scapes, Survey No 28, Gandipet Village, RR District, Hyderabad-75
ALSO AT Plot 7 & 8, Whisper Valley, Raidurga, Near Padamalaya Studio, Golconda, Hyderabad, Telangana - 500008
6. Smt. Indu Aggarwal W/o Late Vimal Kumar Aggarwal
Plot 7 & 8, Whisper Valley, Raidurga, Near Padamalaya Studio, Golconda, Hyderabad, Telangana - 500008
7. Smt Geethika Shah D/o Late Vimal Kumar Aggarwal & W/o Mr Sudhanshu Shah,
H No 5-9-35/3/A, Basheerbagh, Himayath Nagar, LIC Division, Hyderabad - 500063
8. Mr Ajay Kumar Goyal S/o Mr Ramkishan Goyal
Plot No 4-3-537 to 538, Flat No 405, Sri Krishna Ashray, Hanuman Tekdi, Sultan Bazaar, Hyderabad-01
9. Mr Anuj Aggarwal S/o Late Vimal Kumar Aggarwal
Villa No 93, Villa Scapes, Survey No 28, Gandipet Village, RR District, Hyderabad-75
ALSO AT Plot 7 & 8, Whisper Valley, Raidurga, Near Padamalaya Studio, Golconda, Hyderabad, Telangana - 500008
10. Smt Swetha Aggarwal W/o Mr Anuj Agwarwal
Plot 7 & 8, Whisper Valley, Raidurga, Near Padamalaya Studio, Golconda, Hyderabad, Telangana - 500008

SUMMONS By Way Of Publication
Whereas the OA No 192 OF 2025 is listed before the Hon'ble Presiding Officer 22-04-2025
Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 43,76,22,154.48 Ps In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under:-
i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) you shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar on 10-06-2025 at 10:30 A.M failing which the application shall be heard and decided in your absence.
GIVEN UNDER MY HAND AND THE SEAL OF THIS TRIBUNAL ON THIS THE 25TH DAY OF APRIL, 2025.

Sd/-
Ms. Sangeeta Jaiswal., B.Sc., LLM
Advocate,
12-8-170, Mettuguda Secunderabad
Mob.: +91 98496 06329

SEAL

Sd/-
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II
Triveni Complex, Abids, Hyderabad - 500001

# దేశ ఆర్థికాభివృద్ధికి రైతు వెన్నెముక

## బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

**నందిగామ, మే 5, ప్రభాతవార్త:** దేశఆర్థిక అభివృద్ధికి రైతే వెన్నెముక అని, మారుతున్న నేటి ఆధునిక ప్రపంచంలో బయోచార్ కోర్ సేంద్రియ విధానం రైతులకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండలం కన్హా శాంతివనంలో బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ కేంద్రాన్ని కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి ప్రారంభించారు. బయోచార్ కోల్ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూ రుతుందని, దీనితోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించిన వారమవుతామని అన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ కన్హా శాంతివనంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ డి పాటిల్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు డి శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిలు డికె అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, స్థానిక బిజెపి, కాంగ్రెస్ నాయ కులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కొమ్ము కృష్ణ, ఎఎంసి డైరెక్టర్ సి నర్సింలు, మంకాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఆర్‌టిసి ఆస్పత్రిలో డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులు

## మూడు విభాగాల్లో సీట్ల మంజూరు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) అధ్వర్యంలో తార్నాకలో ఆర్‌టిసి ఉద్యోగులు, కార్మికుల కోసం ఆసుపత్రి కొనసాగుతోంది. తార్నాకలో కొనసాగుతున్న ఆసుపత్రిలో డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకి అనుమతులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ తార్నాకలోని టిజిఎస్‌ఆర్‌టిసి ఆసుపత్రిలో డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ (డిఎన్‌బి) పిజి మెడికల్ కోర్సులకు అనుమతి లభించింది. మూడు విభాగాల్లో ఏడు సీట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్‌బీఈఎంఎస్) మంజూరు చేసింది. డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకు అనుమతి కోరుతూ ఎన్‌బీఈఎంఎస్‌కు టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం దరఖాస్తు చేసింది. సంస్థలోని ఉద్యోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రిలో పిజి మెడికల్ కోర్సులకు అక్రిడిటేషన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. దరఖాస్తును సమగ్రంగా పరిశీలించిన ఎన్‌బీఈఎంఎస్.. జనరల్ మెడిసిన్‌లో 3 సీట్లను, జనరల్ సర్జరీలో 2 సీట్లను, ఆర్థోపెడిక్ సర్జరీలో 2 సీట్లను మంజూరు చేసింది. 3 సంవత్సరాల పిజి కోర్సులకు నీట్ ఆధారంగా, 2 సంవత్సవాల డిప్లొమా కోర్సులకు డీఎన్‌బీపీడీసీఈటీ ద్వారా ప్రవేశాలు జరుగుతాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ కోర్సులు ప్రారంభం కానున్నాయి. తార్నాక ఆసుపత్రిలో డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకు అనుమతి లభించడంపై టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. డిఎన్‌బి పిజి కోర్సులకు అనుమతి లభించడంతో .. ఆసుపత్రిలో వైద్య సేవలు మరింతగా బలోపేతమవుతాయని సంస్థ ఎండి విసి సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కోర్సుల వల్ల నాణ్యమైన వైద్యులు ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేస్తారని, ఇది ఆర్‌టిసి ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. సిబ్బందికి మెరుగైన వైద్యం అందించేందుకు తార్నాక ఆస్పతిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా ఆర్‌టిసి యాజమాన్యం తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలను అందించి సంపూర్ణ ఆరోగ్య ఆర్‌టిసిగా మార్చేందుకు యాజమాన్యం కృతనిశ్చయంతో ఉందన్నారు. డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకు అనుమతి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, మాజీ ఓఎస్‌డీ డాక్టర్ సైదిరెడ్డి.. డాక్టర్లు సుస్మిత, ప్రమోద్ కుమార్, ప్రదీప్ కుమార్, రాజ్ కుమార్‌లను టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో సోమవారం ఆర్‌టిసి ఉన్నతాధికారులతో కలిసి ఎండి విసి సజ్జనార్ సన్మానించారు. కార్యక్రమంలో ఈడీ మునిశేఖర్, సీపీఎం ఉషాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి అక్రమాల్లో ఏడుగురు కార్యదర్శుల సస్పెన్షన్

## 120 మంది ఉద్యోగులకు నోటీసులు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** పత్తి కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో పలువురు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఉద్యోగులు ఠారెత్తుతున్నారు. ఈ కుంభకోణానికి సంబంధించి వరంగల్ వ్యవసాయ మార్కెట్, జనగామ, చిన్నకోడూరు, చెన్నూర్, భద్రాచలం, పెద్దపల్లి, ఆదిలాబాద్ కు చెందిన ఏడుగురు వ్యవసాయ మార్కెటింగ్ కార్యదర్శులు సస్పెండయ్యారు. అలాగే మరో 120 మంది కింది స్థాయి సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం పత్తి కొనుగోళ్ల అక్రమాలపై విచారణను వేగవంతం చేయడంతో మరి కొందరు అక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది. కాగా రైతులకు తెలియకుండా నకిలీ పత్రాలతో పత్తి అమ్మకాలు చేసి అక్రమాలకు పాల్పడిన విషయమై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. పత్తి సాగు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయటంతో పాటు, నకిలీ టీఆర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ పుస్తకాలు ముద్రించి జిన్నింగ్ మిల్లర్లకు అప్పజెప్పటం, ఒక మండలంలో పనిచేస్తూ మరో మండలానికి చెందిన రైతుల పేరిట ధ్రువపత్రాలు ఇవ్వడం వంటి పలు అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఈ అవినీతి అక్రమాల్లో కొందరు మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ఏఈవోలు, ఏవోల పాత్ర ఉన్నట్లు బయటపడింది. వ్యవసాయ శాఖ జారీ చేసిన వేలాది సాగు ధ్రువీకరణ పత్రాలతో రైతుల నుంచి తక్కువ ధరకు పత్తి కొని, కనీస మద్దతు ధరకు సీసీఐకు అమ్మి అక్రమార్కులు లాభపడ్డారు. ఆదిలాబాద్, కొత్తగూడెం తదితర జిల్లాలో పత్తి సాగు చేసిన విస్తీర్ణానికి మించి విక్రయాలు జరిగాయి.

# 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల రాతపరీక్ష ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రాతపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్ష ఫలితాలను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం విడుదల చేసింది. నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు 42,244 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 40,423 మంది రాతపరీక్షకు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థుల మార్కుల వివరాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో సోమవారం అప్‌లోడ్ చేశారు. మెడికల్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో మార్కులను అందుబాటులో ఉంచామని, అభ్యర్థులు తమ మార్కుల వివరాలను చెక్ చేసుకోవాలని బోర్డు సోమవారం ప్రకటనలో తెలిపింది. త్వరలోనే ప్రొవిజనల్ మెరిట్‌లిస్టును విడుదల చేస్తామని మెడికల్ బోర్డు ప్రకటించింది.

# సబ్‌రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## టిఎన్‌జిఒ కేంద్ర సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట్ సబ్‌రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టిఎన్‌జిఒ కేంద్ర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విధినిర్వహణలో ఉన్నా పెద్దఅంబర్‌పేట్ సబ్‌రిజిస్ట్రార్ ఎల్ రవీందర్‌పై సోమవారం శ్రీనివాస్‌యాదవ్ అనే వ్యక్తి దుర్భాషలాడుతూ దాడిచేసి అగౌరవపరిచిన ఘటనను సంఘం తీవ్రంగా ఖండించింది. అతనికి అభ్యంతరాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి కానీ దాడి చేయడం హేయమైన చర్య అని టిఎన్‌జిఒ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్‌ఎం హుస్సేని ముజీబ్ మండిపడ్డారు. సబ్‌రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ వెంకటరాజేశ్‌కు వినతిపత్రం సమర్పించినట్లు టిఎన్‌జిఒ నేతలు తెలిపారు. మంగళవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)ని కూడా కలిసి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్‌చేసి చర్యలు తీసుకోవాలని టిఎన్‌జిఒ నేతలు డిమాండ్ చేశారు.

# రైతుల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వ ప్రోత్సాహం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## పాల్గొన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూరు, మే 5, ప్రభాతవార్త:** రైతులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభాపతి, వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ, అన్నం పెట్టే అన్నదాతలకు కాపాడుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పించాలని వారు తెలిపారు. రైతులకు నాణ్యమైన వంగడాల ు అందించినట్లయితే నష్టాల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలపైనే ఆధారపడి ఉంటారని, రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు చేస్తూ పంట మార్పిడి వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలని, యూరియా, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని వారు సూచించారు. రైతులు ఉద్యానవన పంటల ు వేసే విధంగా ప్రోత్స హించాలని అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటిక ు గుణంగా పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పంట బీమా ను వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికీ రైతు బీమా, రైతు భరోసా కింద 33 వేల కోట్ల నిధుల ు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ, ధరణి వల్ల లక్షల మంది భూమి హక్కు ను కోల్పోయారని, ఎన్నికల సమయంలో ధరణి స్థానంలో సమగ్ర రెవె న్యూ చట్టం తీసుక ువస్తామన్న మాట నిలబెట్టుకొని భూభారతి చట్టం ద్వారా భూమి హక్కులు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వాయిస్ ఛాన్సర్ జానయ్య, అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మోహన్ రెడ్డి, రైతు సంక్షేమ కమిటీ సభ్యులు భూమి సునీల్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో ఎరువుల ఉత్పత్తికి బ్రేక్

## నేటి నుండి 40 రోజులపాటు మరమ్మతులు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతాంగానికి యూరియాను అందించే రామగుండం ఎరువుల కర్మాగారం ఈ నెల 6వ తేది నుంచి ఉత్పత్తి నిలిపివేస్తోంది. వార్షిక మరమ్మతుల కార ణంగా ప్లాంట్‌ను షట్‌డౌన్ చేస్తున్నారు. ఏప్రిల్ నెలలోనే షట్‌డౌన్ చేయాల్సి ఉండగా ఉత్పత్తి అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని ఇప్పటి వరకూ పొడిగించారు. ప్లాంట్‌లో కీలకమైన హీట్ ట్రాన్స్ ఫర్ రిఫార్మర్ (హెచ్‌టీఆర్), అమ్మోనియా పైప్‌లైన్లు, ఇతర యంత్రాల మరమ్మతులు చేయనున్నారు. ఈ మరమ్మతు పనులను హెచ్‌టీఆర్‌కు సంబంధించి గోద్రేజ్ సంస్థ నిర్వహించ నుంది. సుమారు 30 నుంచి 40రోజుల పాటు ఈ మరమ్మతులు జరుగనున్నాయి. జూన్ 6 నుంచి 15వ తేదీలోగా ప్లాంట్‌లో తిరిగి ఉత్పత్తి దశలోకి వచ్చే అవకాశం ఉనట్లు ప్లాంటు అధికవర్గాలు వెల్లడించాయి. వర్షాకాల సీజన్ ప్రారంభ సమయానికి కానీ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. కాగా గతేడాది రామగుండం ఎరువుల కర్మాగారంలో 11.94లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగితే రాష్ట్రానికే 4.68లక్షల టన్నులు సరఫరా చేసింది. మిగతా యూరియాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేశారు. రామగుండం షట్‌డౌన్‌తో ఉత్పత్తి నిలిపి వేయడంతో వ్యవసాయశాఖలో కొంత టెన్షన్ మొదలైంది. సాధారణంగా ఏప్రిల్‌లో షట్‌డౌన్ చేసుకున్నా మే మాసంలో ఉత్పత్తి జరుగుతుంది కనుక వర్షాకాల సీజన్‌కు యూరియా అందుతుంది. ఈసారి మేలో షట్‌డౌన్ చేశారు.

## అర్హతలతో సంబంధం లేకుండా పూర్వ వీఆర్‌ఎ, వీఆర్‌ఓలకు

# జిపిఓలుగా అవకాశం కల్పించాలి

## ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన టిజిఆర్‌ఎస్‌ఎ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** అర్హతలతో సంబంధం లేకుండా.. పూర్వ వీఆర్‌ఎ, వీఆర్‌ఓలకు జిపిఓలుగా అవకాశం కల్పించాలని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసి యేషన్(టిజిఆర్‌ఎస్‌ఎ) నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టిజిఆర్‌ఎస్‌ఎ గౌరవ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి సమక్షంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.భిక్షం సోమవారం రెవెన్యూ ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. రెవెన్యూ విభాగంలో నేరుగా వీఆర్‌ఏలుగా నియామకమై 2018-19లలో వీఆర్‌ఓలుగా 250 మంది పదోన్నతి పొందినట్టుగా గుర్తు చేశారు. వీరంతా కూడా ప్రస్తుతం వివిధ విభాగాల్లో సేవలు అందిస్తున్నారన్నారు. వీరంతా మళ్లీ రెవెన్యూ శాఖలోకి వచ్చి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ జిపిఓల నియామకానికి సంబంధించిన జిఒలో పేర్కొన్న కొన్ని నిబంధనలు అడ్డుగా ఉన్నా యన్నారు. ఐదేళ్ల సర్వీసు అనే నిబంధన వీరికి తీవ్రఆటంకంగా మారిందని గుర్తు చేశారు. చాలామంది వీర్వోలు పదో తరగతి విద్య అర్హతతో అనేక సంవత్సరాల సేవలు అందించాంని, రెవెన్యూ శాఖలో వారి అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి వారిని రెవెన్యూ శాఖలో జిపివోలుగా అవకాశం కల్పించాలన్నారు.
పూర్వ వీఆర్‌ఏ, వీఆర్‌ఓలలో చాలామంది ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిల వరకు విద్యార్హతలను కలిగి ఉన్నారన్నారు. గతంలో వారు రెవెన్యూ శాఖలో కొనసాగిన సమయంలో విధుల్లో సమగ్ర అనుభవాన్ని కలిగి ఉన్నారన్నారు.
భూ పరిపాలనతో వారికి పరిచయం ఉండటం వలన వారికి జీపీఓలుగా అవకాశం కల్పిస్తే అంకితభావంతో పనిచేస్తూ ముఖ్యంగా భూ భారతి చట్టం వచ్చిన నేపథ్యంలో వారు సమర్ధవంతంగా పని చేస్తారన్నారు.
చాలామంది పూర్వ వీఆర్‌ఏ, వీఆర్‌ఓలు జీపీఓ పోస్టులకు వివిధ సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు. ఇలాంటి కేసులను జిల్లా కలెక్టర్, సీసీఎల్‌ఏ పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఐదు సంవత్సరాల సర్వీసు లేనప్పటికీ ఇతరత్రా అర్హత కలిగి ఉన్నవారందరికీ, పూర్వ వీఆర్‌ఓలకు జీపీఓలు చేసేందుకు కనీస విద్యార్హత పదో తరగతి చేయాలన్నారు. టీజీఆర్‌ఎస్‌ఏ వినతి పత్రంలో పేర్కొన్న అన్ని రకాల అంశాల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు.
అతి త్వరలోనే అధికారంగా ప్రకటన రానున్నట్టుగా తెలిపారు. పూర్వ వీఆర్‌ఏ, వీఆర్‌ఓలకు అర్హతలతో సంబంధం లేకుండా గ్రామ పాలన అధికారులుగా(జీపీఓ) అవకాశం కల్పించాలని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసి యేషన్(టీజీఆర్‌ఎస్‌ఏ) కోరింది.

# ఆన్‌లైన్‌లో నీరా ఉత్పత్తులు

## త్వరలో అందుబాటులోకి రానున్న వెబ్‌సైట్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** నీరా, ఇతర తాటి ఉత్పత్తుల అమ్మకాల ద్వారా కల్లు గీత వృత్తి దారులకు లబ్ధి చేకూర్చేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతంలోనే ఈ నీరా ఈ పథకం ఉన్నా.. దాని మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇంటి వద్దకే నీరా వచ్చేలా ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొ రేషన్ సంస్థ ఈకొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ర్యాపిడో, ఓలా వంటి ఈబైక్ సర్వీసెస్‌లోఈ పార్సిల్ సర్వీసుల ద్వారా వినియోగదారులు కోరుకున్న చోటుకు నీరా డెలివరీ చేయ నున్నట్టు తెలిపారు. నీరా కావల్సిన వారు 9121815883, 9666988888 నంబర్లకు కాల్ చేసి, ఎంత కావాలో చెప్పి, యూపీఐ ద్వారా నగదు విక్రయానికి సిద్ధంగా ఉన్న నీరా టిన్లుచెల్లించి, లొకేషన్ పెడితే అక్కడికే తేనీరాను పంపుతామన్నారు. గతంలో బాటిళ్లలో వీరాను సరఫరా చేయగా, ప్రస్తుతం కోక్ మాదిరిగా 250 ఎంఎల్. 500 ఎంఎల్ టిన్ల మాదిరిగా సరఫరా చేస్తామంటున్నారు. ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఈ టిన్స్ తోపాటు అవసరమైతే లీటర్ బాటిళ్లలో సరఫరా చేస్తున్నారు.
అవసరమైతే పబ్స్, రెస్టారెంట్లుకూ సరఫరా చేస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. త్వరలో తేనీరా కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను రూపొందిస్తామని, ఉప ఉత్పత్తుల అమ్మకాల చీరాతోపాటు ఇతర తాటి ఉత్ప త్తుల అమ్మకాల చేపట్టనున్నట్టు నిర్వా హకులు తెలిపారు. తాటి, ఈత బెల్లం, తాటి, ఈత సిరప్ పామ్ బూస్ట్, పామ్ గ్రా న్యూల్స్, తాటి ముంజలు, తాటి, ఈత పండ్లు, గేగులతోపాటు, ప్రత్యేకంగా తాటాకు, ఈతాకులతో తయారుచేసిన చాపలు, బుట్టలు, విసన కర్రలు, ఇంటి అలంకరణ వస్తువులను కూడా ఆన్లైన్ ద్వారా కూడా విక్రయిస్తామంటున్నారు. వీటి విక్రయంతో మరింత మంది గౌడ వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని భావిస్తున్నామంటున్నారు. తాటి ఉత్పత్తుల విక్రయానికి సోషల్ మీడి యాను ఉపయోగించుకుంటామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మద్యం అమ్మకాలకు ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని నిర్ణయం తీసకున్న విషయం తెలిసిందే.

# మంత్రులకు 10 శాతం కమీషన్లు ఇవ్వాల్సిందేనా?

## కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా తప్పదా?

## కాంగ్రెస్ కార్యకర్తలకేనా ఇందిరమ్మ ఇళ్లు?

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్




సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల మధ్య పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ వాటిని చెల్లించలేదని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, అయినప్పటికీ మంత్రులకు మాత్రం 10 శాతం కమీషన్ ఇస్తున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు.
అయినప్పటికీ వారు బిల్లులు పొందలేక గగ్గోలు పెడు తున్నారన్నారు. పోలీస్‌శాఖ, ఆర్‌టిసి ఉద్యోగులు దాచుకున్న తమ డబ్బులు తీసుకోలేని స్థితిలో ఉన్నారు. రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత అసమర్థ పాలన సాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కుదించేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు ఎక్కడుంది? అంటూ ప్రశ్నించారు. వృద్ధాప్య, దివ్యాంగులకు కొత్త పెన్షన్ల విషయం దేవుడెరుగు రాష్ట్రంలో పాత పెన్షన్లు రద్దు చేయడమే గానీ, కొత్త పెన్షన్లకు దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసినా, నిజమైన అర్హులకు ఇళ్ల ఇవ్వకుండా, కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తారని హెచ్చరిస్తున్నామన్నారు.
రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయిందని, రైతులు తీవ్ర నష్టంతో కన్నీళ్లు పెడుతున్నారన్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేంద్రం నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయన్నారు. అమృత్ నగరాల పేరిట కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. కొంపల్లి ప్రాంతంలో ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదన అందిస్తామన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను మరింత తగ్గించేందుకు కేంద్రాన్ని మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతామన్నారు.
బిసి జనాభా రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్నా, కాంగ్రెస్ ఇటీవల చేసిన కులగణనలో వారి సంఖ్యను తక్కువగా చూపించి అన్యాయం చేసిందన్నారు. దేశానికి ఓబిసిని ప్రధానమంత్రిగా అందించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులు, రైతులు, పేదల పట్ల ప్రయారిటీ లేదు. రెసిడెన్షియల్ స్కూళ్లను కిరాయికి తీసుకుని నడుపుతూ, వాటికీ కిరాయిలు చెల్లించని దౌర్భాగ్య స్థితి నెలకొందని మండిపడ్డారు.



గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు వినతిపత్రం ఇస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, బాలరాజుగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

# గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో బిసి సంఘాల భేటీ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో బిసిలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఎలాంటి సవరణలు లేకుండా యధావిధిగా ఆమోదించి రాష్ట్రపతికి పంపించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలోని బీసీ సంఘాల ప్రతినిధులు సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, అలాగే దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు జాజుల వెల్లడించారు.

గవర్నర్ గారిని కలిసిన బీసీ ప్రతినిది బృం దంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మణి మంజరిసాగర్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కక్షతోనే ఎసిబికి పట్టించారు..

## తెలంగాణ నాన్ గెజిటెడ్ సంఘం

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** వికారాబాద్ ఇఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌ను కక్షపూరితంగా ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ ఎసిబికి పట్టించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ నాన్ గెజి టెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. సోమవారం ఎక్సైజ్ భవన్‌లోని సమావేశ మందిరంలో ఎక్సైజ్ మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికారాబాద్‌లో ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయంలో పని చేసే శ్రీధర్‌కు హెడ్ కానిస్టేబుల్ టీఏ బిల్లులను మంజూరు ఫిబ్రవరిలో ఇవ్వగా ,మార్చిలో 3న హెడ్ కానిస్టేబుల్ బ్యాంక్ ఖాతాలో డబ్బులు పడ్డాయన్నారు సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌ను హెడ్ కానిస్టేబుల్ ఉద్దేశ పూర్వకంగా ఏసీబీకి ఏప్రిల్‌లో పట్టిడంపై టీఎన్జీఓస్ సంఘం నాయకులు వ్యతిరేకించారు. ఎస్‌టివో కార్యలయంలో బిల్లుల మంజూరులకు అందరు కానిస్టేబుళ్లు ఇచ్చిన రీతిలో మీరు డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు శ్రీధర్‌ను ఏసీబీకి పట్టించడం సరికాదంటున్నారు. ఎక్సైజ్ శాఖలో అందరు కలిసిమెలిసి ముందుకు సాగుతున్న తరుణంలో ఇలాంటి ఘటన ఉద్యోగులందరిలో భయాందోళనలు చోటు చేసుకున్నాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఎక్సైజ్ శాఖలోని ఇక నుంచి ఎవ్వరి టీఏ బిల్లులను మినిస్టీయల్ సీనియర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సూపరిండెంట్లు చేయమని నిర్ణయం తీసుకున్నట్లు టిఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తెలిపారు.




సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# 60 యేళ్లు పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు చేయలేదు?

## తెలంగాణలో కులగణన అంతంతమాత్రమే

## బిజెపి ఎంపి ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కులగణన చేపట్టాలని బిసి సంఘాల నేతలుగా తాము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2010లో కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి, తూతూ మంత్రంగా సర్వేచేసి వదిలి పెట్టారన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిననాటి నుంచి ఈ విషయంపై ప్రధాని మోడీని పలు మార్లు కలిసి విన్నవించామని అన్నారు. నరేంద్రమోడీ సర్కారు జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించిందని తెలిపారు. అంతేగాక దేశం కోసం, దేశ ప్రజల కోసం నరేంద్ర మోడీ సర్కారు ఇంత చేస్తుంటే ఇదంతా మా ఒత్తిడి వల్లే జరిగిందని కాంగ్రెస్ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను కాంగ్రెస్ నాయకులను ఒకటే అడుగుతున్నానని, 60 యేళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అనేకసార్లు ధర్నాలు, నిరసనలు జరిగినా కాంగ్రెస్ కులగణన సర్వే ఎందుకు చేపట్టలేదు? అని ఆర్.కృష్ణయ్య నిలదీశారు.

# అందాల పోటీల మీదున్న శ్రద్ధ సిఎం రేవంత్‌రెడ్డికి రైతు అవస్థలపై లేదు

## పంటలు నష్టపోయిన వారిని వెంటనే ఆదుకోవాలి

## మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అందాల పోటీలమీద ఉన్న శ్రద్ధ సిఎం రేవంత్‌రెడ్డికి రైతుల అవస్థలపై లేదని.. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ము మ్మాటికి ప్రభుత్వ హత్యలేనని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం పరిశీలించి రైతులను పరామర్శించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతుల మరణాలకు సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి నాగేశ్వరరావే బాధ్యులన్నారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతుల గుండెకోత వినిపించడం లేదా అని ప్రశ్నించారు. బోనస్ భారం తగ్గించేందుకు కొర్రీలు పెడుతున్నారని.. సర్కారు, మిల్లర్లు కలిసి డబుల్‌గేమ్ ఆడుతూ రైతులను నిండా ముంచుతున్నారని తెలిపారు. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.500 కోట్ల పంట బోనస్ తక్షణమే విడుదల చేయాలన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు.

# సమ్మెతో సంస్థకు, ఉద్యోగులకు తీరని నష్టం

### సమ్మె సమస్యలకు పరిష్కారం కాదు

### 2019లో సమ్మె వల్ల ఆర్‌టిసి 39 మంది ఉద్యోగులను కోల్పోయింది

### ఎస్మా చట్టం ప్రకారం ఆర్‌టిసిలో సమ్మెలు నిషేధం

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ఆర్‌టిసి సంస్థకు, ఉద్యోగులకు సమ్మె తీరని నష్టమని సమ్మె సమస్యలకు పరిష్కారం కాదని టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం ఉద్యోగులు, కార్మికులకు విజ్ఞప్తి చేసింది. గతంలో 2019లో చేసిన సమ్మె వల్ల ఆర్‌టిసి 39 మంది ఉద్యోగులను కోల్పోయిందని గుర్తు చేసింది. ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తే తప్పనిసరి పరిస్థితుల్లో ఎస్మా చట్టం అమలు చేయాల్సి వస్తుందని.. ఎస్మా చట్టం ప్రకారం ఆర్‌టిసిలో సమ్మెలు నిషేధమని పేర్కొంది. ఈ సందర్భంగా ఆర్‌టిజి యాజమాన్యం ఉద్యోగులు, కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ పత్రిక ప్రకటనను విడుదల చేసింది. క్షేత్రస్థాయిలో మీరంతా నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించడం వల్లే టీజీఎస్‌ఆర్టీసీ అభివృద్ధి పథంలో పయనిస్తోంది. మీరు సమిష్టి కృషితో పనిచేస్తూ బస్సుల్లో ప్రతి రోజు 60 లక్షల మంది ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. ఆర్టీసీ సంస్థను అన్ని తామై ముందుకు నడిపిస్తోన్న ఉద్యోగుల సంక్షేమం విషయంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడటం లేదు. సంస్థకు వచ్చే ప్రతి రూపాయిని మీ సంక్షేమం కోసం వెచ్చించడం జరుగుతోంది. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కూడా.. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 2017 పీఆర్సీని 21 శాతం ఫిట్‌మెంట్‌తో 2024 మే నెలలో యాజమాన్యం అందించింది. పెండింగ్‌లో ఉన్న 10 డీఏలను 2019 నుంచి దశలవారీగా విడుదల చేసింది. సంస్థ ఆర్థిక కష్టాల్లోనూ ఉద్యోగుల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యతను ఇస్తోంది. ఇప్పుడిప్పుడే కోలుకుంటూ అభివృద్ధి పథంలో పయనిస్తోన్న సంస్థకు, ఉద్యోగులకు సమ్మె అనేది తీరని నష్టం కలిగిస్తుంది. ఆర్టీసీ బాగుంటేనే మనమంతా సంతోషంగా ఉంటాం. సమ్మె అనేది సమస్యలకు పరిష్కారం కాదు. 2019లో జరిగిన సమ్మె వల్ల సంస్థ తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడింది. ఆ సమ్మె వల్ల ఆర్టీసీ 39 మంది ఉద్యోగులను కోల్పోయింది. సమ్మె తర్వాత వచ్చిన కరోనా వల్ల ఆర్టీసీ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. మీ సమిష్టి కృషి వల్ల అన్ని సంక్షోభాలను ఎదుర్కొని ప్రజల మన్ననలు చూరగొంటున్న ఇలాంటి పరిస్థితుల్లో సమ్మె అనేది శ్రేయస్కరం కాదు.

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం కట్టుబడి ఉంది. ఈ అంశం గురించి సీఎం రేవంత్ రెడ్డి, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. సమ్మె వల్ల సంస్థ ప్రగతితో పాటు ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుంది. తల్లి లాంటి ఆర్టీసీని కాపాడు కునేందుకు సమ్మె ఆలోచనను విరమించుకోవాలని ఆర్టీసీ సిబ్బందికి యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది.

**ఎస్మా చట్టం:** ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు నిషేధం. సంస్థ నిబంధనల మేరకు సమ్మె చట్టవ్యతిరేకమైంది. సమ్మె పేరుతో ఉద్యోగులను ఎవరైనా బెదిరించినా విధులకు ఆటంకం కలిగించిన బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మూడున్నరేళ్లుగా సంస్థ బాగు కోసం యాజమాన్యం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని ఉద్యోగులు స్వాగతించారు. వాటిని విజయవంతం కూడా చేశారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తోన్న సమయంలో సమ్మె పేరుతో చేజేతులా సంస్థ మనుగడకు, ఉద్యోగుల భవిష్యత్ కు ముప్పు వాటిల్లే విధంగా వ్యవహరించవద్దని యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది.

ఉద్యోగుల సంక్షేమం విషయంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడబోదని మరోసారి స్పష్టం చేస్తోందని ప్రకటనలో పేర్కొంది.



# ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి తలపెట్టిన కార్యాచరణకు సంపూర్ణ మద్దతు

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ తలపెట్టిన కార్యాచరణకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు బిజెపి తరపున గెలిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు. పెండింగ్ సమస్యల పరిష్కారం, పిఆర్సి సాధన లక్ష్యంగా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసి(టిజిఈజేఏసి) తలపెట్టిన ఆందోళన కార్యాచరణపై సోమవారం హైదరాబాదులోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు మల్క కొమురయ్య గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి మాట్లాడారు. టిజిఈ జేఏసీ తలపెట్టిన ఆందోళన కార్యాచరణకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. 5 డీఏలు విడుదల చేయడం, పెండింగ్ బకాయిలు చెల్లించడం, పాత పెన్షన్ పథకం పునరుద్ధరించడం, జీవో 317 సమీక్ష చేయడం వంటి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 18 నెలలుగా ప్రభుత్వ నిర్లక్ష్యంతో 13 లక్షల కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయన్నారు. ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి బిజెపి అండగా నిలుస్తుందని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.

# భూభారతిపై సందేహాలకు టోల్ ఫ్రీ నంబర్

### ఒక్క కాల్‌తో అన్ని సమస్యలకు పరిష్కారం

**హైదరాబాద్, మే 5, ప్రభాత వార్త :** తెలంగాణ ప్రభుత్వం భూముల వ్యవహారాల కోసం ధరణి స్థానంలో ఖిభూ భారతిఖి పేరుతో కొత్త పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అయితే.. ఈ పోర్టల్ మీద చాలా మందికి చాలా సందేహాలు రావడంతో వాటిని ఎలా తీర్చుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది రెవెన్యూశాఖ. దీంతో భూమి సమస్యల పరిష్కారంతో పాటు, చాలా సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను మరింత సులభతరం చేసే లక్ష్యంతో కీలకమైన మార్పులు చేసిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న ధరణి పోర్టల్‌ను పూర్తిగా మార్చేస్తూ కొత్తగా "భూ భారతి" పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నూతన పోర్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో.. భూ భారతి పోర్టల్ వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రభుత్వం తాజాగా ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. పోర్టల్‌ను వినియో గించే సమయంలో ఎదురయ్యే సమస్యలను లేదా విచారణలను ప్రభు త్వం దృష్టికి నేరుగా తీసుకువెళ్లేందుకు వీలుగా 9140293139999 నెంబర్‌ను ప్రారంభించింది. ఈ టోల్ ఫ్రీసేవలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌లో వివిధ రకాల భూ సంబంధిత సేవలను రెండు ప్రధాన విభాగాలుగా వర్గీకరించారు. ఇందులో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములజాబితా, ఈచలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారం తెలుసుకు నేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూపొందించారు. ఈ సేవలు భూ వివరాలను మరింత సులభంగా పొందేందుకు ఉపకరిస్తాయి. అంతేకాకుండా. భవిష్యత్తులో "భూమిత్ర" అనే ఒక ప్రత్యేకమైన ఆప్షన్‌ను కూడా వెబ్‌సైట్‌లో అందు బాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రస్తుతం. భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందుకోసం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలం, ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం, నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ నాలుగు మండలాల్లో ప్రస్తుతం భూముల క్రయ విక్రయాలు పూర్తిగా భూ భారతి పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు.

# వ్యాపారి హత్య కేసులో తండ్రి, కొడుకుల అరెస్ట్

**హైదరాబాద్ (చార్మినార్), మే 5 ప్రభాతవార్త :** పాతబస్తీ వట్టెపల్లిలో పాన్‌షాపు నిర్వహిస్తున్న ఓ యువకుడు హత్య కేసులో ఫలక్‌నుమా పోలీసులు సోమవారం తండ్రితో పాటు ఇద్దరు కొడుకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తమ కుటుంబంపై క్షుద్ర పూజలు చేశారని అనుమానంతో యువకుడిని హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం విలేకర్ల సమావేశంలో ఫలక్‌నుమా ఏసిపి ఎంఎ జావిద్, ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ కె. ఆదిరెడ్డితో కలిసి వెల్లడించారు. మహ్మద్‌నగర్‌కు చెందిన షేక్ అక్తర్ అలీ (72)కి భార్య, షేక్ మహ్మద్ అలీ (32), షేక్ ఉస్మాన్ (25) కుమారులున్నారు. వీరి ఇంటి ప్రక్కనే మహ్మద్ గౌస్ కుటుంబం ఉండేది. కాగా షేక్ అక్తర్ అలీ కుటుంబానికి, మహ్మద్ గౌస్ కుటుంబానికి గొడవలు జరుగుతుండటంతో 2018లో మహ్మద్ గౌస్ కుటుంబం వట్టెపల్లి ప్రాంతానికి వచ్చారు.

మహ్మద్ గౌస్ కుమారులు వట్టెపల్లిలో పాన్ షాపును నిర్వహిస్తున్నారు. కాగా మహ్మద్ గౌస్‌తో వివాదం జరిగిన పది రోజులకే షేక్ అక్తర్‌అలీ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. మరి కొద్ది రోజులకు షేక్ అక్తర్ అలీ అనారోగ్యానికి గురి అవ్వగా తర్వాత ఆయన చిన్న కొడుకు షేక్ ఉస్మాన్‌కు కూడ ఆరోగ్య సమస్యలు ప్రారంభం అయ్యాయి. తమ కుటుంబంపై మహ్మద్ గౌస్



సోమవారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న ఫలక్‌నుమా ఏసిపి ఎంఎ జావిద్

కుటుంబం క్షుద్ర పూజలు చేశారని, దీని కారణంగానే తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం దెబ్బతిన్నదని షేక్ అక్తర్ అలీ కుటుంబానికి అనుమాన కలిగింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల రెండవ తేదీ మధ్యాహ్నం పాన్‌షాపులో ఉన్న మాజిద్‌ను బయటకు పిలిచి షేక్ మహ్మద్ అలీ, షేక్ ఉస్మాన్ అలీలు కలిసి కత్తులతో దాడి చేయటంతో సంఘటన స్థలం లోనే మాజిద్ మృతి చెందాడు. కాగా మాజిద్‌ను హత్య చేసిన కేసులో ఫలక్‌నుమా పోలీసులు సోమవారం షేక్ మహ్మద్ అలీ (32), షేక్ ఉస్మాన్ అలీ (25) షేక్ అక్తర్ అలీ (72)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# సిబిఐ డైరెక్టర్ ఎంపిక కోసం మోడీ అధ్యక్షతన సమావేశం

### త్రిసభ్యకమిటీ భేటీకి ప్రతిపక్షనేత రాహుల్, సుప్రీం చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నాల హాజరు

**న్యూఢిల్లీ, మే 5:** కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)కు కొత్త డైరెక్టర్ రానున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సీబీఐ డైరెక్టర్ నియామక కమిటీ సమావేశం జరిగింది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సమావేశానికి హాజరయ్యారు. సీబీఐ డైరెక్టర్‌ని నియమించే అధికారం కేబినెట్ నియామక కమిటీకి ఉంటుంది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ సీబీఐ డైరెక్టర్ పదవికి ఒక పేరును ఆమోదిస్తుంది. ఈ కమిటీ కలిసి కూర్చుని సీబీఐ డైరెక్టర్ నియామకం కోసం పేరును చర్చించి, ఆ పేరును ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. సీబీఐ డైరెక్టర్ పదవీకాలం సాధారణంగా రెండేళ్లు ఉంటుంది. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటు ఉంది. ప్రస్తుత సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీకాలం ఈ నెల 25తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో కొత్త డైరెక్టర్‌ని నియమించేందుకు ఏసీసీ సమావేశమైంది. ప్రవీణ్ సూద్ మే 25, 2023న ప్రధాన దర్యాప్తు సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2024లో పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. ఆ తర్వాత పదవీకాలాన్ని పొడిగించారు. గతంలో ఆయన కర్నాటక డీజీపీగా పని చేశారు. ప్రవీణ్ సూద్ 1986 బ్యాచ్‌కు చెందిన కర్నాటక కేడర్ ఐపీఎస్ అధికారి. ఆయన ఐఐటీ ఢిల్లీలో విద్యనభ్యసించారు. ప్రస్తుతం ఆయన పదవీకాలం సైతం పూర్తికానుండడంతో కొత్త డైరెక్టర్ ఎంపిక కోసం ఈ సమావేశం జరు గుతున్నది. ఇందులో ఎవరి పేరును ఖరారు చేస్తారనే చర్చ జరుగుతున్నది. సమావేశం తర్వాతపహల్గాం సంఘటన అనంతరపరిస్థితులపైనా రాహుల్‌ప్రధానితో చర్చించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

# ఢిల్లీ కేపిటల్స్, సన్‌రైజర్స్ మ్యాచ్ రద్దు

### ఇరుజట్లకు చెరొకపాయింట్ కేటాయింపు

**హైదరాబాద్, మే 5:** ఐపిఎల్ 2025సీజన్‌లో 55వ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఢిల్లీకేపిటల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లమధ్య జరిగిన మ్యాచ్ కీలకంగా ఉంటుందని అందరూ భావించారు. అనుకున్నట్లుగానే ముందు బ్యాటింగ్‌చేసిన ఢిల్లీకేపిటల్స్ టీమ్‌ను ఆరెంజ్ ఆర్మీ కట్టడిచేసింది. పరుగులు ఇవ్వకుండా జాగ్రత్తగా బౌలింగ్‌చేసి ఢిల్లీ కేపిటల్స్‌ను ఇరుకున పెట్టింది. 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 133 పరుగులకే ఢిల్లీకేపిటల్స్ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తర్వాత బ్యాటింగ్ చేయాల్సి ఉన్న ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్‌కు సిద్ధం అవుతున్న తరుణంలో ఉప్పల్‌పరిసరాల్లో భారీ వర్షం కురిసింది. దీనితో ఆటను కొద్దిసేపు వాయిదావేసి పిచ్‌లను టార్పాలిన్లతో కప్పిపెట్టారు. 11 గంటలు దాటినా వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. రెండు జట్లకు చెరొక పాయింట్ కేటాయించారు. దీనితో ఢిల్లీకేపిటల్స్ ప్లేఆఫ్స్ రేసుకు కొంత సంక్లిష్టత ఏర్పడింది. ఒకదశలో వర్షం తగ్గిన తర్వాత కనీసం ఐదు ఓవర్లయినా ఆడించాలని రిఫరీ అంపైర్లు భావించారు. 11.30 గంటలవరకూ వర్షం తగ్గకపోవడంతో ఇక మ్యాచ్ అనివార్యంగా రద్దుచేయాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్లు చెలరేగిపోయారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న ఢిల్లీ కేపిటల్స్‌పై విజృంభించారు. తొలుత కెప్టెన్ ప్యాట్‌క మిన్స్ 19 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. ఉనద్కత్ డేంజరస్ కెఎల్ రాహుల్‌ను 10 పరుగులవద్దనే ఔట్‌చేసి ఢిల్లీని కష్టాల్లోకి నెట్టాడు. 62 బంతులకే ఆరువికెట్లు పడిపోవడంతో ట్రిస్టన్ స్టబ్స్ 41 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి జట్టుకు కొంత ఊతం ఇచ్చాడు. తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అశుతోష్ శర్మ 41పరుగులుచేసి ఒత్తిడిలో ఉన్నా మంచి ఆటతీరుచూపించారు. డెత్ ఓవర్లలో ఈజోడీ హైదరాబాద్ బౌలర్లను ఉతికిఆరేసింది. బౌండరీలు రాబట్టి స్కోరును 100 దాటించారు. ఏడో వికెట్‌కు 66 పరుగులుజోడించి మంచి స్కోరును అందించారు. మలింగవేసిన 20 ఓవర్ స్టబ్స్ ఫోర్ బాదడంతో ఢిల్లీ 133 పరుగులు చేయగలిగింది. ఇక ఆతర్వాతనుంచి వర్షం కురుస్తుండటంతో మ్యాచ్‌ను రద్దుచేసి రెండు జట్లకు చెరొకపాయింట్ కేటాయించారు.

# 26 రాష్ట్రాల్లో భారీవడగళ్ల వానలు, పిడుగులు

### ఐఎండి హెచ్చరికలు

**న్యూఢిల్లీ, మే 5:** దేశంలోని 26 రాష్ట్రాల్లో భారీ వర్షాలు, పిడుగులు, వడగళ్లు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. దీంతో పాటు మే 8 వరకు ఈ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇప్పటికే పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్, తూర్పు రాజస్థాన్‌కు యెల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ క్రమంలోనే దేశంలో ఏయే రాష్ట్రాల్లో ఎలాంటి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. మే 6న రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో భారీ వర్షం, గాలులు కురుస్తాయని ఐఎండి స్పష్టంచేసింది. మే 7న గుజరాత్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. మే 8న మహారాష్ట్ర, గుజరాత్‌లతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని చెప్పింది. జమ్ము కశ్మీర్, లద్దాఖ్, దక్షిణ తీర ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇంకా



దక్షిణాది రాష్ట్రాల్లో ఆశించిన మేర ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం లేదని చెప్పింది. మరోవైపు ఒడిశాలోని మయూర్‌భంజ్, కియోంజర్, బాలేశ్వర్, జిల్లాల్లో భారీ వర్షాలు, వడగళ్లు పడే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. బెంగాల్, బిహార్ నుంచి అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వివరించింది. దీంతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, తెలంగాణ, కోస్తాంధ్రకు కూడా వర్ష ప్రభావం ఉందని తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొండ ప్రాంతాలైన లాహౌల్, కిన్నౌర్‌లో హిమపాతం సంభవించే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే అలాంటి ప్రాంతాలను సందర్శించకూడదని పర్యాటకులకు సూచించింది. స్కూళ్లను సైతం మూసి ఉంచాలని ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడంతో పాటు వరదలు వచ్చాయి. ఫలితంగా చార్‌ధామ్ యాత్రికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్‌లో గడిచిన 24 గంటల్లో సుమారు గంటకు 70 నుంచి 100 కిమీ వేగంతో గాలులు వీచాయని తెలిపింది. జమ్ము కశ్మీర్ , లద్దాఖ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లో 70కిమీ వేగంతో గాలుల వచ్చాయని చెప్పింది. మరోవైపు పిడుగులు పడే అవకాశం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించింది. గాలులు, వడగళ్ల నుంచి తప్పించుకోవడానికి ఇంట్లోనే ఉండాలని తెలిపింది. ముఖ్యంగా కొండలు, వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనను విరమించుకోవాలని చెప్పింది. రైతులు సైతం పంట రక్షణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చింది. ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది.

# ఉత్తర తెలంగాణలో స్వల్ప భూకంపం

### భయంతో బయటకు పరుగులు తీసిన స్థానికులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే5:** ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో భూమి కంపించింది. సాయంత్రం సమయంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, నిర్మల్, సిద్దిపేట జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భూమిలో ప్రకంపనలు జరిగాయి. ఈ పరిణామంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని వస్తువులు కదలడం, భూమి కొద్ది సెకన్ల పాటు కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక భయంతో బయటకు పరుగులు తీశారు. సుమారు 2 నుంచి 5 సెకన్ల పాటు భూమి కంపించింది. భూకంప తీవ్రత 3.8గా నమోదైంది. కరీంనగర్ జిల్లాలో చాలా చోట్ల స్వల్ప భూప్రకంపనలు జరిగాయని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా గంగాధర, చొప్పదండి, రామడుగు మండలాల్లో రెండు సెకన్ల పాటు ప్రకంపనలు జరిగాయి. దీంతో జిల్లా ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

నిర్మల్ జిల్లాలో 2 నుంచి 5 సెకన్ల పాటు భూమి కంపించింది. కడెం, జన్నారం, ఖానాపూర్, లక్ష్మణ్‌చాందా మండలాల్లో తీవ్రత ఉంది. అటు నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్ పల్లి ,మోర్తాడ్ మండలాల్లోనూ భూమి కంపించిందని స్థానికులు తెలిపారు. పెద్దపల్లిలో సుల్తానాబాద్, సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మండలం రాజక్కపేటలోనూ భూప్రకంపనలతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. చాలాచోట్ల ప్రజలు ఉన్నపళంగా ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు.


కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రకంపనల ప్రభావం ఎక్కువగా కనిపించింది. జిల్లాలోని చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో భూమి కొన్ని క్షణాల పాటు తీవ్రంగా కంపించినట్లు స్థానికులు తెలిపారు. ఇళ్లు, భవనాలు కూడా కంపించాయని వారు చెప్పారు. కొందరు స్థానికులు రెండు సార్లు భూమి తీవ్రంగా కంపించిందని పేర్కొన్నారు.

నిర్మల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయని సమాచారం. భూమి కంపించడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు.




# 15న పోచంపల్లిని సందర్శించనున్న మిస్‌వరల్డ్ పోటీదారులు

**హైదరాబాద్, మే 5, ప్రభాత వార్త :** ఈ నెల 10 నుంచి 31 వరకు నగరంలో జరగనున్న మిస్ వర్ల్డ్ పోటీలు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న పలు సాంస్కృతిక ప్రదర్శనలో మిస్ వరల్డ్ పోటీదారులు భాగస్వాములు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2025 గ్రూప్ 2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంతో భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్‌పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించిన సంగతి తెలిసిందే. ఇది చేతిపనులు, సంస్కృతి మరియు వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టైఅండ్‌డై ప్రక్రియను స్వయంగా వీక్షించనున్నారు. నిష్ణాతులైన నేత కార్మికులతో స్వయంగా మట్లాడటమే కాకుండా హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం ఐకానిక్ టెలియా రుమల్ తయారీని స్వయం గా వీక్షించనున్నారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత మరియు సామాజికసాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన కలయికను అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయంగా పేరు సాధించడంతో ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ మరియు సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉండనుంది. చేనేత వారసత్వాన్ని, మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.




# క్షిపణి వ్యవస్థల్లో దాయాదికంటే భారత్ మిన్న

**న్యూఢిల్లీ, మే 5:** ఉగ్రమూకలను భారత్‌పై ఉసిగొల్పి అమాయకులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఇపుడు తాజాగా క్షిపణి ప్రయోగాలు చేస్తూ భారత్‌ను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. తాజాగా అబ్దాలీ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాన్ని నిర్వహించింది. సాయుధ దళాల యుద్ధ సన్నద్ధతను పరిశీలించే నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్టు చెప్పుకొచ్చింది. భారత్‌ను టార్గెట్ చేసుకునే సత్తా తమకుందని చెప్పుకుంది. మరి ఈ నేపథ్యంలో భారత్, పాక్ క్షిపణుల సామర్థ్యం ఎంతో పరిశీలిస్తే పాకిస్తాన్ కంటేమ మనమే మెరుగ్గా ఉన్నాం. పాక్ ప్రయోగించిన అబ్దాలీ క్షిపణిని హాత్ఫ్2 అని కూడా పిలుస్తారు. దీన్ని పాక్‌కు చెందిన స్పేస్ రీసెర్చ్ కమిషన్ రూపొందించింది. భూమిపై నుంచి ప్రయోగించే ఈ బాలిస్టిక్ క్షిపణి 450 కిలోమీటర్ల దూరంలోని ఉపరితల లక్ష్యాలను ఛేదించేలా రూపొందించారు. ఇందులో అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థ ఉన్నప్పటికీ అణువార్ హెడ్స్ మోసుకెళ్లే సామర్థ్యం మాత్రం లేదు. ఇక దాయాది దేశం వద్ద బాబర్ 700 కిలోమీటర్లు, ఘజ్నవీ300 కిలోమీర్లు, షాహీన్ 2750కిమీటర్లుమిసైళ్లు కూడా ఉన్నాయి. ఇక భారత్ ఇప్పటికే వివిధ లక్ష్యాలను ఛేదించగలిగేలా పలు రకాల క్షిపణులను తయారు చేసుకుంది. బ్రహోస్, అగ్ని5, నిర్భయ్, ప్రళయ్, పృథ్వీ2 మిస్సైల్స్ భారత అమ్ములపొదిలో రెడీగా ఉన్నాయి. అగ్ని5 మిస్సైల్ గరిష్ఠంగా 8 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. టన్ను బరువున్న వార్‌హెడ్‌లను దీని ద్వారా ప్రయోగించొచ్చు. భారత్ వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన దీర్ఘశ్రేణి క్షిపణిగా పేరుపొందింది. ఇక సబ్‌మెరైన్ ద్వారా ప్రయోగించగలిగే కే 4 ఎస్ఎల్‌బీఎమ్ 3500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సులువుగా ఛేదించగలదు. కే4తో అణుబాంబులు కూడా ప్రయోగిం చొచ్చు. పాక్ రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేయగలిగేలా దీన్ని రూపొందించారు. సూపర్ సానిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ధ్వనికి మూడు రెట్లు సమానమైన వేగంతో మాక్3 ప్రయాణిస్తూ శత్రుదేశ లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో ఛేదించగలదు. వెయ్యి కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలిగే నిర్భయ్‌కు శత్రుదేశ రక్షణ వ్యవస్థలను తప్పించుకునేలా మార్గమధ్యంలో తన దిశను మార్చుకుని ప్రయాణించే సామర్థం ఉంది. ఉపరితల లక్ష్యాలను ఛేదించేందుకు ఉద్దేశించిన టాక్టికల్ మిసైల్ ప్రళయ్ పరిధి 150 కిలోమీటర్లు. ఇది శత్రుదేశ నిర్మాణాలను అత్యంత ఖచ్చితత్వంతో కూల్చగలదు. ఇక వైమానికశక్తిలో కూడా భారత్ ముందు పాక్ దిగదుడుపే. భారత ఎయిర్‌ఫోర్స్ విమానాల సంఖ్య 2229 కాగా వీటిల్లో యుద్ధ విమానాల సంఖ్య 513. పాక్ యుద్ధ విమానాల సంఖ్య 328. భారత్ వద్ద రఫేల్, సుఖోయ్, మిగ్ విమానాలు ఉంటే పాక్ వద్ద జే17, ఎఫ్ 16 యుద్ధ విమానాలు ఉన్నాయి.

# సిఎం వ్యాఖ్యలపై భగ్గుమంటున్న జెఎసి

### తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘాలతో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరపాలి

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రకటించిన ఉద్యమ కార్యాచరణపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం విచారకరమని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. తక్షణమే జెఎసితో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరపాలని సంఘాలు కోరుతున్నాయి. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, తెలంగాణ గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి మధుసూదన్‌రెడ్డి, టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్యోగులు బోనసులడగట్లేదు, సంక్షేమ పథకాలు ఆపి జీతాలు పెంచమనట్లేదు. మాకు రావాల్సిన డిఎలు ప్రకటించాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇ-టి నెం. 04/SE(R&B)/KNR/2025-26, తేది: 29.04.2025
1. "కరీంనగర్ జిల్లాలో రోడ్డు భద్రత కల్పించు (RSI) పని" అంచనామొత్తం రూ.50.00 లక్షలతో R&B డిపార్ట్‌మెంట్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద పని కొరకు ఆన్‌లైన్ టెండరు కోరబడుతుంది. 2. టెండరుదారులు పెద్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https://tenders.telangana.gov.in 06.05.2025 సా.4.00గం. తర్వాత నుండి డౌన్‌లోడ్ చేసుకోనవచ్చును. టెండర్లు స్వీకరణకు చివరి తేది: 20.05.2025 మ.3.30గం. వరకు లేదా ఆలోగా.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, (R&B) సర్కిల్, కరీంనగర్.
DIPR.NO. 1366-PP/CL/ADVT/1/2025-26 తేది: 05.05.2025

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన (పత్రికా ప్రకటన)
TGSPDCL వారు (a) 34 చ.మిమీ AAA కండక్టర్ (b) ACSR పాంథర్ కండక్టర్ (c) 1CX120 చ.మిమీ LT XLPE కేబుల్ సేకరించుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం పై ఫ్లోట్ టెండరు కోరబడుచున్నది. పై ప్రతి ఐటమ్ యొక్క తదుపరి వివరాలకు దయచేసి దర్శించండి: www.tgsouthernpower.org www.tender.telangana.gov.in ఫోన్ నం: 040-23431360, 1033, 1035, 1026.
సం/-. చీఫ్ ఇంజనీర్ (P&MM).
DIPR.NO. 1356-PP/CL/ADVT/1/2025-26 తేది: 05.05.2025

# 'ఐ యామ్ గేమ్' షూటింగ్ షురూ

దుల్కర్ సల్మాన్ హీరోగా, నహాస్ హిదాయత్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మకమైన సినిమా "ఐ యామ్ గేమ్" తిరువనంతపురంలో గ్రాండ్ పూజతో షూటింగ్ ప్రారంభమైయింది. ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మానే తన స్వంత బ్యానర్ వేఫారర్ ఫిల్మ్స్ పై నిర్మిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ప్రధాన తారాగణం హాజరయ్యారు. అందులో ప్రముఖ నటులు యాంటోని వర్గీస్, తమిళ దర్శకనటుడు మిస్కిన్ ముఖ్యంగా పాల్గొన్నారు. మిస్కిన్ ఈ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రానికి కథను సజీర్ బాబ, ఇస్మాయిల్ అబుబక్కర్, బిలాల్ మొయిదు అందించారు. డైలాగ్ రైటర్స్‌గా ఆధర్ష్ సుకుమారన్, షహబాస్ రషీద్ పని చేస్తున్నారు. ఇది దుల్కర్ సల్మాన్‌కు 40వ చిత్రం కావడం విశేషం, అలాగే నహాస్ హిదాయత్ బ్లాక్‌బస్టర్ ఆర్‌డిఎక్స్ తర్వాత దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం మరో హైలెట్. యాంటోని వర్గీస్, మిస్కిన్ ఈ చిత్రంలో భాగమవుతున్నారని ప్రకటించడంతో ఇప్పటికే అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. తిరువనంతపురంలో చిత్రీకరణ మొదటి షెడ్యూల్ కొనసాగుతోంది. ఇది దుల్కర్ ఇప్పటి వరకు చేసిన మలయాళ చిత్రాలలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది. ఇందులో హైవోల్టేజ్ యాక్షన్



సన్నివేశాలు ఉండబోతున్నాయి. ప్రత్యేకంగా రూపొందించిన టైటిల్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పింది. సినిమాటోగ్రఫీ - జిమ్షి ఖలీద్, సంగీతం - జేక్స్ బిజోయ్, ఎడిటింగ్ - చమన్ చాకో, ప్రొడక్షన్ డిజైనర్ - అజయన్ చల్లిసేరీ, మేకప్ - రోనెక్స్ జేవియర్, కాస్ట్యూమ్ - మాషర్ హంస, ప్రొడక్షన్ కంట్రోలర్ - దీపక్ పరమేశ్వరన్, అసోసియేట్ డైరెక్టర్ - రోహిత్ చంద్రశేఖర్, - మాన్యు మంజిత్, లిరిక్స్, వి. తౌఫీక్ (గుడ్డు తెలుపు), పోస్టర్ డిజైన్ - టెన్ పాయింట్, సౌండ్ డిజైన్ - సింక్ సినిమా, సౌండ్ మిక్సింగ్ -కన్నన్ గణపత్.

# త్రిడీలో 'జగదేకవీరుడు అతిలోక సుందరి' రీ రిలీజ్

టాలీవుడ్ నుంచి వచ్చి అతి పెద్ద సక్సెస్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన చిత్రం జగదేకవీరుడు అతిలోక సుందరి. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిన సినిమా ఇది. 1990వ సంవత్సరం మే నెల 9వ తేదీన విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనమే. అయితే ఈ ఏడాది ఈ సినిమా 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధం చేశారు. అది కూడా 2డి అండ్ 3డి ఫార్మాట్లలో. ఈ సోషియోఫాంటసీ డ్రామాకు విజనరీ దర్శకుడు కే. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా.. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ నిర్మించారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌కి ఒక గేమ్‌చేంజర్‌గా ఆయన ఇప్పటికీ భావిస్తుంటారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడిగా శ్రీదేవి నటించి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. అమ్రిష్ పురి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామిరెడ్డి, బేబీ శాలిని, బేబీ షామ్లీ వంటి ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్రలు పోషించారు. అయితే ఈ క్లాసిక్ చిత్రాన్ని లేటెస్ట్ ప్రింట్‌తో నేటితరం ప్రేక్షకుల ముందు పెట్టాలనే సవాలుతో చిత్ర బృందం ఎంతో కష్టపడింది. మూడు సంవత్సరాల పాటు ఎన్నో చోట్ల, ఎంత వెతికినా కూడా అసలైన నెగటివ్ దొరకలేదు. చివరికి దొరికిన కాపీ కూడా చాలా దెబ్బతిని ఉంది. అయినప్పటికీ, ప్రసాద్ కార్పొరేషన్ సహకారంతో చిత్రబృందం అవిశ్రాంతంగా శ్రమించి ప్రైమ్ ఫోకస్ సాయంతో 3డీ రూపానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు. 2018లో జగదేకవీరుడు అతిలోక సుందరి నెగటివ్ రీల్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రతి మూలకు ఫోన్ చేసి, చిన్న థియేటర్లలోనూ ఉపయోగపడే రీల్ ఉందేమో అడిగి తెలుసుకుంది చిత్రబృందం. అయితే కొన్నిచోట్ల రీల్స్ పూర్తిగా డికంపోజ్ కాగా, చివరకు 2021లో విజయవాడలోని అప్పారావు అనే వ్యక్తి వద్ద ఉపయోగపడే ప్రింట్ రీల్ ఒకటి దొరికిందని చిత్ర బృందం చెబుతోంది. అదికూడా దుమ్ము దూళితో నిండిపోయి మసకబడిపోయిన స్థితిలో ఉండగా.. చిత్రయూనిట్ అంతా ఎంతో కష్టపడి పునరుద్ధరణ ప్రారంభించారట. రీల్ ఎక్కడ ఎక్కడ కట్ అయిందో అక్కడ దానికి మరమ్మతు చేసి, జాగ్రత్తగా స్కాన్ చేశారు. ఫ్రేమ్ వారీగా ఉన్న డిజిటల్ స్క్రాచెస్‌ను తొలగించారు. తర్వాత చిత్రాన్ని రెజల్యూషన్‌లో డిజిటైజ్ చేసి, అవుట్‌పుట్‌గా మార్చారు. భారతీయ సినిమాలో ఇప్పటివరకు ఎవరూ ప్రయత్నించని విధంగా, చిత్రాన్ని 3డి రూపంలోకి మార్చే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. అనేక ఏళ్ల శ్రమ, నిబద్ధతతో పునరుద్ధరించిన ఈ చిత్రాన్ని ఇప్పుడు సరికొత్తగా థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నారు. గతంలో కంటే మెరుగైన అనుభూతితో 2డి, 3డి ఫార్మాట్లలో మే 9 నుంచి మళ్లీ థియేటర్లలో మీరు ఈ జగదేకవీరుడు అతిలోక సుందరి చిత్రాన్ని ఎంజాయ్ చేయొచ్చు. సో.. మెగా ఫ్యాన్స్ అండ్ టాలీవుడ్ ఆడియన్స్ బీ రెడీ.



# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్, బన్నీ వాసు

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను కిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసి ఏషియన్ ట్రాన్స్ కేర్ రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించిన విషయం తెలిసిందే. రిహాబిలిటేషన్ కేంద్రంలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న శ్రీతేజ్‌ను సోమవారం ఉదయం నిర్మాత అల్లు అరవింద్, నిర్మాత బన్నీ వాసు పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ హాస్పిటల్‌లో ఉన్నప్పటి నుంచి అతని యోగ క్షేమాలను అల్లు అర్జున్, అల్లు అరవింద్, బన్నీ వాసు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీతేజ్ హాస్పిటల్ ఖర్చులతో పాటు, అతని కుటుంబానికి హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, మైత్రీ మూవీస్ నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచలి రవిశంకర్‌లు ఆర్థికంగా సహాయం చేసిన సంగతి తెలిసిందే. శ్రీతేజ్ మళ్లీ ఎప్పటిలానే నార్మల్ స్థితికి వచ్చి, అందరితో కలిసి స్కూల్‌కు వెళ్లే



వరకు, అలాగేభవిష్యత్‌లో అతనికి ఏఅవసరం వచ్చినా అతనికి, అతని ఫ్యామిలీకిఅండగా ఉండేందుకు అల్లుఅర్జున్ సైతం కమిటై ఉన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స మొదలు, ప్రస్తుతం రిహాబిలిటేషన్ సెంటర్‌లో ట్రీట్‌మెంట్ వరకు ఎప్పటికప్పుడు అల్లు అరవింద్, బన్నీ వాసులను పంపించి, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అల్లు అర్జున్ తెలుసుకుంటూనే ఉన్నారు.

# జూనియర్‌లతో రానా దగ్గుబాటి, 'లోకా లోకా' క్రూ సందడి

మియామి ఎఫ్1 వీకెండ్ ఈసారి ఒక దేశీ ట్విస్ట్‌తో మరింత సంచలనం రేపింది. ఇండియన్ యాక్టర్, ఎంటర్‌ప్రెన్యూర్ రానా దగ్గుబాటి, తన లోకా లోకా టకీలా టీంతో కలిసి నగరంలోని అత్యంత ఎక్స్‌క్లూజివ్ పార్టీల్లో సందడి చేస్తూ కనిపించారు. హాలీవుడ్ గ్లామర్, హిప్‌హాప్ స్టార్‌లు, ఇండియన్ స్టైల్‌లో ఈ వేడుకలో 50 సెంట్స్, ఫ్లో రిడా, ఆస్కార్ విజేత క్యూబా గూడింగ్ జూనియర్‌లు రానా, అతని టీంతో కలిసి సందడి చేశారు. ఈ జోష్ మియామి నగరమంతా చర్చగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా తన విజన్‌కి పేరుపొందిన రానా, ఈ వేడుకలో తన భాగస్వాములు అయిన ఇండియన్ మ్యూజిక్ స్టార్ అనిరుధ్, సీరియల్ ఎంటర్ ప్రెన్యూర్ శ్రీ హర్ష వడ్లమూడితో కలిసి తమ ప్రీమియమ్ టకీలా బ్రాండ్ అయిన లోకా లోకాను ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్1 మియామి గ్రాండ్ ప్రిక్స్‌కు ప్రపంచం నలుమూలల నుండి సెలబ్రిటీలు, రేసింగ్ స్టార్లు వచ్చి చేరగా, లోకా లోకా పార్టీ హైప్రొఫైల్ నెట్‌వర్కింగ్‌కి స్టేజ్‌గా నిలిచింది. ఫోటోలు, వీడియోల్లో రానా లైట్ మూడ్‌లో కనిపించగా, క్యూబా గూడింగ్ జూనియర్‌తో నవ్వులు పంచుకున్నారు, అలాగే 50 సెంట్స్‌తో బ్యాక్‌స్టేజ్‌లో కలిసాడు. ఇంతలో 50 సెంట్స్ తన సర్ప్రైజ్ పెర్ఫార్మెన్స్‌తో సందడిని మరింత పెంచాడు. ఇది ఇండియన్ ట్యాలెంట్, అమెరికన్ స్టైలుతో కలసిన ఒక స్టైలిష్ కలయికగా మారింది. ప్రపంచ లైఫ్స్టైల్ వర్గాల్లో లోకా లోకా మంచి పేరు తెచ్చుకుంటున్న తరుణంలో, రానా భారత్‌లో తన నెక్స్ట్ జెన్ బ్రాండ్ , కంటెంట్ సామ్రాజ్యాన్ని నిర్మిస్తుండగా, ఇలాంటి సందర్భాలు ఆయనను ఒక రియల్ కల్చరర్ బ్రిడ్జిగా నిలుపుతున్నాయి ఇండియన్ క్రియేటివ్ ఎనర్జీని, వ్యాపారవేత్తల ప్రతిభను గ్లోబల్ నెట్‌వర్కుల్లోకి తీసుకెళ్తున్నారు. ఎఫ్1 వీకెండ్ అంతా స్పీడ్ గురించి ఐతే రానా దగ్గుబాటి, లోకా లోకా స్టైల్ అండ్ సెలబ్రేషన్.



# 'తెరచాప' టీజర్ లాంచ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా జోయల్ జార్జ్ రచనా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం తెరచాప. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్యపాత్రలో నటిస్తూ రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, రాఖి, నాగ మహేష్, ఫిష్ వెంకట్, అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్ర పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల క్రిష్, ఎం ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. కాగా హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్లో హీరో కార్తీక్ రత్నం, హరికథ దర్శకుడు మ్యాగీ చేతుల మీదగా ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హరికథ దర్శకుడు మ్యాగి మాట్లాడుతూ, పృథ్వికి నమస్కారం. ఈ సినిమా టీం గురించి నాకు పెద్దగా తెలీదు, కానీ వీళ్ళు పెట్టిన ఎఫోర్ట్స్ నేను టీజర్‌లో చూశాను. సినిమాలో మంచి కంటెంట్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా హిట్ అవుతుందని నాకు నమ్మకం ఉంది అన్నారు. నటుడు 30 ఇయర్స్ పృధ్వి మాట్లాడుతూ, తెరచాప ఒక అద్భుతమైన సినిమా. నవీన్‌ని చూస్తుంటే తమిళ హీరో విక్రమ్ గుర్తొస్తున్నాడు. ఆయన సినిమా కోసం ఎంత కష్టపడతాడో నవీన్ కూడా అంతే కష్టపడుతున్నాడు. కచ్చితంగా ఇతను మన టాలీవుడ్‌కి విక్రమ్ లాంటి హీరో అవుతాడు. ఈ సినిమా కోసం నవీన్ చాలా కష్టపడ్డాడు. అతన్ని చాలా అభినందించాలి. రాత్రి పగలు కష్టపడ్డాడు అన్నారు. డైరెక్టర్ జోయెల్ జార్జ్ మాట్లాడుతూ, ఈ సినిమాని మంచి మాస్‌సినిమాగా తీసాం. అలాగే ఇందులో కొంచెం తమిళ నేపథ్యం ఉంటుంది. ఇందుకుసంబంధించి రిఫరెన్స్‌లు కూడా సినిమాలో మీరుచూడవచ్చు. ఈసినిమా కోసం మా నటులు, టెక్నీషియన్స్ చాలా కష్టపడ్డారు. వాళ్ళ సహకారం లేకుంటే ఈ సినిమా ఇంత అద్భుతంగా వచ్చుం దేది కాదు.





ప్రగ్యా జైస్వాల్ నయా లుక్

# 'థగ్ లైఫ్' నుంచి ఫస్ట్ సింగిల్

పాన్ ఇండియా స్థాయిలో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో థగ్ లైఫ్ ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇండియన్ సినిమాలో రెండు పవర్ హౌసెస్ ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మూడున్నర దశాబ్దాల తరువాత ఈ సినిమాతో మళ్లీ కలసి రావడం విశేషం. వీరి కాంబినేషన్ లో వచ్చిన లెజెండరీ మూవీ నాయకుడు భారత చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. అందుకే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. మాఫియా గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే ఈ కథలో ఇంటెన్స్ డ్రామా, ఎమోషన్స్‌తో నిండిన కథనాన్ని థగ్ లైఫ్ అందించబోతోంది. ఈ ఉత్సాహానికి మరింత ఊపునిచ్చే అంశం హీరో సింబు కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ పాత్ర కథకు బలాన్ని, డైనమిజాన్ని అందించనుంది. ఈ చిత్రంలో త్రిషా కృష్ణన్, సాన్యా మల్హోత్రా, అశోక్ సెల్వన్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సాంగ్ జింగుచా వెడ్డింగ్ యాంథమ్‌గా అదరగొట్టింది. రెహమాన్ తన ప్రత్యేక శైలిలో ఆధునిక బాణీలతో ఈ పాటను అద్భుతంగా మలిచారు. మంగ్లీ, శ్రీకృష్ణ, ఆశిమా మహాజన్, వైశాలి సామంత్ ప్లజెంట్ వోకల్స్‌తో పాటకు ప్రాణం పోశారు. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ పాటకి పండుగ వాతావరణాన్ని ఇచ్చాయి. ఇది శబ్దాల, నృత్యాల, సాంస్కృతిక ఉత్సవంగా నిలుస్తోంది. సాంగ్ విజువల్‌గా ఐఫీస్ట్ లా వుంది. కమల్ హాసన్ తన ప్రజెన్స్‌తో కట్టిపడేశారు, సాన్యా మల్హోత్రా ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో అద్భుతంగా మెప్పించింది. సింబు, త్రిష, ఇతర నటులు కూడా తమ ప్రజెన్స్ పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రవి కె చంద్రన్, ఎడిటింగ్: శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: శర్మిష్ట రాయ్, స్టంట్స్: అన్బరివ్ ఈ సినిమాను కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ ఆనంద్ కలిసి రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జైయింట్ మూవీస్ ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తోంది. శ్రేష్ఠ మూవీస్ (ఎన్ సుధాకర్ రెడ్డి) ద్వారా ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా విడుదలవుతుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు థగ్ లైఫ్‌ను తీసుకొస్తోంది. సినిమా జూన్ 5న విడుదల కానుంది. తారాగణం: కమల్ హాసన్, సింబు, త్రిషా కృష్ణన్, అలీ ఫజల్, అశోక్ సెల్వన్, పంకజ్ త్రిపాఠి, జోజు జార్జ్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, సాన్యా మల్హోత్రా, సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: మణిరత్నం, నిర్మాతలు: కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ ఆనంద్, బ్యానర్లు: రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, ప్రెజెంటర్: ఉదయనిధి స్టాలిన్ (రెడ్ జైయింట్ మూవీస్).



# ఎమోషనల్ మూవీ 'సింగిల్'

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు. వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. సింగిల్ మే 9న థియేటర్లలోకిరానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కార్తీక్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ సినిమాలు హారర్ యాక్షన్ టచ్‌తో ఉంటాయి కదా,.. సింగిల్ లాంటి లవ్ ఫన్ మూవీ చేయడం ఎలా అనిపించింది?**

నా ఫస్ట్ తమిళ్ సినిమా కామెడీ ఎంటర్టైనర్. ఎస్పీబీ ప్రొడ్యూస్ చేశారు. బేసిగ్గా నేను విఎఫ్ఎక్స్ సూపర్వైజర్‌ని. పోకిరి, ఒక్కడు, వర్షం, అతడు, సైనికుడు ఇలా చాలా పెద్ద తెలుగు సినిమాలకి వర్క్ చేశాను. అప్పుడే సినిమా డైరెక్షన్ పై ఆసక్తి ఏర్పడింది. సందీప్ కిషన్‌తో నిను వీడని నీడను సినిమా చేశాను.

**ఈ కథ శ్రీ విష్ణుకి ఎప్పుడు చెప్పారు?**

కోవిడ్ సమయంలో ఈ కథని శ్రీ విష్ణుకి చెప్పాను. అప్పుడాయన బ్రోచేవారెవరు చేశారు. ఆ సినిమా నాకు చాలా ఇష్టం.

**కేతిక, ఇవానా గురించి?**

ఇవానా, కేతిక ఇద్దరు అద్భుతమైన యాక్టర్స్. లవ్ టుడే సినిమా చూసినప్పుడు ఇవాళ పర్ఫార్మెన్స్ నాకు చాలా నచ్చింది ఇందులో కూడా తన పర్ఫార్మెన్స్ క్యూట్‌గా ఉంటుంది. కేతికే కూడా తన పాత్రని అద్భుతంగా చేసింది. ఈ కథలో ఇద్దరి క్యారెక్టర్స్ ఈక్వల్ గా ఉంటాయి.

**గీతా ఆర్ట్స్ గురించి?**

గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. చాలాఎంజాయ్ చేస్తూ ఈ ప్రాజెక్టుని చేశాం.



# 'శుభం' ప్రిరిలీజ్ ఈవెంట్

ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలిచిత్రం శుభం. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో విశాఖపట్నంలో ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..సమంత మాట్లాడుతూ, వైజాగ్‌కు వస్తే ప్రతీ సారి సినిమా బ్లాక్ బస్టర్ వస్తోంది. వైజాగ్‌లో అభిమానుల్ని చూసి నాకు నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది. మా డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి నేను అంతా మర్చిపోయాను. నిర్మాతగా నేను ఓ కొత్త ఆలోచనతో ఈ శుభం సినిమాను స్టార్ట్ చేశాను. కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతో ట్రా లా లా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాను. అదే నా లక్ష్యం. మే 9న ఫ్యామిలీతో కలిసి మా మూవీని చూడండి. ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి ఓ మంచి నవ్వుతో బయటకు వస్తారు అని అన్నారు. ప్రవీణ్ కండ్రేగుల మాట్లాడుతూ, శుభం సినిమా అద్భుతంగా ఉంటుంది. ఇంత వరకు తెలుగులో ఇలాంటి కంటెంట్ రాలేదు. ఇలాంటి కొత్త కంటెంట్ రావడం చాలా అరుదు. ఇలాంటి హారర్, కామెడీ జానర్‌లో చిత్రాలు రాలేదు. ఇలాంటి సినిమాలకు ఇప్పుడు బ్రాండ్ అయ్యారు. సమంత లాంటి వారు లేకపోతే మా శుభం ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదు. నన్ను నమ్మి రాజ్ అండ్ డీకే సినిమా బండి అవకాశం ఇచ్చారు. నేను వారికి ఎప్పుడూ రుణపడిఉంటాను అన్నారు. రైటర్ వసంత్ మరింగంటి మాట్లాడుతూ, సమంత వల్లే ఈ ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. సమంత వల్లే ఈ ప్రాజెక్ట్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. ప్రవీణ్‌ది చిన్న పిల్లాడి మనస్తత్వం. సినిమా పట్ల ఎక్కువ ప్యాషన్ ఉంటుంది. మేం సినిమా బండికి కలిసి పని చేశాం. రాజ్ మాకు ఎన్నో ఇన్ పుట్స్ ఇచ్చారు. సీరియల్స్‌ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారు. కానీ నాకు వాటిపై చాలా గౌరవం ఉంటుంది. అదే ఇందులో హారర్ ఫాంలో చూపించాం. కుటుంబ సమేతంగా ఈ మూవీని చూడొచ్చు. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ, మెయిల్ చిత్రం తరువాత ఒక సారి ఎయిర్ పోర్టులో రాజ్ అండ్ డీకే సర్ నన్ను గుర్తు పట్టారు. అప్పుడే శుభం చిత్రానికి నాంది పడినట్టుంది. శుభం కథ అద్భుతంగా ఉంటుంది అన్నారు. నటుడు చరణ్ మాట్లాడుతూ, వైజాగ్‌లో షూటింగ్ చేసి వెళ్లిన తరువాత చాలా బాధగా అనిపించింది. వైజాగ్‌ను వదిలి వెళ్లాలని అనిపించలేదు. ఇక్కడ షూట్ చేసిన చిత్రాలన్నీ హిట్ అవుతుంటాయి. మా కాలేజీలో సమంతకి ఓ రేంజ్ క్రేజ్ ఉండేది. సమంత అంటే నాకు చాలా అభిమానం. ఆమె చాలా కష్టపడుతుంటాం అన్నారు. శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ, సమంత చాలా డేరింగ్‌గా శుభం సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో మాతగా కనిపిస్తారు. ఈ చిత్రంతో ఎంతో మంది ఆర్టిస్టుల్ని పరిచయం చేసి మాతగా మారారు. ఇంకా ఇలాంటి చిత్రాలెన్నో నిర్మించారు. ప్రవీణ్ కండ్రేగుల చాలా మంచి వ్యక్తి. వసంత్ రైటింగ్ అద్భుతంగా ఉంటుంది. హిమాన్ సెట్స్‌లో చాలా సీరియస్‌గా ఉండేవారు. మృదుల కెమెరా వర్క్ అందరికీ నచ్చుతుంది. ఈ చిత్రంతో నాకు చాలా మంది మంచిస్నేహితులు అయ్యారు. మే 9న మా చిత్రం రాబోతోంది.



# ఎదగడానికి మార్పు అవసరం!

మనపని మనం చేసుకుపోదాం. చాలామంది ఉద్యోగినుల ధోరణి అలాగే ఉంటుంది. అనవసర వివాదాల్లో దూరతామేమో అన్న భయం ఒకటే. పని ముగించుకుంటే త్వరగా బయటపడొచ్చు అన్న ఆలోచన మరొకటి. సందేహం అడిగితే ఏమీ తెలియదు అనుకుంటారు. ప్రశ్నిస్తే పొగరుగా భావిస్తారు. ఇలా లోలోపలే బోలెడు ఊహించుకుంటారు. కానీ ఈ తీరే వారిని ఎదగకుండా ఆపుతుంది. మీదీ అనే వరసైతే బ్రాండింగ్ తప్పనిసరి అంటే మేకోవర్. దుస్తుల్నీ, హెయిర్‌స్టైల్‌ని మార్చమని కాదు.. పూర్తి ఇమేజింగ్ మార్చుకోమని అర్థం. అడగండి... ప్రమోషన్ కానీ, పైవాళ్ల మెచ్చుకోలు కానీ రానప్పుడు నిరాశ సహజమే కానీ, ఎందుకు రావట్లేదు అన్న ప్రశ్న వేసుకోవాలి. అయితే దీనికి మాత్రం సమాధానం ఉండదు. ఎందు కంటే.. ఫలానా అమ్మాయి నా గురించి చెడుగా చెప్పిందేమో, నేనెక్కడ ఎదిగి పోతానో అని వల్ల ఇలా మనమంటే పడనివారి మీదకే దృష్టి వెళ్తుంది.

వాటివల్ల ప్రయోజనం లేకపోగా వర్ణం అందుకే పనితీరు తెలిసినవారిని అడగాలి. వాళ్లయితే లోపాలు కచ్చితంగా చెబుతారు. ఉద్యోగి ఇలాగే చేస్తే ఆమెకేం సలహాలొచ్చాయో తెలుసా! పని చేస్తావు కానీ... అభిప్రాయాలు చెప్పవు ఎప్పుడూ



దీనంగా ముఖం పెట్టుకుని ఉంటావు.. నీతో పని చేయాలనిపించదు. వ్యక్తిగత శుభ్రత పాటించు.. అంటూ సలహా లొస్తాయి. అసలీ కోణాలూ మనపై ప్రభావం చూపు ఊహించగలమా? కొన్ని సార్లు చిన్న అంశాలూ పెద్ద సమస్య అవుతాయనడానికి ఇది ఉదాహరణ

కాబట్టి, ఏ మార్పు అవసరమో అడిగి తెలుసుకోవాలి. చెప్పినవన్నీ మార్చుకోవాలనేం లేదు. కానీ కొన్నింటినైనా ప్రయత్నించొచ్చు. అప్పుడు నెమ్మదిగా మీలో మార్పు మొదలవుతుంది. చుట్టుపక్కల వాళ్లూ దాన్ని గమని స్తారు. ఒక పరిశోధన ప్రకారం.. ఒక పనిని ఆడ, మగ ఇద్దరూ చేస్తున్నప్పుడు.. ఆడవాళ్ల నుంచే ఎక్కువ ఫలితం ఆశిస్తారట. మీ స్థాయి వాళ్లూ అలాగే ఆలోచిస్తుండొచ్చు. కాబట్టి, వాళ్లతోనూ మాట్లాడాలి. ఏమేం ఆశిస్తున్నారో తెలుసుకోవాలి. అయితే వాటిలో సాధ్యాసాధ్యాలు అప్పుడే చెప్పాలి. ఆడవారికి ఇంటి బాధ్యతలు అదనం. వాటిని గుర్తు చేస్తే ఈ ఆశించడం తగ్గుతుంది, అయితే ఒక్కసారి మాట్లాడి ఇబ్బందులన్నీ చెప్పడంతో సమస్య తీరుతుంది. ఎవరికి లేదు. సాధన చేయాలి. నో చెప్పాలి అదంతా నిరంతర ప్రక్రియ, అయితే ఎవరినో అనుసరించొద్దు, అనుకరించొద్దు. అయితే ఎదుటివారు చెప్పేది వినాలి.

# ఉల్లాసాన్ని ఇచ్చే నవ్వు!

నవ్వడం ఒక భోగం... నవ్వించడం ఒక యోగం.. నవ్వకపోవడం ఒక రోగం అన్నాడో మహాకవి. ఒకప్పుడు నవ్వు నాలుగు విధాలా చేటు అనేవాళ్లు, కానీ ఇప్పుడు నవ్వు నలభై విధాలా లాభం అంటున్నారు. ఇది అక్షరాలా సత్యం. సృష్టిలో ఉన్న జీవులన్నింటిలోనూ హాయిగా నవ్వగలిగే వరం ఒక్క మనిషికే మాత్రం సొంతం. మనుషుల పుట్టుకలో భాష కంటే ముందు నవ్వు వచ్చింది. కానీ నేటి యాంత్రిక జీవనంలో మనిషి నవ్వును మరిచిపోతున్నాడు. నవ్వితే హాయిగా, మనసుకు ప్రశాంతంగా ఉంటుంది. నవ్వు ఓ దివ్య ఔషదంలా పనిచేస్తుంది. నవ్వు అనేక రోగాలను దూరం చేసే మంచి టానిక్ లాంటిది. దీనికి మించిన వ్యాయామం మరొకటి లేదు. శారీరకంగానూ, మానసికంగానూ ఎంతో ఆరోగ్యాన్నిచ్చి, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేలా చేసేది నవ్వు మాత్రమే. మనం టెన్షన్‌లో ఉన్నప్పుడు మన జీవితంలో జరిగిన సంతోషకరమైన క్షణాలను గుర్తుతెచ్చుకొని నవ్వితే కొంచెం ఒత్తిడి తగ్గి.. ఉపశమనం కలుగుతుంది. ఇలా నవ్వేవాళ్లు ఎక్కువ కాలం బతుకుతారట. ఇంతటి ప్రాముఖ్యత గల నవ్వుకు ఒక రోజున కేటాయించి విశ్వవ్యాప్తం చేసింది మనదేశమే. డాక్టర్ మదన్ కటారియా ముంబైకి చెందిన వ్యక్తి. అతడు ఉదయం వాకింగ్‌కు వేళ్లే దారిలో చాలామందిని పోగేసి జోకులు చెప్పుతూ అరగంట పాటు ఎంతగానో నవ్వించారట. అప్పటి నుంచి నవ్వుల దినోత్సవంను నిర్వహించుకుంటున్నారు. నవ్వు ఒక శక్తివంతమైన ఔషధం. ఇది శరీరంలో ఆరోగ్యకరమైన శారీరక , మానసిక మార్పులకు కారణమవుతుందని వైద్యులు చెబుతారు. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కడుపుబ్బా నవ్వితే ఎన్నో రోగాలకు చెక్ పెట్టవచ్చు. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. మనకు తెలియకుండానే మనలోని నొప్పిని తగ్గిస్తుంది. ఇది ఒత్తిడి యొక్క హానికరమైన ప్రభావాల నుండి రక్షి స్తుంది. మనస్సు మరియు శరీరంలో సమతుల్యతను



పునరుద్ధరించడానికి నవ్వు కంటే వేగంగా ఏదీ పనిచేయదు. హాస్యం మంచి అనుభూతిని కలిగిస్తుంది. ఇది మనసు భారాన్ని తగ్గిస్తుంది. ఇది మీకు ఆశను ఇస్తుంది. ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. నరాలకు ఉపశమనం కలిగిస్తుంది. నవ్వు మన మెదడును నియంత్రిస్తుంది. నవ్వు కేలరీలను కరిగిస్తుంది. గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. జీవితానికి ఆనందం , ఉత్సాహాన్ని తెస్తుంది. అంతేకాకుండా నవ్వు సామాజిక పరమైన ప్రయోజనాన్ని కూడా కలిగి ఉంది. నిరంతరం నవ్వుతూ జీవించే వ్యక్తులను చాలామంది ఇష్టపడతారు. నవ్వు స్నేహితులను దగ్గర చేస్తుంది, సంబంధాలను బలపరుస్తుంది. ప్రజలను ఆకర్షిస్తుంది. సమూహ బంధాన్ని ప్రోత్సహిస్తుంది. సంఘర్షణను తగ్గించడంలో సహాయపడుతుంది. నవ్వే హక్కు మీకు పుట్టుకతోనే వచ్చిన ఒక ముఖ్యమైన మరియు సహజమైన అంశం. మరి నవ్వడానికి

అవలంబించాల్సిన సూత్రాలు ఏమిటంటే... మంచి జోక్ లేదా హాస్య కథను పంచుకోండి. సమూహంలో జీవించండి. పెంపుడు జంతువుతో ఆడుకోండి. నవ్వు యోగా తరగతికి వెళ్ళండి. ఏదైనా హాస్యాన్ని పంచే చిలిపి వెర్రి పని చేయి. ఫన్నీ సినిమా, టీవీ షో లేదా యూట్యూబ్ వీడియో చూడండి. పిల్లలతో ఆడుకోండి. సరదా కార్యకలాపాలకు సమయం కేటాయించండి. హాస్యంతో గడిపే కొంతమందిని కనుగొనండి. సోషల్ మీడియాలో ఒక ఫన్నీ చిత్రాన్ని పోస్ట్ చేయండి. ఒక ఫన్నీ పుస్తకం చదవండి. హాస్యాస్పదమైన విషయాలను గుర్తుకు తెచ్చుకోండి. ప్రతికూల విషయాలపై దృష్టి పెట్టడం మానుకోండి. విమర్శించడం మాని ఉన్న పరిస్థితులలో ఆనందాన్ని కనుగొనడానికి ప్రయత్నించండి. మనకు తెలియకుండానే నవ్వు చాలా శక్తిని ఇస్తుంది. నవ్విన తర్వాత ఎంతో ఉత్సాహంగా ఉంటాం. లైఫ్ గ్యారంటీ కాదు కావున అందరూ నవ్వండి. ఇతరులను నవ్వించండి. మీరు కలిసి నవ్వినప్పుడు సంబంధాలు ఎక్కువ కాలం ఉంటాయి. నవ్వు మన ఆరోగ్యానికి చక్కని మందు. మనం నిత్యం కుటుంబం, సమాజంలో నవ్వుతూ గడిపే ప్రయత్నం చేయాలి. లేదంటే భవిష్యత్తులో కృతిమ సంతోషం కొరకు లాఫింగ్ క్లబ్‌లను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. జీవితమనే సుడిగుండాన్ని ఈదాలంటే సమస్యలనేవి ప్రతిఒక్కరికీ సర్వసాధారణం. మనిషి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి. కానీ నిత్యం బాధతో నవ్వును దూరం చేసుకుంటూ బ్రతకవద్దు. ఇది మరింత ప్రమాదానికి దారి తీస్తుంది. మన దైనందిన జీవితంలో హాస్యం, నవ్వు భాగం కావాలి.

## ఆధ్యాత్మికం

# సకల విద్యా దాత్రి

సకల విద్యా దాత్రి దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటిక మణినిభైరక్షమాలాందధానా హస్తేనైకేన పద్మం.. అన్నారు వీణాపాణి నాలుగు చేతుల్లో ధరించే వీణ, పుస్తకం, అక్షమాల, పద్మం సైతం మనకు జ్ఞానబోధ చేయగలవు. సరస్వతి వీణ పేరు కచ్ఛపి అది సృజనాత్మకత, కళలు, భావాలు, భావోద్వేగాలకు ప్రతీక. పుస్తకాలు నాలుగు వేదాలకు సంకేతం. అవి సార్వత్రిక, దైవిక, శాశ్వత, అనువర్తనీయ జ్ఞానాలను సూచిస్తూ అడుగడుగునా మార్గనిర్దేశం చేస్తాయి. అక్షమాల లేదా స్ఫటికమాల ధ్యానాన్ని సూచిస్తుంది. స్వీయ అంతర్ద ర్శనానికి దారితీసి తద్వారా విచక్షణ కలిగిస్తుంది. అమ్మ చేతిలోని పద్మం దైవత్వాన్ని సూచి స్తుంది.

సమస్త విద్యలూ ప్రాప్తింప చేస్తుంది. అమ్మ హంసవాహిని. స్వభావరీత్యా హంస నీటిని వేరుచేసి స్వచ్ఛమైన పాలను గ్రహిస్తుంది. అలాగే బుద్ధిమంతులు చుట్టూ ఉన్న విషయాల్లోంచి మంచిని మాత్రమే గ్రహించాలి. పవిత్ర మాఘ మాసంలో శుద్ధపంచమిన అమ్మ అవతరించిందని వేదోక్తి. అందుకే ఆ రోజు తెలుపు లేదా పసుపు దుస్తులు ధరించి పూజాపీఠంపై పుస్తకాలనుంచాలి. వాటిని అమ్మగా భావించి జ్ఞానప్రాప్తికై షోడశోపచార పూజ చేయాలి. తెల్లటి పూలు, శ్రీగందంతో అర్చించి క్షీ రాన్నం, రేగుపళ్లు, చెరుకురసాలను నివేదించాలి. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూ పమే వాగ్దేవి. అందుకే అమ్మ సన్నిధిలో అక్షరా భ్యాసం చేయిస్తారు. బెంగాల్లో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహిస్తారు. మండ పంలో నెలకొల్పిన మూర్తిని నాలుగు రోజుల తర్వాత నిమజ్జనం చేస్తారు. రాబోయే వసంత రుతువుకు సూచికగా యువజనం మద నోత్సవాన్ని నిర్వ హిస్తారు.

## చెలి చిట్కా

**ఏలకులు, సోంపు, వాము కలిపి పొడిచేసి ప్రతిరోజు భోజనం తర్వాత ఒక స్పూను తీసుకుంటే అజీర్తి దరిచేరదు. ఏలకులు , అతిమధురం, ఉసిరికపొడి, తోక మిరియాలు, పంచదార బాగా కలిపి రోజుకు రెండుసార్లు ఒక స్పూను చొప్పున తీసుకుంటే దగ్గు, అతిదావాం, కడుపులో నొప్పి తగ్గిపోతుంది.**

# చలువ చేసే పాలకూర

మనదగ్గర సాధారణంగా లభించే పాలకూరకు గొప్ప చరిత్రే ఉంది. పాలకూరను అరబ్ దేశాలు స్వీకరించి ప్రపంచమంతా విస్తరింప చేశాయి. స్పెయిన్ నుండి తెచ్చుకున్న ఇంగ్లీషువాళ్లు అది స్పెయిన్ కూర అనుకుని పినాచ్ అని పిలిచారు. వసంతరుతువులో ఏ కూర దొరకకపోయినా పాలకూర దొరుకుతుంది. పాలకూరను పాలికా అని పాకశాస్త్రగ్రంథాల్లో వివరించారు. పాలకూర పేరు పాలికా, పాలిక్యాన్ని బట్టే వచ్చిందంటారు. పాలకూర ఆకుల్ని సన్నగా తరిగి కొద్దిగా నువ్వులనూనె, ఇంగువ, తాలింపుగింజలు వేసి మగ్గిస్తే కమ్మగా ఉంటుంది. పాలకూరకు చుక్కకూర జతచేసి కూడా చేసుకోవచ్చు. చింతచిగురు దొరికే కాలంలో చింతచిగురుతో కలిపి కూడా వండుకోవచ్చు. మగ్గించిన పాలకూరను అన్నంలో పొడికూరగా తినవచ్చు. పప్పులతో కలిపి పాలకూర పప్పు చేసుకోవచ్చు. పోపుదినుసులు కలిపి పచ్చడి కూడా చేసుకోవచ్చు. ప్రస్తుతం పాలక్‌రైస్ అని కూడా చేస్తున్నారు. ఉల్లి, వెల్లుల్లి, సుగంధద్రవ్యాలు కలిపి మసాలా కూరగా కూడా చేస్తున్నారు. కొంచెం కారంగా ఉండేందుకు అల్లం, మిరియాల పొడి, మిరపపొడి కలుపుకోవచ్చు. పేరుకు పాలకూరగాని పాలకు దీనికి సంబంధం లేదు. పైగా పాలక్ పన్నీర్ అని చేస్తుంటారు. ఇది శాస్త్ర విరుద్ధం. ఇది వాత కఫాలను పెంచుతుంది. కాబట్టి ఉల్లి, వెల్లుల్లి, మిరియాలు, ఇతర మసాలా ద్రవ్యాలతో కలిపి వండుకోవచ్చు. పాలకూరలో చింతపండు వాడకం ఎక్కువయితే హానికరం. పాలకూర ఆకుల్ని శుభ్రంగా కడిగి మిక్సీపట్టి పలుచగా రసంతీసి చారు కాసి



తింటే శరీరంలోని వేడి తగ్గుతుంది. పాలకూరలో ఎ విటమిన్, ఇ విటమిన్, సి విటమిన్, కాల్షియం, ఇనుము లభిస్తాయి. పోషకపదార్థాలు అధికంగా ఉన్న పాలకూరను ఎక్కువ నీళ్లతో కాకుండా తక్కువ ఉష్ణోగ్రతలో మగ్గిస్తే మంచిది. ఇనుము లభించే విషయంలో పాలకూర గోంగూర సమానమే. గోంగూర వేడి చేస్తుంది. కాని పాలకూర చలువచేసి ఉపశమనాన్ని ఇస్తుంది. ఇనుము రక్తంగా మారే ప్రక్రియ వేగవంతం కావాలంటే పాలకూరని, ఎక్కువ పీచు కలిగిన బీర, పొట్ల, సొర, బూడిదగుమ్మడి, అల్లం, ముల్లంగి లాంటి వాటితో రుచిగా చేసుకుని తినటం శ్రేయస్కరం. పాలకూరలో టమాటాను ఉడికించకుండా టమాటా రసాన్ని విడిగా కలుపుకుంటే సి విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

# చర్లపల్లి-తిరుపతి మధ్య మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 5,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ నుంచి చర్లపల్లి-తిరుపతి-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07257ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8నుంచి 29వరకు ప్రతి గురువారం సాయంత్రం 4.30గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 9.40గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ ఎక్స్‌ప్రెస్ 9నుంచి 30వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12.30గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శనివారం తెల్లవారుజామున 4.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో సనత్‌నగర్, లింగంపల్లి,వికారాబాద్, తాండూరు, సేడం, యాద్గిర్, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

# ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా పనిచేయాలి

## తెలంగాణ పౌర హక్కుల సంఘం

**సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త:** కేంద్రంలో బాధ్యతాయుతమైన కే ంద్ర హోం శాఖ మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ అటవిక న్యాయం అమలు చేసేలా వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, శాంతి చర్చలనేది ప్రజాస్వామిక్, రాజ్యంగబద్ధమైన హక్కు అని తెలంగాణ పౌర హక్కుల సంఘం నాయకులు చెప్పారు. హింస, అణిచివేత లేని సమాజం కోసం తమ సంఘం పనిచేస్తుందని,




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

ఆపెరేషన్ కగార్ పేరిట కర్రెగుట్టను వేలాది మంది పోలీసులు ముట్టడించి ఆదివాసీలను, మావోయిస్టులను హతమారు స్తున్నారని సంఘం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు మాట్లాడుతూ బండి సంజయ్ చర్చలు ఉండవ్, ఆయుధాలు విడిచి లొంగిపోతేనే చర్చలు అని ప్రకటించడం ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రకటనని చెప్పారు. కర్రెగుట్టలో జరుగుతున్న మారణకాండలో పోలీసులు సైతం చనిపోతున్నారని, హింసను ప్రేరేపిస్తే ప్రతి హింస పుట్టుక వస్తుందని సూచించారు. మావోయిస్టులతో చర్చలు చేయబోమని బండి సంజయ్ ఒక కార్యకర్తలాగా మాట్లాడుతున్నారని, ఆయన ఒక బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి మాట్లాడటం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతి చర్చలు జరపాలని మాట్లాడుతుంటే వారిని తప్పుపడుతున్నారని, అలాగే శాంతి చర్చలు జరపాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, శాంతి చర్చల కమిటీ, మావోయిస్టులు విజ్ఞప్తి చేసినప్పుడు కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు. అయినప్పటికి బండి సంజయ్ ఆలాంటి వ్యాఖ్యలు చేయడం అన్యాయమన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ఒక బలమైన న్యాయవ్యవస్థ ఉన్నప్పుడు,

ఆ వ్యవస్థను గురి ంచ కుండా ప్రభుత్వాలే నిర్మూలిస్తాం, హత్యలు చేస్తాం, సాయుధ బలగాలతో ఆదివాసీలు, ఉద్యమకారులపై వేటను కొనసా గించడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మన్నారు.

ఇప్పటికైనా కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు సురేష్‌కుమార్, జక్క బాలయ్య పాల్గొన్నారు.

# ఈదురుగాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం!

**విజయవాడ మే 05 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా 1545 ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన సరఫరా పునరుద్దరించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు. సీపీడీసీఎల్ పరిధిలో 11 కేవీ, 33 కేవీ ఫీడర్లు 611 దెబ్బతిన్నాయి. వాటిలో 602 ఫీడర్లకు సరఫరా వెంటనే పునరుద్దరించాం. ఈపీడీసీఎల్ పరిధిలో 11 కేవీ, 33 కేవీ ఫీడర్లు 919 దెబ్బతిన్నాయి. వాటిలో 875 ఫీడర్లకు సరఫరా తిరిగి ప్రారంభించాం. ఎస్పీడీసీఎల్ పరిధిలో 15 ఫీడర్లు దెబ్బతింటే వాటిలో 11 ఫీడర్లకు సరఫరా పునరుద్దరించామని పేర్కొన్నారు.

# 25 వేల కుంటల నిర్మాణం పూర్తి

## గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఎంవిఆర్ కృష్ణతేజ

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటలు ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇప్పటి వరకూ 25 వేల కుంటలను పూర్తి చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఎంవిఆర్ కృష్ణతేజ తెలిపారు. రైతుల భూముల్లో తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యధికంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4,030, అన్నమయ్య జిల్లాలో 3,067, పార్వతీపురం మన్యం జిల్లాలో 2,521 పంట కుంటల నిర్మాణాలు పూర్తి చేసి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయని తెలిపారు. వీటి నిర్మాణం వల్ల ఒక వర్షానికి 1.80 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసుకోవచ్చని పేర్కొన్నారు. 1.55 లక్షల కుంటల్లో ఒకసారి వర్షానికి దాదాపు ఒక టిఎంసి నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందన్నారు. బోరు బావులు లేని రైతులకు పంట కుంటలు వారు వేసే పంటలకు సంజీవని వంటివని తెలిపారు. వీటి చుట్టూ వేసే మట్టికట్టల మీద ఆకు కూరలు, కూరగాయలు పండించుకుని అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. దీర్ఘకాలం ఆదాయాన్ని ఇచ్చే బప్పాయి, అరటి, జామ, కరివేపాకు వంటి మొక్కలను నాటుకోవచ్చని తెలిపారు.



# రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపికైన కలెక్టర్ నాగరాణి

## మానవీయ సేవలలో అగ్రగామిగా అత్యున్నత పనితీరు

**విజయవాడ, మే 5,ప్రభాతవార్తప్రతినిధి:** మానవీయ సేవల్లో మెరుగైన పనితీరుకు గుర్తింపుగా పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక అయ్యారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యాలయం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయం వెల్లడించింది. ఇటీవల ముంచెత్తిన వరదలలో స్థానిక ప్రజానీకాన్ని ఆదుకునే ప్రయత్నంలో నాగరాణి చేసిన కృషి గుర్తింపుగా 2023-24, 2024-25 సంవత్సరాలకు గాను రెడ్ క్రాస్ ఈ అవార్డును ప్రకటించింది. కనీస రవాణా సదుపాయాలు సైతం అందుబాటులోకి రాని విపత్కర తుఫాను పరిస్థితుల్లో ప్రోటోకాల్ ను పక్కన పెట్టి ద్విచక్ర వాహనంపై లోతట్టు ప్రాంతాలను సందర్శించి బాధితులకు బాసటగా నిలిచారు. బుడమేరు వరద ముంపు బాధితులకు అండగా దాదాపు వారం రోజుల పాటు విజయవాడకు పెద్దయెత్తున ఆహార పదార్థాలను సరఫరా చేయించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి వరద భాదితుల సహాయార్థం పెద్దయెత్తున నిధులు సమకూర్చి స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకుకి అందించి మరికొందరికి ప్రేరణగా నిలిచారు. నాగరాణి అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి అభినందనలు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు మాననీయ ఎస్. అబ్దుల్ నజీర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర రెడ్ క్రాస్ సహజ విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, ఫస్ట్‌ఎయిడ్ శిక్షణా కార్యక్రమాలు, వృక్షారోపణ కార్యక్రమాలు వంటి అనేక మానవతా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందంజలో ఉంది. ప్రపంచ రెడ్ క్రాస్, తలసీమియా దినోత్సవాల సందర్భంగా మే 8న విజయవాడ రాజ్ భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ నాగరాణికి ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. 1920లో పార్లమెంట్‌లో ఆమోదించబడిన చట్టం ద్వారా స్థాపించబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, 1954లో సవరణ అనంతరం జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ ఈ సంస్థకు అధ్యక్షత వహిస్తున్నారు. చదలవాడ నాగరాణి అందుకోనున్న ఈ అవార్డు, రాష్ట్రవ్యాప్తంగా మానవతా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న సేవాభిమానుల త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది.

# విజయవాడకు సమీపంలో సైనిక్ స్కూల్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు అత్యంత సమీపంలో కేతనకొండలో కొత్తగా సైనిక్ స్కూల్ రాబోతోంది. జూన్ నెల నుంచి ఐదు, ఆరో తరగతిలో అడ్మిషన్లు ప్రారంభం కాబోతున్నాయి. జూన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, బండి సంజయ్ చేతులమీదుగా నేతాజీ సైనిక్ స్కూల్ ప్రారంభం కానుందని సైనిక్ స్కూల్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో 100 సైనిక్ స్కూళ్లు నడపాలని నిర్ణయించింది.

ఈ మేరకు ఎనిమిది ఎకరాల భూమి, భవనాలు చూపించి, సైనిక్ స్కూల్ కి మేము అప్లై చేశాము. కేంద్ర ప్రభుత్వ అధికారులు వచ్చి, పరిశీలించారు. వాళ్లు సంతృప్తి వ్యక్తం చేసి, సైనిక్ స్కూల్ కేటాయించారు. ఇది ఆంధ్రప్రదేశ్ లో నాలుగో సైనిక్ స్కూల్ అవుతుంది. తెలంగాణ వాళ్లు కూడా ఇక్కడ జాయిన్ అవ్వచ్చు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పెట్టే పరీక్ష ద్వారా ఆరో తరగతిలో విద్యార్థులు జాయిన్ అవుతారు. మేము ఇక్కడ 5వ తరగతికి కూడా విద్యార్థులను తీసుకుంటున్నాము. వీరికి వచ్చే సంవత్సరం పెట్టే పరీక్ష కోసం ట్రైనింగ్ ఇస్తాము. ఇప్పటికే రాష్ట్రంలో విజయనగరం జిల్లా కోరుకొండ, చిత్తూరు జిల్లా కలికిరి, నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో సైనిక్ స్కూళ్లు ఉన్నాయి. తాజాగా విజయవాడ సమీపంలోని కేతనకొండలో నాలుగోది ఏర్పాటు కానుంది. విద్యాభారతి ఆధ్వర్యంలో నేతాజీ సైనిక్ స్కూలు పేరుతో దీనిని ఏర్పాటు చేయబోతున్నట్లు విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నేతాజీ సైనిక్ స్కూల్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి చెప్పారు.

సైనిక్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన బ్రోచర్లను స్థల, భవన దాత చలసాని బాబూ రాజేంద్రప్రసాద్, నేతాజీ సైనిక్ స్కూల్ సొసైటీ కార్యదర్శి వాసిరెడ్డి వినోద్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకట్రావుతో కలిసి ఆవిష్కరించారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని 67 శాతం మందికి స్థానిక కోటా కింద ఈ పాఠశాలల్లో ఇస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు చెప్పారు. ఆరో తరగతిలో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆలిండియా సైనిక్ స్కూల్ ఎగ్జామినేషన్ ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించిన పరీక్షల్లో అర్హత పొందిన విద్యార్థులకు అవకాశం ఉంటుందని చెప్పారు.

## చెన్నై నుంచి రాజస్థాన్‌కు

# కొత్త రైలు

**గుంతకల్లు రైల్వే,మే 5,ప్రభాతవార్త** ప్రయాణికుల సౌకర్యార్థం తెలుగు రాష్ట్రాల మీదుగా చెన్నై సెంట్రల్ నుంచి రాజస్థాన్‌లోని భగత్‌కోఠి (జోధ్‌పూర్) మధ్య వారానికి ఐదురోజులు తిరిగే కొత్త రైలు సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చెన్నై సెంట్రల్ నుంచి భగత్‌కికోఠి వెళ్లే నెంబర్ 20625సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతి సోమ,మంగళ,గురు, శుక్ర,ఆదివారాల్లో సాయంత్రం 7.45గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి మంగళ,బుధ,గురు,శని,ఆదివారాల్లో మధ్యాహ్నం 12.15గంటలకు భగత్‌కి కోఠి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భగత్‌కి కోఠి నుంచి చెన్నైసెంట్రల్ వెళ్లే నెంబర్ 20626సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7నుంచి ప్రతి సోమ,బుధ,గురు,శుక్ర,ఆది వారాల్లో భగత్‌కి కోఠి నుంచి ఉదయం 5.30గంటలకు బయలుదేరి సోమ,మంగళ, గురు,శుక్ర,శనివారాల్లో రాత్రి 11.15గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమధ్యలో తెలుగు రాష్ట్రాలలోని సూళ్లూరు పేట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయ వాడ, కొండపల్లి, ఖమ్మం,వరంగల్లు స్టేషన్ల తో పాటు మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# సెంచరీ ముందు బోల్తా


ఆయూష్ మాత్రే


ప్రభ్ సిమ్రనే


రియాన్ పరాగ్

## ముగ్గురు యంగ్‌స్టర్స్ మిస్

## మూడు మ్యాచుల్లో పరిణామం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 రసవత్తరంగా సాగుతోంది. హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్‌లు అభిమానులకు ఫుల్ మజానిస్తున్నాయి. యంగ్ ప్లేయర్ల నుంచి సీనియర్ల వరకూ సత్తా చాటుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆటగాళ్లు ప్రతీ బంతిని బౌండరీ దాటించాలని ప్రయత్నిస్తున్నారు. సెంచరీ బాదేసి ప్రపంచానికి తమ సత్తా ఏంటో చూపించాలని తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో 48 గంటల్లో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ముగ్గురు యంగ్‌స్టర్లు సెంచరీ ముంగిట బోల్తా పడ్డారు. చిన్నస్వామి వేదికగా ఆర్సీబీతో ఈ నెల 3న జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయూష్ మాత్రే అదరగొట్టాడు. 214 పరుగుల భారీ ఛేదనలో ఆయూష్ పోరాటం వల్లే సీఎస్కే విజయం అంచుల దాకా వెళ్లింది. 17 ఏళ్ల ఆయూష్ ఐపిఎల్‌లో ఆడుతుంది నాలుగో మ్యాచే అయినా ఛేజింగ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఒత్తిడిలో పరిస్థితులను తట్టుకొని మరీ అదరగొట్టాడు. మాత్రే 48 బంతుల్లోనే 94 పరుగులు చేశాడు. ఎంగ్డి బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచౌట్ అయ్యాడు. అలా కెరీర్‌లో తొలి సెంచరీని 6 పరుగుల తేడాతో మిస్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సిఎస్కె పరుగుల తేడాతో ఓడింది. ఇక రాజస్థాన్ రాయల్స్ యంగ్ ప్లేయర్ రియాన్ పరాగ్ ఆదివారం నాటి కోల్‌కతా మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 207 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 8 రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ దశలో పరాగ్ సూపర్ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్‌ను మళ్లీ గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అద్భుత బ్యాటింగ్‌తో జట్టును విజయం వైపునకు నడిపించాడు. ఈ క్రమంలోనే 90ల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. పరాగ్ క్రీజులో ఉన్నంతసేపు రాజస్థాన్‌దే విజయం. కానీ 95 వ్యక్తిగత పరుగుల వద్ద పరాగ్‌ను హర్షిత్ రానా చక్కటి బంతితో బోల్తా కొట్టించి పెవిలియన్ చేర్చాడు. దీంతో పరాగ్ ఇన్నింగ్స్ ముగిసింది. ఐపీఎల్‌లో తొలి సెంచరీకి 5 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ఆఖర్లో కోల్‌కతా అద్భుతంగా బౌలింగ్ చేసి 1 పరుగు తేడాతో విజయం సాధించింది. కాగా సొంతగడ్డపై ఈ నెల 4న జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై పంజాబ్ ఘన విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 236 పరుగులు చేసింది. పవర్ ప్లే లోనే 2 వికెట్లు పడినా పంజాబ్ ఈ స్థాయి స్కోరు సాధించిందంటే కారణం ప్రభ్ సిమ్రనే. ఓపెనర్‌గా వచ్చిన ఈ యువ సంచలనం మొదట్నుంచి బాదుడు మీదే ఉన్నాడు. రన్‌రేట్ 10కి తగ్గకుండా చూసుకుంటూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే సెంచరీకి చేరువయ్యాడు.

అయితే 91 వ్యక్తిగత పరుగుల వద్ద ప్రభ్‌ను దిగ్వేశ్ రాఠీ పెవిలియన్ చేర్చాడు. చివర్లో శశాంక్ సింగ్ మెరుపులతో పంజాబ్ భారీ స్కోర్ నమోదు చేసింది.

## మాడ్రిడ్ ఓపెన్ సబలెంకా సొంతం



### కోకో గౌఫ్‌పై సంచలన విజయం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అగ్రశ్రేణి ప్లేయర్ కోకో గౌఫ్‌తో జరిగిన పోరులో అరినా సబలెంకా సంచలన విజయం సాధించింది. కోకో గౌఫ్‌పై 6-3, 7-6 (7-3) తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో తన మూడవ మాడ్రిడ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుంది. గౌఫ్ ఇగా స్వియాటెక్‌పై ఫైనల్‌లో అద్భుతమైన విజయం సాధించడం ద్వారా ఆకట్టుకుంది. దీంతో మూడు మాడ్రిడ్ ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్న ఏకైక క్రీడాకారిణిగా పెట్రా క్విటోవాతో అరినా సబలెంకా చేరింది. ప్రపంచ నంబర్ వన్ సబలెంకా తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించింది, కానీ హెచ్చుతగ్గుల మధ్య సాగిన రెండో సెట్‌లో గౌఫ్ బలవంతంగా టైబ్రేక్ ఇవ్వడంతో ఛాంపియన్‌షిప్ పాయింట్‌ను వృధా చేసుకుంది. దీంతో 30 తేడాతో గౌఫ్ కోలుకుని 3-3తో ఆధిక్యంలోకి వెళ్లడంతో మ్యాచ్‌పై పట్టు సాధించేందుకు ఇరువురూ తీవ్ర యత్నాలు చేశారు. కానీ డబుల్ ఫాల్ట్ 26 ఏళ్ల సబలెంకాకు విజయాన్ని అందించింది. ఫలితంగా బెలారసియన్ సబలెంకా ప్రపంచంలోనే అత్యుత్తమ క్రీడాకారిణిగా నిలిచింది. ఇక సబలెంకా అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది, ఇందులో వరుసగా 17 పాయింట్లు గెలిచింది, కానీ గౌఫ్ ధైర్యంగా కోలుకోవడంతో ఆమె రెండవ సెట్‌లో 5-3 ఆధిక్యంలోకి వచ్చింది. 21 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి ఆరు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని సబలెంకా 5-5తో ఆధిక్యంలోకి వెళ్లిన తర్వాత ఆమె పునరాగమనాన్ని అడ్డుకుంది. కానీ సబలెంకా 2025లో ఇప్పటివరకు ఆరోసారి జరిగిన ఫైనల్లో ఒత్తిడిలో తన పట్టును నిలుపుకుంది, బ్రిస్బేన్ మరియు మియామిలలో ఆమె విజయాలకు మాడ్రిడ్ టైటిల్‌ను జోడించింది. కాగా మాడ్రిడ్‌లో ఆమె మునుపటి విజయాలు 2021 మరియు 2023లోవచ్చాయి. అలాగే ఆమె 2024లో స్వియాటెక్‌తో రన్నరప్‌గానిలిచింది. టోర్నమెంట్‌లో అత్యధిక విజయాల కోసం ఆమె చెక్ క్రీడాకారిణి పెట్రా క్విటోవా (2011, 2015, 2018)తో సమానంగా ఉంది. ప్రపంచ నంబర్ 1 11,000 కంటే ఎక్కువ ర్యాంకింగ్ పాయింట్లను సాధించిన మూడవ మహిళగా సబలెంకా అవతరించింది.

## తెలంగాణ అమ్మాయికి 3 పతకాలు

### జిమ్నాస్టిక్స్‌లో రెండు స్వర్ణాలు, ఒక రజతం



**న్యూఢిల్లీ:** తెలంగాణకు చెందిన యువక్రీడాకారిణి, జిమ్నాస్టిక్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. పుణెలో జరిగిన జాతీయ సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్‌లో, ఒకే రోజు మూడు పతకాలు గెలిచి నిష్క అగర్వాల్ సంచలనం సృష్టించింది. నిష్క అగర్వాల్ వాల్టింగ్ టేబుల్, ఫ్లోర్ ఎక్సర్‌సైజ్, బ్యాలెన్సింగ్ బీమ్ విభాగాల్లో స్వర్ణం మరియు రజత పతకాలు గెలిచింది. ఈ చాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్ సహా, మూడు పతకాలను సాధించి తన సత్తా చాటింది. ఢిల్లీలో ముగిసిన ఈ మెగా టోర్నీలో నాలుగు ఈవెంట్లలో పోటీ పడ్డ నిష్క అగర్వాల్ మూడింటిలో పతకాలు గెలిచింది. ఫ్లోర్ ఎక్సర్సైజ్ విభాగంలో 11.433 స్కోరుతో టాప్ ప్లేస్‌తో గోల్డ్ నెగ్గింది. తర్వాత ఇదే చాంపియన్‌షిప్‌లో వాల్టింగ్ టేబుల్ విభాగంలో మంచి ఆధిక్యత కనపరచి 12.883 స్కోరుతో మరో స్వర్ణ పతకాన్ని ఖాతాలో వేసుకుంది. వీటితో పాటు, మరో మారు బ్యాలెన్సింగ్ బీమ్ విభాగంలో పోటీ పడ్డ నిష్క అగర్వాల్ 10.967 స్కోరుతో రెండో ప్లేస్‌తో సిల్వర్ మెడల్‌ను గెలిచింది. కాగా డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో నిష్క అరంగేట్రం చేసింది. టేబుల్ వాల్ట్‌లో స్వర్ణం, జిమ్నాస్టిక్స్ ఆల్ రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించింది. అలాగే ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో నిష్క టేబుల్ వాల్ట్ ఈవెంట్‌లో ఆమె స్వర్ణం గెలిచింది. ఇక జాతీయ టోర్నీలో రాణించడం ద్వారా కొరియాలో జూన్ 12 నుంచి మొదలయ్యే ఏషియన్ చాంపియన్‌షిప్‌కి ఎంపికైంది.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో..

## టి20, వన్డేల్లో టాప్‌లో భారత్

### టెస్టుల్లో ఆస్ట్రేలియాదే పైచేయి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌లో టీమిండియా, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) సోమవారం విడుదల చేసిన వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం గత ఏడాది మే నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి ఈ ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టి20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసంచేసుకుంది. వన్డేల్లో భారత్ 124రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈజాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టి20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టి20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరు నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగాఉంది.ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి.

## ఆస్ట్రేలియా పర్యటనలో..

## భారత్ మహిళా జట్టుకు ఒక విజయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో గేమ్‌లో నవనీత్ కౌర్ ఏకైక గోల్ చేయడంతో భారత మహిళా హాకీ జట్టు ఒకే ఒక విజయంతో సరిపెట్టుకుంది. పెర్త్ హాకీ స్టేడియంలో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఆస్ట్రేలియా జట్టును 10 తేడాతో ఓడించి ఆస్ట్రేలియా పర్యటనను ముగించింది. భారత ఫార్వర్డ్ నవనీత్ కౌర్ 21వ నిమిషంలో ఏకైక గోల్ చేసి ఈ పర్యటనలో ఏకైక విజయాన్ని నమోదు చేసింది. మొదటి క్వార్టర్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం చెలాయించడంతో పాటు, రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. అయితే, భారత రక్షణ 0-0తో స్కోరును నిలుపుకునేందుకు బలంగా నిలిచింది. రెండవ క్వార్టర్‌లో నవనీత్ ఆటలోని ఏకైక గేమ్‌ను స్కోర్ చేయడంతో భారతదేశం ఆధిక్యంలో నిలిచింది. రెండవ అర్ధభాగంలో ఇరు జట్లు గోల్ సాధించాలని తీవ్ర ప్రయత్నాలు చేశాయి, కానీ భారత్ జట్టు పట్టుదలతో గోల్ చేసి తమ స్వల్ప ఆధిక్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. చివరి క్వార్టర్‌లో, ఆస్ట్రేలియాకు కీలకమైన పెనాల్టీ కార్నర్ లభించింది, అయితే, వారు స్కోరును సమం చేసే అవకాశాన్ని వృధా చేసుకుని, విజయాన్ని భారత్ జట్టుకు అప్పగించింది. కాగా ఆస్ట్రేలియా మహిళల హాకీ జట్టుతో జరిగిన మొదటి రెండు ఆటల్లో భారత్ 0-2 మరియు 2-3 తేడాతో ఓడిపోయింది.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మగిశాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టిన వేళ మన సూచీలు రాణించాయి. భారత్ అమెరికా మధ్య కూడా త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు కూడా ఇందుకు తోడయ్యాయి. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ సరఫరాను పెంచేందుకు ఒపెక్‌ప్లస్ దేశాలు నిర్ణయించడంతో చమురు ధరలు భారీగా తగ్గాయి. ఇది కూడా సెంటిమెంట్‌ను బలపరిచింది. అదానీ గ్రూప్ షేర్లతో పాటు ఎంపిక చేసిన బ్యాంక్, ఆటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,661.62 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,049.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 114 పాయింట్ల లాభంతో 24,461.15 వద్ద స్థిరపడిం ది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.27గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఇక అమెరికాకు భారత్ 'ఆపిల్'

**వాషింగ్టన్, మే 5:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల కారణంగా ఆ దేశ మార్కెట్‌ను భారత్ తయారీ ఆపిల్ ఫోన్లు ఆక్రమించ నున్నాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికం నాటికి భారత్‌లోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రా నిక్స్ ఫ్యాక్టరీల నుంచి కనీసం 12 14 బిలియన్ డాలర్ల ఫోన్లను అక్కడికి ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ త్రైమాసికం తర్వాత కూడా ఇదే స్థాయిలో ఎగుమతులు చేయగలిగితే 2026 ఆర్థిక సంవత్సరానికి 40 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు భారత్ ఎగుమతి చేసినట్లు అవుతుంది. మన దేశంలో తయారయ్యే 100 యాపిల్ ఫోన్లలో 80 ఫోన్లు అమెరికాకే చేరనున్నాయి. 2024లో జూన్ త్రైమాసి కంలో దాదాపు 1.1 కోట్ల ఐఫోన్లు విక్రయించాం. అంటే సగటున ఒక దాని ధర 1,100 బిలి యన్ డాలర్లు అనుకొన్నా దాని విలువ 12.1 బిలియన్ డాలర్లు. వాస్తవానికి ఆపిల్ అతి తక్కువ విక్రయాలు జరిపింది ఆ త్రైమాసికం లోనే. అంటే ఈసారి 12 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విక్రయిం చొచ్చు. ఇక భారత మార్కెట్లో ఈ ఫోన్ల డిమాండ్ చాలా వేగంగా పెరుగుతోంది అని ఓ నిపుణుడువెల్లడించాడు. ఇటీవల కంపెనీ సీఈవో టిమ్‌కుక్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా మార్కెట్లో జూన్ త్రైమాసికంలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని.. అదేఐపాడ్స్, మ్యాక్‌బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటివి మాత్రం వియత్నాంనుంచి దిగుమతి చేసుకొంటామన్నారు. గతంలో భారత్‌లో తయారు చేసిన ఐఫోన్లు యూకే, తుర్కియే, జపాన్ వంటి మార్కెట్లకువెళ్లేవి. కానీ, వాటిని ఇప్పుడు రీరూట్ చేశారు. ఇప్పుడు ఎగుమతుల డిమాండ్‌ను అందుకోవా లంటే యాపిల్ భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 22 బిలియన్ డాలర్ల నుంచి గణనీయంగా పెంచాల్సి ఉంటుంది.

## అతిథ్య రంగంలో కోటిన్నర ఉద్యోగాలు



**న్యూఢిల్లీ, మే 5:** ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లభిస్తే దేశీయంగా రెస్టారెంట్ రంగం 2028 నాటికి 1.5 కోట్ల మందికి ఉద్యోగావకాశాలు కల్పించగలదని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఆర్‌ఎఐ) వైస్ ప్రెసిడెంట్ జొరావర్ కల్రా తెలిపారు. ఇందుకోసం పరిశ్రమ హోదా కల్పించాలని, జిఎస్‌టిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాల్లాంటివి ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం 85లక్షల మంది ఈ రంగంలో ఉద్యోగావకాశాలు పొందుతున్నా రు. ఎన్‌ఆర్‌ఎఐలో సుమారు 5 లక్షల రెస్టారెంట్లకు సభ్యత్వం ఉంది. సొంత ప్రైవేట్- లేబుల్ బ్రాండ్లతో క్విక్ కామర్స్ విభాగం లో దూసుకెళ్లిపోతున్న స్విగ్గీ, జొమాటో లాంటి ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్లతో నెలకొన్న వివాదం సామరస్యంగా సద్దుమణుగుతుందని కల్రా ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఇండియా ఫుడ్‌సర్వీ సెస్ రిపోర్ట్ 2024అంచనా ప్రకారం ఈరంగం విలువ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.5,69 లక్షల కోట్లు. ఇది 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.7.76 లక్షల కోట్లకు పెరుగు తుందని అంచనా వేసింది. రెస్టారెంట్ రంగా న్ని అభివృద్ధి చేసే సాంకే తిక అంశాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ రంగం ప్రపంచ ఆర్థికవ్యవస్థలో డైనమిక్‌గా వ్యవహరిస్తోం ది. వీటి కార్యకలాపాలను పెంచడంలో సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుంది. డిజిటల్ పేమెంట్ సొల్యూషన్స్, ఇది క్లౌడ్-ఆధారిత నిర్వహణ సాఫ్ట్‌వేర్‌లో ట్రాకింగ్‌ను క్రమబద్ధీకరించడానికి, వ్యర్థాలు, నిర్వహణ ఖర్చులను తగ్గించడానికి సహాయపడుతుంది.

## డాలర్‌కు ప్రమాదం: వారెన్ బఫెట్

**ముంబై, మే 5:** ప్రపంచ దిగ్గజ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ తాజాగా జరిగిన తన కంపెనీ బర్క్‌షైర్ హాత్‌వే వాటాదారుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న అమెరికా ఆర్థిక లోటుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, పెట్టుబడిదారులు అమెరికా డాలర్‌ను కాకుండా ఇతర కరెన్సీల్లో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. అమెరికా ఆర్థికలోటు సమస్య ఎప్పటి నుంచో పరిష్కారం లేకుండా పోయిందని, భవిష్యత్తులోనూ మరో 2లేదా 20 యేళ్లయినా ఇలాగే ఉంటుందేమో అన్నారు. అమెరికా ఆర్థిక లోటు నిలకడలేనిదని, నియం త్రించలేని స్థాయికి చేరిందని వారెన్ బఫెట్ వాటాదారు లతో చెప్పారు. ప్రస్తుతం అమెరికా ఆర్థికలోటు 7శాతం ఉంది. ట్రంప్ ప్రభుత్వాన్ని ప్రస్తావించకుండానే, వాణిజ్యాన్ని ఆయుధంగా ఉపయోగించకూడదని బఫెట్ అభిప్రాయపడ్డారు. డాలర్‌కు సంబంధించి, పతనమయ్యే అవకాశంఉన్న కరెన్సీని ఏపెట్టుబడిదారులు కొనలేరు. చాలామంది ఇన్వెస్టర్లలో ఇతర కరెన్సీని ఏ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన పెరిగిందని తెలిపారు. అమెరికా ఆర్థిక విధానాలు, పెరుగుతున్న అధికార అసమర్థత, వాణిజ్య విధానం రాజకీయ ఆయుధంగా మారుతుండడం వంటిఅంశాలు డాలర్‌పై ప్రతి కూల ప్రభావం చూపుతున్నాయని బఫెట్ వివరించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.